కు మ్రొక్కి దేవపథమున జనె శా । తోదరి హరి నారదసం । వాదంబిది వినిన పా
పవర్గము డంగుక్ ॥ గీ॥ రామనారదసంవాదమే మహాత్మ। దైవలిఖియింప
వినుపింపననుమతింప । పాకశాసన నగరాధిపతియునగును । మరియు కైవ
ల్యమందు క్రమక్రమమున ॥ వ ॥ అనుచు మహాదేవుండచలరాజ తనయతోడన
ప్పలివృత్తాంతంబు పక్రమించి బల్కెం దోడంగెనంత నొక్కనాడు దశరథుం
డు రహస్య ప్రదేశంబున గూర్చుండి నిజకులాచార్యుండును సర్వజ్ఞుండును

మునిప్రవరుండును ధీరుండును సద్గుణగరిష్ఠుండును నగు వసిష్ఠునిం బిల్చువం బనిచియిట్లనియె॥ ...

—॥ దశరథుడు శ్రీరామునకు పట్టాభిషేకము సేయుట కాలోచించుట. ॥—

క॥ ఘనముగ రాముని వర్ణన । లనయము విననొప్పనిప్పుడటు గానధరా । వనితకు విభునొనరించెద । మునివల్లభ తావకానుమోదమునదగన్॥ వ॥ అదియునుంగాక యేను వృద్ధుండ భరతుండును శత్రుఘ్నసహితుండై కేకయరాజగృహంబుననున్నవాడు మీరలను మోదింపందగు సకలగృహంబుల పతాకంబులనిల్పునట్లును ద్వారంబులను కనక ముక్తామయంబులగు విచిత్రతోరణంబులుబంధించునట్లు శీఘ్రింబ నియోగించి రామచంద్రు నామంత్రణంబు సేయుండను సుమంత్రుంబిలిచియిట్లనియె ॥ గీ ॥ రాముభూపాలన కళాభిరాము సేయు । వలయు మునివర్యునాజ్ఞగావలయు వస్తు । సమితిసమకూర్పుమన సంతసంబునొంద । నపుడు మునిమంత్రివరుజూచియనియెనిట్లు॥ సీ॥ నాల్గుకొమ్ములుగల నాగంబులై రావతకులోద్భవంబులు దనరనఖిల । తీర్థోదకంబులు దెచ్చి కాంచనకుంభములనిల్పవైయ్యాఘ్రిములువినూత్న । ముల మూడు చర్మముల్ వెలయసన్మణిభూషణాంచితలగుచు పౌరాంగనలును । నిలువమహర్షివర్యులు కుశపాణులై దివ్యాసనంబుల దేజరిల్ల । పటుతరాయుధముల వీరభటులు గొల్వ । భూరిమంగళవాద్యముల్ ఘోరుకొలగ । రాజలక్షణములు నెల్లర హెజెలంగ । రేపు సేయింపుమమలప్రతాపనీవు ॥ గీ ॥ నగరమున దేవతాయతనంబులకును । బలులుపూజలునొసగంగ బనుపుమనుచు । బలికి రఘునాథు గృహములోపలికి నేగె । నవ్వసిష్ఠుండు వికచహృదబ్జుడగుచు ॥ వ ॥ ఇట్లు భగవంతుండగు వసిష్ఠుండు రథారోహణంబు సేసి వెడలి కక్ష్యాత్రయంబు నతిక్రమించి యచ్చట రథంబు డిగ్గి యాచార్యత్వంబు గలుగుటవలన ననివారితుండై యతిభాస్వరంబగు రామమందిరసమీపంబునకుం జనిన నారఘువల్లభుండు వేగంబ లేచి కృతాంజలియై భక్తియుక్తంబుగ నమస్కరించి రత్నాసనంబిడి జనకనందనాసేతంబులగు కనకకలశ సలిలంబుల పాదప్రక్షాళనంబు గావించియయ్యుదకంబు సీతయుం దానును శిరంబులం జల్లుకొని భవత్పాదాంబుధారణంబున ధన్యుండనయితిననిన నవ్వసిష్ఠుండిట్లనియె ॥ క ॥ హరుడును మజ్జనకుండగు । సరసిజుడును నీదుపాదసలిలము చేతం । బరమగు ధన్యతగాంచిరి । శరనిధిసమధీర యిట్లు జనునే పలుకన్॥ చ॥ అవియును గాక నీ జననమాత్ర నెఱుంగుదు రా

వర్ణాదులన్ । మదములడంచిభక్తులకమర్త్యులకింపుదలిర్పలచ్చితో। సదయు
మునొందితీవుమదినుంచియుదేవరహస్యమాటనే । సిరిమెరుగంగస్నకగురువే
ననియుంటిరమామనోహరా॥ క॥ గురువులకుదొరవుజగదం। తరవతన్ పితు
ధ్ధతత్వతనుడవుననగో । చరుడవుమనుజునిక్రియనీ । ధరదోతువు మాయచేత
దశరథరామా॥ వ॥ దేవాపౌరోహిత్యంబువిగర్హ్యంబును దూష్యజీవనంబ
నియెరింగియుజగద్యంత్రివాహకుండవు పరమాత్మవుస్వాధీనసంభవుండవు
నగునీవిక్ష్వాకుకులంబున రామాభిధానంబుననుద్భవించెదవనుచుచతురానను
వలననెరింగిసంతతసాంగత్యంబును నాచార్యత్వంబును గల్గెదుననుమహాకాం
క్షచేతనిట్టిక్రొద్దిపనికియ్యకొని భవదన్వయంబునన శ్రయించియుంటినిప్పుడు॥
గీ॥ నామనము సంతసమునొందె రామనీదు । దర్శనంబున సకలభూతల
ముమోహ । మందజేసెడుమాయనన్ జెందనీక । గావునను బ్రోచువిభుడ
వుగావేనీవు ॥ వ ॥ దేవా ప్రసంగవశంబునంబల్కుటగాని యొందుగాదు
రేవు ప్రభాతంబువనిన్నుధరాపాలనంబునకభిషిక్తుంజేయ దోడితెమ్మని భవ
జ్జనకుండునన్నుబనిచెంగావున జనుదెంచితి నీవునుయథావిధ్యుక్తంబుగా సీ
తాసహితుండవైయుపవసించితుచివియు భూమిశాయియు జితేంద్రియుం
డవుగమ్ము ప్రభాతంబునంజనుదేరందగుననుచు రథారోహణంబుచేసి వెడ
లెనంతసర్వజ్ఞుండును మాయారహితుండును నీశ్వరుండునునగు జానకీవల్ల
భుండునిజపార్శ్వవర్తియగులక్ష్మణుంగనుంగొనిచిరునగవు దలిర్పనిట్లనియె॥
క॥తమ్ముడననుధరణీస్థలి।కిమ్ముగనధిపతినిసేతురెల్లి యనుటమా। త్రెమ్మొక్కొ
టిగానియిమ్మహి । కిమ్ముగగర్తవునుభోక్తవివెదలంపన్॥ క ॥ వీవుబహిః
ప్రాణంబవు । భావజశతరూపయనుచుబలికీవసిష్ఠుం। డేవిధమునబలికెనో
యటులావసుధాధిపుడునిల్పెవతినిష్ఠమెయిన్॥ వ॥ అత్తెరంగెల్ల భూవల్లభున
కువసిష్ఠుండెరింగించె పట్టణంబంతయు వసిష్ఠోక్తప్రకారంబున నలంకృతం
బుసేయించిరొక్కభటుండుజనియిత్తెరంగుకౌసల్యాసుమిత్రలకెరుంగింపహ
ర్షంబునొందివానికి మౌక్తికహారంబులొసంగిదశరథభూవల్లభుండు సత్య
వంతుండగునయినను కాముకుండుగావున కైకేయీవశుండయి విఘ్నంబు
సేయునోయనిరామాభిషేకార్థంబుపుత్రవత్సలయగు కౌసల్యయుదుర్గా
దేవినారాధింపుచుండెనంత ॥ చ ॥ సురలుసరస్వతింబలచిసోమనిభాస్యయ
యోధ్యకేగిమం।ధరనటమీదకేకయసుతన్ విధిపంపునజెంది రామభూ । వరు
నిజరాజ్యకుండవనవాసమొనర్పుమనన్ మునపబటం । చరిగినిజేశునాజ్ఞనుర

యంబునఁ జెప్పెను వాణి యొప్పఁగన్ । వ॥ ఇట్లు ప్రశాంతాంగయైన కేకయరాజనందనకు ముఖ్యపరిచారికయైన మంథర సౌధావేశంబైనప్పుడు॥ క॥ మంథర మందరనిభమగు । మందిరమౌ రామసౌధమెక్కి సురుచిరమౌనిగ౦। పొందెడు పురిఁగని విస్మయ । మందుచు జని ధాత్రికైకేయి కడకుఁ జేరి పలికెన్ ॥ వ॥ జననియిదేమి పట్టాభిషేకసన్నాహభావమహోత్సవమైన దెల్పుడన్ । ఘనముగ వస్త్రముల్ వాణులు కాంచనముల్ రఘురాముమాతన । జనులకు విప్రవర్యులకు । సంమతి నిచ్చెడు నన్న ధాత్రి యిట్లని మొనిదేహజాధిపధరాధిపు సేయుమని రెల్లి వేడుకన్॥ ... *

—* కేకయరాజపుత్రికి మంథర దుర్బోధన చేయుట. *—

సీ॥ అని పల్కు మంథర యతిరయంబున నేగి కేకయాత్మజ జూచి నీకు దొడ్డ భయము పుట్టెను రాము పట్టంబు గట్టెద రెల్లి యంచన సంతసిల్లి కైక । బహుధనంబులొసంగి మహాత్మ భయమేల భక్తుండు రాముడు భరతుకంటె । ననవారి యిట్లనె నతివ నీ పతి నీకు సమ్మదంబు పల్కు సకలకార్య । ములను కౌసల్య కింపొప్ప మొనసి చేయు । గాన నీ నందనుని వెలిగా నొనర్చి । రామునకు దోడ గుట సుమిత్రాసుతుండు । గలయధరణీశు సేయు రాఘవునికంటె॥ వ॥ ఇంకనీకుఁ బ్రాణాంతంబయినను గ్రామనిర్యాపణంబయిననుఁ గల్గుఁ గాక యుండిన కౌసల్యా సుమిత్రలకు పరిచర్య సేయవలయు భరతునకు రాము ననుసరించి యుండుట సంభవించు నాకుం జూడ నింతకంటె మరణంబు శ్రేయస్కరంబని తో చెడు శుభంబుగాం దక్షించెద వేని భరతుం బట్టంబుగట్టి రాఘవు పదునాల్గు వత్సరంబులు వనంబునకు ననుపయాచింపుమంత భరతుండు సకలోపాయ సమర్థుండగు నిందుకొక్కయుపాయంబెఱుంగించెద దొల్లి దేవాసురసంగ్రామంబున పురందరాహూయమానుండై దశరథుండు నిజసేనాయుక్తంబుగా జని యుద్ధము సేయునెడ రథాక్షంబు భిన్నంబైన నీవును మహాసాహసంబున హస్తంబు జొన్పి నిల్పఁగించి కెవంతరక్కసులంగూల్చి జయంబునొందినన్నుంగనుంగొని నిసాహసంబునకు మెచ్చి రెండు వరంబులు వేడుమనిన నీవును॥ గీ॥ కరుణఁగలనేని వరియుగంబులు నాకు । వలయునపుడొసంగవలయునని । సంతసించెగాన సతి నేడు తద్వరద్వయము వేడు పుత్రవత్సలతను ॥ వ ॥ అవ్వరంబులిప్పుడు స్మృతిగతంబులయ్యె నీవును కోపాన్వితవై క్రోధాగారంబు సంప్రవేశించిన దశరథుండు సత్యప్రతిజ్ఞుండైనయభీష్టంబెల్ల నీకు నొసంగు వానగూర్చునంతపట్టు నాభరణంబులెల్లను యొలచివైచి నేలంబడియుండుము మనసునిక విభ్రమం

బున్నవాక్యంబులు పథ్యంబులని తలంచి॥ గీ॥ అతిమదమునఁ బలికెదవమ్మ గుం
దెలియంగ । జాలబుద్ధిమంతు రాలవీవు । భరతుఁడిపుడు పట్టభద్రుఁడైనను
గ్రామ । శతముసేతు నే సమ్మదమున॥ క॥ అని నుడివిన స్త్రీయును వ్యాను।
తను లిప్తపరాగయుగుచు ధరపైబడియె । ట్టని యెవ్వరు రాఘవుఁడు వన । మునకే
రిగెదనంతవట్టు మూర్ఖత నుందుఁ జ॥ వ॥ జనకుండు ప్రాణంబులైనను విడి
చెదనిశ్చయంబు సేయును కళ్యాణంబగుఁగాని జనసదనంబునకు మ్మంథరజని
యె కేకయాత్మజయునట్లనెరించెవినుము॥ క॥ ధీరుండైనను సుగుణా । చా
రుండైనను వివేక సంయుతుఁడైనం। క్రూరులగూడి చరించిన । నారసి తత్స
దృశుఁడగుట కరుదెవ్వగాక్షీ॥ వ॥ అనుచుపిఠాకథయుండ పర్ణాసనితోడ తద
నంతరకథానువాదనం బారంభించి యిట్లని యెనంతదశరథుండును రామాభ్యు
దయకారణంబునకు నభిముఖులుగాఁగ సకలమంత్రివరులని యోగించి తాను
ను సానందనంబున కైకేయీ సదనంబునకుం జని యయ్యింధం బంతయుం జూచి వి
స్మయంబంది యచ్చటి దాసీజనంబులం గాంచి॥ గీ॥ భామయిట్లుండ నేమి కా
రణమొక్కో । యనిన వారలిట్టులనిరి దేవ । కుపితవచోగేహంబు కోపంబు విడు
వదు । నీవు దెలియవలయు దేవి తెరగు॥ క॥ అనియనవిని మెలమెల్లన । జనిత
త్రసువంటి యిట్లుజనునే పరాగంబు ననుల్క మెవ్వరేని। యనిరోక్ష పాక్షి
ష్టిబల్కుమంతయు నాకుఁ జ॥ క॥ ధనికుదరిద్రుని జేసెద। ధనికుని జేసెద దరిద్రు
బిండించెమనసం। జనుమనుజు గాతుజంపగ। జనదేనివధింతు నీకు సమ్మతి గాఁగఁ జ॥

—* దశరథుండు కైకగృహంబున కేగుట. *—

ఇంతయాన నేలనాదు ప్రాణంబులైనను నోసంగెద మత్ప్రాణతుల్యుండగు రా
ఘవు సాక్షిబల్కుమని నసంతసించి కైకయు మెల్లన కన్నీరు దుడిచికొని యి
ట్లనియె॥ క॥ శపథము పూనెదవేనియు । విపులాచారంబునందు వెలసెదవే
ని। గృపసేయవలయు నిమ్ముల। నిపుడే యాచించు కార్యమిన కులతిలకా॥ వ॥
ఎద్దియనిన తొల్లి దేవాసుర సంగ్రామంబున నాచేత పరిరక్షితుండవై రెండువ
రంబులొసంగితివవి సేయఁబడి లంబుగనుంచితి నిప్పుడు॥ గీ॥ ఒకటభరతు ధారు
ణీకి రాజు సేయువే। రొకటజడలు దాల్చి యుగ్రవనిని । పదియునాలుగేండ్లు వ
సియింప రఘురాము। బనుపు సత్యమాగ వతిఁ వేని॥ గీ॥ ఇట్లు సేయవేని యేభు
జంగమునుచే। నైన రజ్జువునను నైన జత్తు । గాన సత్యవాదివేని నామది సంత
సిల్ల రాముఁ నడవికెల్లి బనుపు॥ మ॥ అనవజా స్త్రీ హతి ఘోరు హంబు దలకించై..

ట్లు గూర్చిన చెలి| యవ్వనస్త్రీని కాలిబోలు రాజభార్యం గాంచి శ్రీరాముడు|
న్నడవులంపుమి మేల్తని బ్రతికియున్నవాడనే ఘాత్రినో | వ॥ తానిసుతు
డేలు గాన నుకుబోవం బూన్చె వేరానుజాన్ ॥ వ ॥ రామచంద్రునివలనభయం
బు రానేరదు నాయందు కరుణించుమా॥ క॥ అతిపాపాక్రాంతుండో|
మనుజేశునిజూచి కోపమగ్నాన్నైనజనపాఘవతి మోహాం | బునధర్మ
ము విప్ప నాకినుడు బడపనే॥ చ॥ సకలసభాంతరంబులను సత్పథవతిఁ యా
టాయుమించిరెం | [illegible] మోహమున నేటికి బల్ నరకంబు జెందకో|
[illegible] రాముపిడనో| డకశపథంబోన
[illegible] ॥ గీ ॥ వేయునేల రాముపిపినంబుల
[illegible] | పూర్చె రాజు మొగినాటి రేయ
[illegible] ॥ వ ॥ అప్పుడయనోదయకాలంబున వం
దిమాగధ గాయక జనంబులు జనపతికై కేయి మహాగృహంబున వారలనివా
ది [illegible] ప్రభాతంబు గుటయు [illegible] బ్రాహ్మణక్షత్రియాది జనులు
ను [illegible] రాజలక్షణం
బులు [illegible] తెఱంగున నొప్పియుండెనప్పుడు ॥ సీ ॥
పరిపీతకౌశేయవాసుగ జారూఢ కాలాంబుదసమానఘనశరీరు | కమనీయ
కోటీరకటకోజ్జ్వలు సహస్రసూర్యసంభాసుండరు మందహాసు| కౌస్తుభశ్రీవత్సక
లితమహోరస్కు [illegible] సుపర్ణాత్మసేవ్యమాను | సతతసీతాసమాశ్రి
తనిజవామాంకు సత్యసంకల్పునీశ్వరు మహాత్ము | దేవదేవుని శ్రీరామభూవ
రేణ్యు| [illegible] | పుడమికభిషిక్తుడయి వచ్చుపు
ణ్యచరితు| గాంచు టెప్పుడు ప్రభాతంబు గల్గు టెప్పుడో ॥ వ ॥ పురజనులెల్ల
నారాత్రి నిద్రమాని ప్రభాతంబగుటకెదురుజూచుచుండి రంత సుమంతుండు
ను [illegible] గృహంబు వెడలకుంకి కేమి కారణంబో యనుచు మెల్లన తద్గృ
హ ద్వారంబున [illegible] బలికి [illegible] యచ్చట విచార
[illegible] తెఱంగు [illegible] నృపవర్యుంగ
ను [illegible] కైకేయి ట్లనియె ॥ గీ॥ రామ
రామ రామ రామ యటంచు | రాత్రి [illegible] రాజు మదిని | గుందుచున్న
వాడు [illegible] | రాముదోడి తెమ్ము రాజుకడకు ॥ వ ॥ అనిన సుమంతుండు
రాజవాక్యంబు వినక [illegible] దశరథుం డిట్లనియె॥ గీ॥ రా
ముని [illegible] | [illegible] జలద [illegible]

డవలేనిభుజబలవేగదోడితేమ్ము । మున్సమీపంబునకటన్నసుత్సహించి॥ చ॥ అం
చనికాంచెమంత్రివరుడక్కౌశలతప్తశయానకుండలో। తక్కటుని జగంబభాగ్యుజల
దపత్రిమాంగుని శాలవత్సుని । స్ఫుటసరసీరుహోత్సుఘుబభూవజభిపసుధాక
రాస్యుని । కటపరికీర్ణకీర్తిభవతారకళ్యాణజవాము రాము ... ను
ను॥ గీ॥ హారకేయూరమకుటాంగదాదిభూష । శోభితమహేంద్రనీలభ కౌ
శేయవసను । మృదులపర్యంకసంస్థుసుస్మితముఖాబ్జు । యామినీపతి
ముఖుశ్రీరాముగాంచి కృతాంజలిపుటుండై యిట్లనియె॥ క॥ నినుగనుగొను వేడు
కనను। మనుజేశుడు బంచెరామ మంగళమగుర । మ్మనుజత్మజుడును నాను
ను। ఘనమగురథమెక్కి జనకు గనుగొను వేడ్కన్॥

—✳ శ్రీరాములు కైకసదనంబునకేగి దశరథుం బొడగనుట. ✳—

వ॥ వెడలి సువ్యక్తత్వంబున వసిష్ఠానుమతిందుండైనంగాంచుచు నతిరయంబున
జనకుసమీపంబున కుంజనుండు ఋష్విభుచరణకమలంబులకు నమస్కరించిన॥ చ॥ క
రములుసాచి రాఘవుని కౌగిట జేరిచి దుఃఖితుగన్నడై । బహువగుమూర్ఛనొందె
నటప జితధుంతితలౌట కెల్లసుం । దరులును నేడ్వసాగిరతి దారుణముంచువ
సిష్ఠమానివే । గిరమున నేగు దేరనునికిన్ మనసంపుననమస్కరింపుచున్॥ రా
మచంద్రుండిట్లనియె॥ చ॥ మునివరరోదనంబునకు మూలమిదేమొకో యున్న
కైకమ్మ। ట్లనె రఘువంశపావనధరాధిప శోకమడంపనీకపతి । జనునెటులన్న
నేనుమునుసంత సమందగజేసెనాకోసం । గెనువరయుగ్మ మీవదియు కిప్పుడు
వృత్తి గహింపమిమ్యాడన్॥ గీ॥ నీకు దెల్పలేక శోకసంతప్తుడయి । యున్నవా
డుభూపుడుమోహవశ్యు। డనఘ ధర్మమార్గగామిసైత్త్రిపుత్ర । సత్యపాశబద్ధు
జనకునిపుడు । వ॥ అనుటయుబల్కిన రామచంద్రుండును సాలాభిషేకుడు భం
గివ్యధితుండయి కైకేయింజూచినిన య్విధంబు నబల్కెడు భంగిదోచుచు
న్నదటి అయిననూ॥ గీ॥ తండ్రియాజ్ఞచేత ధనమైన బలమైన । గ్రామమయిన
నామకాంతనైన । విడుతు తండ్రియాజ్ఞ విడువ రాఘవుడురెం। డాడువాడు
గాడు శోకస్వాడైన॥ గీ॥ తండ్రికనుపకున్న దలపెరింగి మెచ్చు । మనుజుడుత్త
ముండుమధ్యముండు । పనుపనేయువాడు పనిచిన సేయండు । తనయుడధముండన
గదగును జనని॥ వ॥ కావున జనకునాజ్ఞోల్లంఘనంబు సేయు సత్యంబు పృధివ్యా
దిభూతంబులు గంధాదిగుణంబులం బాయని భంగి యేను సత్యంబు దోగ
ననిపల్కి దాశరథిగంభీరంగాని సంతసంబున కైకయిట్లనియె॥ ఉ॥ రాఘ

ఘాతలంబునకు రాజయి మా భరతుండు సిల్వనీ। వీమహిబాసి కానలకు నేగి చ
తుర్దశవత్సరంబులు। న్నేనుమునతోవసింపధరణీపతికట్టడి జేసెనన్న శ్రీ। రాము
డుతొంటికిన్నను దర జలియిట్లను కైకతోడుశక్॥ క॥ జనసీభరతుడు విభుడ
యుఁ దేవ యథ రస్థలికి నేను తాఁ సినైకా। ననమునసుజనుడు నిజము। య్యాన
ఘునంబల్క మికిసంశ యుంబగుమదిలోన్॥ వ॥ అమ్మాటవినిశోకంబునివ్వటి
ల్లుచకదిథుండిట్లనియె నందనా శ్రీజితుండు భ్రాంతుండనున్మార్గవర్తి ట్టినన్నా
సీమ ఖడ్గంబునం ద్రుంచి రాజ్యంబు గైకొనుము పాతకంబటి వేని॥ క॥ గురులై
ననమదుష్ప థనమున। జరియించినదుం పదగును సద్బుద్ధికిసీ। వరమరి సేయవు
మనదిఘు। వరుజూచి చింతాంతశోకపరవశుడగుచున్॥ వ॥ ఇట్లైననన్నన్నృతం
బుజేంపదనుచు రామచంద్రుంగౌగలించుకొని ముక్తకంఠుడై॥ ఉ॥ హారఘు
వంశపావనమహాభుజహాశతపత్రలోచనా। హారమణీయహారకుముదాప్త
మఖాజగదేకనాయకా। హరజపీచరాంతకదయాకర నన్విడవాడియొంటి
పై। ఘోరతరాటవిన్ జనుటకున్ మదిబూనెదవెట్లు పుత్రకా॥ గీ॥ హామమప్రా
ణవల్లభహాస్వపోత్త। మామనోహరయనుచు నమ్మనుజవిభుడు। మిగులచింతా
భరంబువొగలనతని। నేత్రయుగళంబుచల్లనిసీటదుడిచి। రామచంద్రుండిట్లని
రాజ్యంబు జనపరచింపమేలభువిసర్వమును భరతుండు బ్రోచున। వ్వనమునకో
టిసంఖ్యలనువాసిసుఖించిటకన్నసైనక్ర। న్ననజనుడెంతనమ్మపదునాల్గుసం
వంబులు బుచ్చికైకకిం। పెనయభవత్ప్రతిజ్ఞఫలియింపసురల్ వినుతింపవేడు
కన్। వ॥ కావునవనవాసంబనేకపథంబులమహాగుణంబేనునన జ్ఞార్థంబుజ
నసీగృహంబునకుంజనియద్దానివాశ్వాసించిజనకనందననునాసయించి మరలనీ
దుపాదంబులకుం బ్రణమిల్లి సుఖలీలగహనగమనంబు జేసెదననుచు వెడలి కౌస
ల్యామందిరంబునకుం జనుదెంచె నంతకమున్న కౌసల్యయు శ్రీరామవిజ
యంబునకు హోమంబులు చేయించి బ్రాహ్మణజనంబులకు సువర్ణంబు
లొసంగి మౌనంబునొంది యంతస్థుండును ముఖ్యుండును ఘనచిన్మాత్రుం
డును నిరస్తసమస్తోపాధిశుద్ధస్వరూపుండును విష్ణుండును సదానందమయుండు
నునగు నారాయణదేవు పరమయోగధ్యానంబునందలంచుచు రాఘవాగమ
నంబెఱుంగక యుండి యిదియె రామచంద్రుండనిసుమిత్ర బల్కిన రామనామాంకితంబ
గునమ్మధురవాక్యంబువిని బహిర్దృష్టిప్రవహింపంజేసి ముందర॥ సీ॥ కలిగిన
తాద్భవోత్పలనీలకాంతుడు నళినపత్రవిశాలనయనయుగళు। మాణిక్యకం

డలమండితసుకపోలు బరుకాంచనాంబరధరుననంతు । సత్వరుశుద్ధునిరాము
యునవ్యక్తునిరుపద్రవుని రహితునిత్యశాంతు। సర్వభూతస్థితుస్వప్రకాశు మహి
సమాన్యుసదానందమయునితార । హారకాంచీకలాపమంజీరసంజి । తా
త్మపదపంకజుకృపాధ్యునాత్మతనయు । గాంచియతిసంభ్రమంబున గౌగలిం
చి। యంకమునజేర్చిముద్దాడి యునియెనిట్టుల।వ ॥ఇట్లాద్యంతరహితంబగుస
మ్మహామహుదేహంబుని వ్వరుచు॥ క॥ మాయయ్యబొజ్జవాడిన । పైయున్నది
మాటవిందునాభోజనమున్ । సేయుమిక నివ్వండిన । పాయసమిదెయున్న
రామభద్రుండంతన్॥

—* శ్రీరామునివనవాసవృత్తాంతమువిని కౌసల్యప్రలాపించుట. *—

మ॥ కనతల్లీభుజియించుటెక్కడ మహావ్యాఘ్రఘోరాటవిన్।
జనభూనాథుడు కైకకిచ్చెనయ నాజ్ఞాపించెదుఃఖింపగా । జనదన్నన్ ధర
ప్రాలిపాలనమురాజశ్రేష్ఠున్ బాసియుం। డనుసి వెంటనె శత్రుగ్రేవు జనగూ
డంబోకగోవృందునే॥ గీ॥ అదియుగాక రాజ్యమంతయుభరతునకు । నేలని
మ్ము కైకకేమియెగ్గు । జేసితివ్వునారచీరలుధరియించు । తనసినేయనాదు
తండ్రినిన్ను॥ వ॥ నాదుప్రాణంబులకన్న విన్నవగునిన్ను వీడంజాలమరి
యును క॥జననీజనకులుదలపగ । తనయులకొకభంగిగానదశరథుడనుపా
మ్మనిపల్కెనేనుజనదగ।దసిపల్కదనని నజత్తునదినిజమసినన్॥ వ ॥ అమ్మాట
లువినిసాగ్రహుండైసుమిత్రానందనుండుముందర॥ సీ॥ తరుణార్కకోటిభా
సురకుండలకిరీటునాజానుబాహుకణాంతనేత్రు । సజలాభ్రనిభకాం
చనవస్త్రసముదీర్ణు సర్వాంగసుందరుసత్యసంధు । ముద్రికారత్నసము
జ్జ్వలకందర్పకోటిలావణ్యుసంకుచితమధ్యు । వీరుజితేంద్రియుధీరమహా
రిసుక మంజుభాషణునభామయుంబరేశు । జూచిరఘువాధవన్నిదె జూడ
భ్రాంతిత । మానసుని కైక యూనకమునజివిభుని । గట్టిభరతుని తద్బంధుగణ
ము నెల్ల । కూల్చి రాజ్యంబునీకొనగూర్తునిపుడు ॥ వ ॥ శత్రుసూదనా లోక
ప్రదాహకంపగు నాదుశౌర్యంబుననా సీరపవ్రుముఖులీత్రించెదరుగాకపట్టా
భిషిక్తుండవగుటకుం బసిపూనుమేనను ధనుష్పాణినైనిలచితిద్విషన్ కాలు
లగువారల సమయించెదననుచు లోకంబులుగాల్చువానిపగిదింబలుకుసత్య
గ్రసహాయపరాక్రము ధనుర్బాణధరు ధీరుపార్శ్వస్థునతికోపను సుమి
త్రానందనుంగాంచి వాకృతతోడ కౌగలించి రఘునందనుం డిట్లనియె॥

సీ॥ వినుముసుమిత్రాపుత్ర ఘనబలుండవుశౌర్య సంపన్నుడవునాకు సత్ప్రి
యుండ । వనియెఱుంగుదుగాని గనుపించునట్టియీయవని రాజ్యముసత్యమ
య్యేనేని । బరయుంగవచ్చు సంపదలెల్లమెఱుపులవలెచంచలంబులు వహ్ని
తప్తమగులోహమునబడ్డయంబుబిందువుమాడ్కి మనుజునకాయువ్యమహి
మదరగు। భోగివదనంబునంబడియింకగలందు । తలపుగలిగెడుకప్పచందమున
కాల । సర్పముచెక్కియుండును శాశ్వతములైన । భోగములకిచ్ఛయింతురు
భువినిజనులు॥ గీ॥ వ్యర్థములబాసినిజదేహపోషణంబు । దలచికర్మంబు
లాచరింతురెలమిజనులు । దేహికన్నను వేఱయీదేహమరయ । నెవరిదెం
దునుతత్త్వమెల్లవత్సా॥ గీ॥ తల్లిదండ్రులన్నదమ్ములుబంధువు । లనెడుబం
ధములుజనాళికెల్ల । నెసగగల్గుబోవు నేటిలో ప్రవాహ । మందునింధనము
లచందమునను॥ అదయెసుసంగాక॥ సీ॥ ఛాయవంటిదిలక్ష్మి చంచలతనుపుష్టి
జలతరంగంబునిశ్చయముగాదు । స్వప్నమంటిదిసతీసంయోగ మాయువున
ల్పంబునభిమానమధికతరము । సదనంబుభార్యయు మొదలుగాగల్గునీసం
సారమెల్లనశ్వరంబు । గంధర్వనగరంబుగతిమేనుసూర్యోదయాస్తమ
యంబులనాయువరుగు నరయవృద్ధనశాస్త్రస్థులగుచుజనెదు । మనుజులనుగాం
చిఘనబుద్ధిమాంద్యలగుచు । కాలవేగంబెఱుంగక కామముఖ్య। షడ్గుణంబు
లనొందెదుజనులకంటె॥ గీ॥ పచ్చికుండలోనబోసినీరముంట్లు । నరునికాయు
వెల్లజరుగుచుండు। దినదినంబునకుసతిపితరోగాదులు । శత్రులట్లుబాధసలు
పుచుండ్రు॥ మ॥ జరిశాసనభంగివాసవునితేజంబెల్లగైకొందునంచు
రియించోబోవనిచ్చి వ్యాప్యర్తనసించుచుండగాలయముంగూడనిశె। బోరివర్తుందగ
నంమనిల్లిగిమేఘనాధుడశేకరాంయడక । చిరపుణ్యాండనటంచు ప్రేలుచు
నుభస్మీభూతుడౌపిమ్మటన్॥ వ॥ మఱియునీదేహంబులుత్వచంబునసారమేయం
బులయిన సంటనొందునిట్టిశ్వగస్థిమాంసవిణ్మూత్రరేతోరక్తాదిసంయుతంబు
నుపరిణామంబునసను । దేహంబెట్టిదంబున నాత్మయనంబడు నీవునుదేహాభి
మానంబునలోకంబు గాల్పనిశ్చయించితివంనరోషంబుసంభవించు దేహం
బునేననునదియవిద్యయనంబరగునవిద్య సంసారకారణంబునువిద్యవిన్నివర్త
కంబునసగుగావునమోక్షకాములగు పురుషులకెల్లెడలవిద్యాభ్యాసంబు
సేయవలయునింక కామక్రోధాదులవెఱుతు శత్రువులచమూంబులుగలవందు
మోక్షవిఘ్నంబునకుం క్రోధంబనుబాలు నీవును క్రోధంబునకాదె పితృమా
తృజనంబుల వధియింపబూనితివి సంసారంబును సంసారబంధనం

బునుధర్మక్షయంబును నిహిక్రోధంబునం బ్రభవించుంగావున నిట్టిక్రోధం
బువర్జింపవలయు॥ గీ॥ తామసంబంతకుండు వైతరణితృష్ణ। జనసుసంతోష
మెల్లనందనవనంబు। కామధేనువు శాంతియౌగాన జనుడు । మించినతఱంబు
శాంతివహింపవలయు॥ వ॥ ఇట్లుశాంతిగరిష్ఠుండవైతివేనినీకుశత్రువులుగలు
గనేర రెంతదడవుపరిశుద్ధుండును స్వయంజ్యోతియునవికారియు నిరాకృతి
యునగునాత్మను దేహేంద్రియప్రాణ బుద్ధ్యాదులకువిలక్షణుండని యెఱుంగ
కుండునంతదడవును మృత్యుసంక్లిష్టుండయి సంసార దుఃఖ పారావారంబున
మునుంగుచుం దేలుచునుండు గావున లక్ష్మణా నీవును సాధుభావంబున సర్వ
దాభిన్నుండగు బరమాత్మ నెఱుంగుము బుద్ధులుబయలవర్తించుగాక భయ
బునొందక ప్రారబ్ధవశంబునను ప్రవాహపతితంబులట్లు సుఖంబులయినను దుః
ఖంబులయినను సంభవించిన నహంకారమమకారంబులనొందక యేనుబ్రహ్మ
నశుద్ధస్వభావంబువహించిన నిన్ననంటనేరవు మఱియును॥ గీ॥ ఏనుబ్రహ్మ
నట్టియీవాక్యములునీదు। మానసంబునన్నెప్పుడాననేని । సకలసుఖములొ
ప్పసంసారదుఃఖముల్ । దొలగునిశ్చయంబుదలపుమిటుల॥ అప్పుడుతల్లింగ
నుంగొని॥ గీ॥ జననియివ్వాక్యములునీదుమనమునందు । నిల్పినారాకగోరుచుని
లువుపదియు। నాలుగేడులునిముసంబుపోలెద్రుచ్చి । మరలివచ్చెద దుఃఖముల్
దరగునీకు॥ క॥ ఇలకర్మమార్గవర్తుల । కలవడనొకచోటనుండుటదియె
ట్లులన్నన్। సలిలప్రవాహమందున । నిలుపనికట్టియలభంగినిజమగుజననీ॥
వ॥ కావుననీవునుసంతసంబునంబంచితివయేని నాకునుసుఖసంవాసంబుగలు
గుననుచుచరణంబులపయింబడిన రామచంద్రుంగ్రుచ్చియెత్తి తొడలపైనిడు
కొనియాశీర్వదించి నందనా నీవుజనువేళనునిల్చు సమయంబునను శయనిం
చుతరినియితరవేళలనుసమస్తదేవతలునుగంధర్వులు నబ్రహ్మయునారాయ
ణుండును భగవంతుండగు సదాశివుండును రక్షింతురుగాకయని మరలి మ
రలి యాలింగనంబులు సేసివీడుకొలిపు నప్పుడు నమస్కరించి హర్షాశ్రు
లోచనుండై మెల్లనలక్ష్మణుండిట్లనియె॥ ఉ॥ ధరణీశ భవత్కటాక్షము
నహృత్సందేశముల్బాసెని । చరణాబ్జంబులుగొల్చివచ్చెదను వత్సానిల్వ
మిందన్నని। ద్ధరణీశ మేనదొరంగువాడసనమోదం బందిమ్మువుస। త్వరతం
గూడనటంచుబల్కి జనెసీతాకాంతమారాంగణకె॥

—✻ శ్రీరాములుసీతాగృహంబునకేగుట.✻—

వ॥ ఇట్లుజనుదెంచిననిజప్రాణమువల్లభుంగాంచిభూపుత్రియునతిభ రె

దొరవచ్చి స్వర్ణపాత్రస్థసలిలంబుల పాదప్రక్షాళనంబు చేసి కనకపీఠంబున సుఖాసీనుం గావించి॥ గీ॥ వనితమందహాసంబు వగజాశ్వపత్త్యాతి। నృత్యవాద్య తతులు లేని సేన। చారి వగుదు రాకకాననంబేమొ। యనిన సతికి నిట్లులని యె రఘువరు॥ చ॥ వనమును రాజ్యమిచ్చె రఘువర్యుఁడు గాన భరింపఁబోదు మజ్జనని కీసంగతంబు పరిచర్య యొనర్చుచునుండు మిచ్చటం। బనుపడ నాడి తప్పనిపల్కున బెగ్గిలి యేల కాననం। బునకిటు పోవ గావలసెఁ భూరిదయాకర యానతీయవే॥ అని రామచంద్రుండిట్లనియె॥ చ॥ వినుమా రివధ్య కైకతను వేడిన రెండు వరంబులిచ్చె వం। దునొకట భూమి యెల్ల భరతుండు భరింపఁగ వేరెయొక్కటం। బనిపడి కానలందు పదునాలుగు వత్సరముల్ లేనుసిల్వన। ప్పనుపువహింతు విఘ్నములు బల్కకుమింక వసంతసంబునన్॥ జనకనందన యిట్లనియె॥ చ॥ వినుమ రఘునాథ మున్నెయటవీస్థలికేగ నవెన్కఁ బోవ్రా। జనునను వీక్షి పోవ్రటులు సైపదనన్ బ్రియమంది స్వప్రియుం। గనుగొని రాఘవుండనియె కాననముగ్రభుజంగసంయుతం। బలిమి దుర్గమంబు జలజానన నీవు సహింప నేర్తువే॥ అదియునుం గాక॥ క॥ మృదితవధూసూపభృతములు। వెదకిన లేవరయ నైన వేళ్లు చుఫలముల్। యుదకము దివమును దొరకవు। పదములు నడవంగవలయు బహుకష్టముగన్॥ మఱియును॥ గీ॥ ఆతపాసిలఁ ప్రాదుల కధికమవని। గానుపించని కరుకుశకంటకములు। వీటికేమి సహింపని శాటకోటి। గుండె తల్లడపాటు రాకుండదు మిచట॥ వ॥ మఱియు ఝిల్లీఝుంకారవంశాభియుతంబును దవడ గ్రాహ్యంబును నగువనంబు బహువిధములైన భవనంబు గావున భవనంబున నిలువము శీఘ్రింబ మరలననుం గని యొదవిన నవ్యానకుల తిలకుపలుకులు ములుకులకరియకలక సేయ దలకడచిని యులుకగ లకలతోడ నులికి యుక్కలకం గిరియిట్లనియె॥ సీ॥ తగు నవ్యానగ్ని సాక్షికిగ నన్ను బెండ్లియైనడనాడి చనసత్యవిభవనిక॥ భోజనంబయిన నీభుక్తశేషములైన పండ్లు మృష్టాన్నంబు భంగి గుడుతు। నీవు గూడవచ్చుచు నెడకంటకములున్న పుష్పశయ్యలభంగి బుద్ధిదలతు। నక్రోశకారిని గాను యీశకార్యము నంటి జను దెంచెదను బాల్యమున నువిప్ర। వరులు ననుజూచి పతి తోవ్రనముకేగ। గలరటంచును బల్కిరి ఘనులవార। లైనజను దెంచుటలు గల్గునదియు గాక। విప్రవర్యుల చేమున్ను విశదముగను॥ క॥ రామాయణముల నేకము। లేమూలంబులుగ వింటినవనిజ విడియే। రాముడువనమునకేగెను। వామదికెవుసంగబలుకులు సుతచరితా॥ గీ॥ కాననీ వెంటజనుదెంతుఁజానినన్ను। పిడిచనుదైప్రాణముల్ విడుతు నీదు। ముందర

వటంచు బల్కు నమ్ముదిత జూచి । సమ్మదమునొందె నా రామచంద్రుడప్పుడు॥ వ॥ అంత జనకినందన నవమణిమయవివిధాభరణంబు లరుంధతి ప్రముఖముని వనితలకు నొసంగ నియోగించినట్ల చేసె రామచంద్రుండును జనసీ సేవకపౌర జానపద ధరాసురవర్గంబులకు సహస్రసంఖ్యల ధనంబొసంగె లక్ష్మణుండును సుమిత్రం దోడ్కొని కౌసల్యకు నప్పగించి కోదండపాణియై రాఘవునకు నగ్రభాగంబున నిలిచె నంత నచ్చట వెడలి ॥ మ ॥ చరణన్యాస పవిత్ర తావనిఘనశ్యాముండు రాముండు శంబరిజితోత్కటితను ద్యుతుల్ దిశలు గప్పన్ రాజమార్గంబునం । గరుణన్ మెల్లన పౌరజానపదవర్గం బెల్ల వీక్షించుచున్ । ధరణీసోదరయుక్తుడై పితృగృహస్థానంబు జేరెన్ వెసన్॥ వ॥ అనుచునంబరకేశుండు మేనకాతనయుతోడ నవ్వలివృత్తాంతంబు బల్కుందొడంగె నట్లు కౌసల్యేయుండు సీతాలక్ష్మణసమేతుండై రాజవీధిని రుగుదెంచు సమయంబున ॥ చ ॥ పురజనులాత్మలందు రఘుపుంగవు గన్గొని లోభమోహసం । భరితులకేటి ప్రేమపసి బాలుర కానలజొన్పిరిట్లు భూ । వరుడును కైకయావరణజితయ్యె జనుచుండె సీతయు । చ్చైరువిధి మున్ను గాంచితిమె సీతను రామసమేత నెన్నడున్॥ గీ॥ వందిమాగధరహితులై పాదచారు । లగుచు జను రామలక్ష్మణుల వనిజలను గంటి రేమనుష్యయత్నముల్ గలుగు నెట్లు । దైవబలమెక్కుడై యుండ ధరణిమీద ॥ వ ॥ ఇన్నిటికి మూలంబు కైకయియను పేర సర్వవినాశిని యగు రక్కసి జనియించె దీనివలన రామునకు సీతాలక్ష్మణులకును గాల్నడల చేత దగని దుఃఖంబు సంభవించె సత్యసంధుండయ్యును స్త్రీలోలుండై ప్రియావ హుండగు నందను విడిచె దశరథునకు నేటి సత్యవాక్యంబు కైకయి యైనను మరలింపక క్రూరకర్మ యయివిమూఢబుద్ధి యనగుచు వెడలనడిపించె మనకు నిట్టి యధర్మ ప్రదేశంబున నిలువబోలదు మరియును ॥ గీ ॥ భోగమోక్షంబులొసగెడు పుణ్యమూర్తి । రామచంద్రుండు కాననభూమికేగ । మనకు తెలిదండ్రు లెవ్వరిమ్మహిని వేగ । రాఘవుని గూడ జనుదము రండటంచు ॥ వ॥ ఇట్లు శోకదుఃఖాకులులగు పౌరజనంబులం గనుంగొని సాధుసంఘంబునందుండి నామదేవుండను మునిపుంగవుం డిట్లనియె॥..- ... *

—*పౌరులు దుఃఖించుటకు వామదేవుండను ముని హితంబు సెప్పుట.*—

సీ॥ జనులార శ్రీరామ జానకీ లక్ష్మణులను గూర్చి చింతిల జనదు మీర । శ్రీరాఘవుండాదినారాయణుండు సాక్షాద్విష్ణుడిందిర జనకతనయ । యోగమాయ

యనంగను స్వప్రకాశస్వరూపానందుండు శేషుండహీశ్వరుండు । రామచంద్రునితో డనేమురకుండును లక్ష్మణాఖ్యుండు ప్రపంచలక్షణుండు । కనుగొనగననంతకల్యాణ గుణశాలి । రామచంద్రుడనువనితమ్ము ప్రకృతిగుణములందు గలసి గణుతింప తత్త్వము! దానుసాంగసగనలరుచుండు॥ యెట్టులనిన॥ క॥ వనజజుడురజోగుణ మున| వనజాక్షుడు సత్త్వగుణముపలననరుద్రుండ|డనగత మోగుణమునన్| జను లార వెలుంగునితడు సంతతరామమహిమ॥ మరియును॥ సీ॥ మనువువైవస్వతుము నులయాంతంబున మత్స్యమైయీ రాజమాసనావ । యందునాభక్తునాయ్యన జేర్చి పాలించెనబ్ధిమునిఁగి ధరియించు నవసరమున । కూర్మమైమందర కుధరం బుమూపుననార్చి ధారుణిసాతలమునొంద । దంష్ట్రాగ్రమున క్రోడతవహిం శితిధాత్రినుద్ధరించెను నఖరోజ్వలుండు! నగుచునరసింహమూర్తిఁ బ్రహ్లాదవర దు|డనగ కాంచనకశిపు బెండజెండె వహ్ని|తాత్మనందనరాజ్యదైయదితవేడ| వా మనత్వంబునొందియీ రామవిభుడు ॥ క ॥ బలిసదనము జేరిమిగులఁ| పలు చదనమునొందిమూడుపదములనుచున । బ్బి సుతలము జేరిచిజగ । ములక రితతనూజము ఖ్యాముఖ్యనొసర్చెఁ॥ వ ॥ వెండియు దుష్టక్షత్రియభూభార నివర్తనార్థంబు భార్గవుండయ్యె నిప్పుడా జగన్నాయకుండు శ్రీరామరూపంబున రావణాదులగు రక్కసులకోటిసంఖ్యల నుక్కడంచు నిక్కంబాదురాత్మన కుమానవునిచేత మరణంబు నిశ్చితంబగుటవలనను జగద్వ్యాపకుండగు నీహరిద శరథుచేత పుత్రత్వంబునొందమిక్కిలి తపంబున నారాధితుండగుటవలనను దా శరథియై జనియించెంగావున నవతరించిన కార్యంబుదీర్ప సీతాలక్ష్మణస హాయుండై వనంబుచకరుగుచున్న వాడిజనకనందనయు నమ్మహాత్మయోగ మాయ సర్గస్థితిలయంబులకు దానయై వెలుంగుచుండు నింక దశరథుండు నుకైకేయియునిం చుకంతయైనంగానములు గారిట్లు భూభార నివారణంబు సేయవలయునని పూర్వదినంబున వారదుండునుపన్నవించె నెల్లి వనంబునకుం జనియెదనని తనకు దాన రామచంద్రుండును బలికెనని గావున పామరులకై వారినుద్దేశించి వగవంజన యెట్టులనిన ॥ గీ ॥ రామమంత్రంబు జపియించు ప్రజలు మృత్యు । ముఖ్యభయములుగనరుతన్మాత్రయైన । దాశరథి కేలదుః ఖములదనరుతార । కంబు శ్రీరామమంత్రంబు కలియుగమున॥ గీ॥ భక్తజనుల నుబాలింపఖండనమున । రావణునిద్రుంపదశరథరాజు కింపు|డనంగ శ్రీరాము డనసిట్టిమనుజుడయ్యె । మాయతోడుతనాదినారాయణుడు॥ వ॥ ఇట్లుప లికి వామదేవ మహామునియూరకుండె నప్పుడా విప్రసమూహంబులెల్ల వెం

చంద్రుండు జగత్పవిత్రుండగు హరియని యెఱింగి హృత్సంశయగ్రంథులెల్ల విడిచి రాఘవు నేమరక చింతించుచు ॥ క ॥ సీతారామరహస్యము । ప్రీతిం జదివినను వినిన సంప్రీతిని విజ్ఞానో । పేతంబగు భక్తిసముద్భూతంబగు వారి యందు పురుషుల కెల్లన్ ॥ గీ ॥ అతిరహస్యంబు గోప్యంబు ఘనంబు మఱి । రాఘవ ప్రియులకుఁ గాన ప్రఘటితముగ । బలికితి మటంచు నరిగె నాబ్జభవునిసుతుఁడు । పౌరులా రాముఁదలఁచి రిప్రభుఁడటంచు ॥ వ ॥ అంత సీతాలక్ష్మణులతోడ రామచంద్రుండు వారిష్టుండై దశరథాలయంబు ప్రవేశించి కైకేయిం గనుంగొని ॥ క ॥ జననీ దృఢపిత్రులమై జనుదెంచితిమడవికేఁగ జనపతి పలుకన్ । జనియెదము నకై కలిఖించినగతి వేవేరనాం చీరలొసంగన్ ॥ అప్పుడు॥ ఉ ॥ చీరెలు దాల్చిరంత రఘుశేఖరుడాజ్ఞను రామలక్ష్మణుల్ । వారిజనేత్ర సీత తలవంచుక సిగ్గున రాముఁ జూడన చ్చీరధరాతనూజ తొలి చీరపయిన్ దగఁ జుట్టె జుట్టినన్ । భోరున నేడ్చి రందఱును భూసుత కైన విధాత్రవాకరున్॥ వ॥ అవివిఁక కోపంబుతోడ నరుగుదెంచి వసిష్ఠుండు కైకకిట్లనియె ॥ సీ ॥ ఓసి దురాచరి రాము నొకనికీవు పతి వేఁడి సీతకుత్తువె నారచీరలిపుడు । బుద్ధిగల్గిన నేని భూపుత్రి వివిధభూషణములు ధరియించి సార్వభౌము । డగు రాఘవునికింపు దగుల నేగెదుగాక యనిన నీలోన నోయతివ రాజు । దుఃఖించుచు సుమంత్రుతోడ వేగ మెనీవు రథము దెమ్మని పుత్రరత్నములను । జూచిపో రాము నగసి భూమిసొక్కి వ్రాలె । సంతసమందరగ రథమెక్కినమ్మహీజ । దాశరథియును మ్మాడు ప్రదక్షిణములు । తండ్రికొనరించి రథమెక్కి తానునపుడు॥

—* రథారోహణులై రామలక్ష్మణులు సీతతోఁ గూడి వనంబునకేగుట. *—

లక్ష్మణుండును॥ గీ॥ చారుతూణీరయుగళంబు ఘోరఖడ్గ । యుగము దివ్యశరాసనయుగము గొనుచు । రథముపై నెక్కి వేగ సారథిని జూచి పోవనిమ్మనదశరథభూవరుండు॥ గీ॥ నిలుపు నిలుపుమనిన వలదిఁ బోనిమ్మని । రాముడనగ బఱపెరథము వేగ । రాముర థము పోవ రాజు తల్లడపాటు । నొంది రామరామయందు జనితి॥ క॥ అనిమూర్ఛనొందిదెప్పిరి । మనుజేశుడు రామమాత మందిరమునకున్ । గొనిపొండు బ్రతుకు లెక్కడ । వనభటులటు జేసిరంత యటు రాఘవుడున్॥ వ॥ తమసాతీరంబు చేరి కొన్ని జలంబులు గ్రోలి నిరాహారియై సీతతోడ నొక వృక్షమూలంబున శయనించె లక్ష్మణుండును శరాసనపాణియై సుమంత్రుం గూడ దశరాత్మజయుతనపృథుం గాచియుండె రాఘవుని సం

బునకునొల్లక నక్రందనంబు సేయుచు రథంబు వెనుదగిలి వచ్చిన పౌరబాలవృద్ధాదులెల్లను పురంబునకు మరల రామచంద్రుం దోడ్కొనిపోవంగలము లేకుండిన నీతోడ వనంబునకు రుగువార మని తత్సమీపంబున శయనించియుండి రంత రామచంద్రుండును వారినిశ్చయంబునకు విస్మయంబునొంది యేను పురంబునకుం బోవనొల్ల వీరలెల్ల దుఃఖభాజనులయ్యెదరనుచు సుమంతుం జేరి యీసమయంబున వీడలవలయు నరదంబాయితంబు సేయుమనిన నతండును జవనాశ్వంబులం బూన్చి తోడితెచ్చె నంత రామచంద్రుండును సీతాసౌమిత్రులతోడ నయ్యరథా రాత్రంబున నోరు వెరుంగకుండ రథారోహణంబు సేసి యయోధ్యాముఖంగాం బుపట్టి కొంతదూరంబరిగి యరదంబు మరలించె నంత తమసాతీరంబున॥ క॥ ఖరకరుడుదయించినతెరి। పురజనములు మేలుకాంచి భూమిజయును నా। జఖరకరకులనిధిహీనులు కరులును లేకుంటజూచి కడుదుఃఖితులై॥ వ॥ రథమే మార్గంబున బట్టి యయోధ్యానగరంబునకుం జని యుందునుం గాక రాదయ్యె ననుచున హా రాత్రంబులు మనంబులవారల సంస్మరింపుచు ధ్యానింపుచు నిండ్లకడ నుండిరంత సుమంతుండతివేగంబున రథంబునడుప రాఘవుండును జనపదంబుల నేకంబులుగనుంగొనుచు శృంగిబేర సమీపమార్గంబున॥ మ॥ జనిగంగానదిగాంచి భక్తిమెయి రాజశ్రేష్ఠుల ప్రణ్యవాహినికిఁ మ్రొక్కి జలంబులాడి సుఖదాయాకిం శింశుపావృక్షముక్। గనియాపొంతవసించిరంత గుహుడక్కాకుత్స్థులే తెంచుటల్లనవిని తెల్పపెరింగి పుష్పఫలముల్ సద్భక్తి చేబూనుచుక్॥ క॥ జనుదెంచి రాముసీతా। వనితా విధు గాంచి ముందు సాగనమితివం। దసపూర్వకముగ నిలబడి నసకరములు ప్రస్ఫుటము త్తివరనాయకుడుక్ ॥ వ ॥ కుశలంబరసీన దేవాసకలంబుసంపన్నంబని కరంబులు మొగిడ్చి గుహుం డిట్లనియె॥

సీ॥ జననాయకనిషాదుడనునన్ను శుచు జేసె పగనీయంగసంస్పర్శనంబు। ధరనిషాదునకేల భరియింపు కరుణనక్ చాలింపు సీకూమిఁ బంటుభంగి। జనుదెమ్మునాగృహంబునకు చీకనిసమకూర్చి నఫలములు గొమ్ము లెమ్ము। మనప్రీతిదతుకొత్తజననాథుడనె పాదవరేణ్యా మాకుసంతసమునీదు। వాక్యములగానిమప్పితృవాక్యసరణి। దలగపదునాలుగేండ్లుకానలవసింతు। కందమూలఫలమ్ములుగొందుమంది। రములకేతేనమ్ము మీక్రమమునీవు॥ గీ॥ నాయదియరాజ్యమంతయు నాకుసఖుడ। వీవనుచుబల్కి యొకనటవృక్షమునకు। నేగి తత్క్షీరముం జడల్బాగుమీర। దాల్చి రప్పుడు వేడ్క నద్దాశరథులు॥ ఇట్లు జటామకుటంబులు బూనినయ్యవసరంబున॥ గీ॥ నాకులంబువాడు వ్యాకులంబును జెం

దె । నాకలంబు గ్రోలినాఁకు నేఁటి। పోకలనుచు చింతభారకనగతిఁ జ్చి । మా
ద్రిగృంకె పంకజాప్తుఁడప్పుడు॥ క॥ పటుతాండవోద్ధత మహానట రామజటాకిరీ
టనదరుచులిపుడో। క్కటియగుచు వెడలె నానిం । క్కటమైనభ మెల్ల నరుణ
కాంతి దనర్చెన్॥ తత్సమయంబున ॥ చ ॥ జలముల గ్రోలి భవ్యమయ
సౌధమునం గరకంకణంబులు । జ్వలిత మల్లెలగనుమాని ముక్
థరణీజవీచి । శ్చలగతి బహ్వళించుగజానకిగూడి వసించె మించుద। భల
ను కిశోరపత్రముల బాగుగ తమ్ముడు సేయు పాన్పునన్॥ వ॥ తత్సమయంబున
క॥ కోదండ మెక్కు వెట్టి। పాదాధిపసహితుడగుచు సౌమిత్రి సమా।సాది
తమానసమునగా । పైదగ్గిరనుండె నాత్రియామమునందున్ ॥ క ॥ అసిగా
ధితనయసవహా। లవకౌశలకౌసలేయలక్ష్మణగుణవ। ర్ణనసింద మౌళియగరా।
త్రినయనయు కెరుంగించి మరల దల చెంబలుకన్॥ తదనంతరంబ॥ చ॥ తెలపనమా
నుషంబగువ్రతంబుధరించి సుమిత్రి పట్టిని। శ్చలమతిగొల్పె నింతకనుజాల నెయా
దొరకున్ సుధామయో । జ్వలకిరణాళి చేమిగుల చల్లనిసిద్రయొసంగుపాద
నంచలఘుగతిం జనించెననా శిగస్వ డెతూర్పుదిక్కునన్॥ వ॥ అప్పుడు
కుశపర్యంకంబున నిద్రించు రఘుపుంగవుం గనుంగొని గుహుండు కన్నీరు వెడ
ల్చుచు వినయంబున లక్ష్మణున కిట్లనియె ॥ ఉ ॥ కంటె లక్ష్మణ యిమ్మహాభు
జుడు యిక్కానన్ కుశాస్త్రీణుడై । యుంటన్ గేకయపుత్రి జేసె సిటులీయు
ర్వీశు సౌభాగ్యమున్ । గంటం జూచి సహించ దయ్యెద్రి జగత్కల్యాణుడై
యుండి యిట్లుంటం గల్గె విధాతృకృత్యములలో నొక్కండు దప్పించునే ॥ క ॥
పవళించు నెపుడు మణిమయ । భవనోత్తమమందు మృదుల పర్యంకమునం దవని
సుత గూడి యిప్పుడు। కువలయపతిబండివాడు కుశతల్పమునన్॥

—॥ గుహునికి లక్ష్మణుడు హితోపదేశము సేయుట ॥—

వ॥ అనుచు చింతాభరంబునం బలుకు గుహుని వాక్యంబులు విని లక్ష్మ
ణుం డిట్లనియె॥ చ ॥ వినుము నిషాదవర్య రఘువీరునకిమ్మెయి కైక జేసెనం। చ
నవల కెట్టులన్న నొరులొదు రెకష్టసుఖంబు లివ్వన। మ్మనుజుపురాకృతంబున
సమస్తసుఖంబులు దుఃఖములు క్రమం । బునజనుడెంచు మాన్పగను బోలునె ప
ద్మజు కైన సిమ్మహిన్॥ గీ ॥ మరియు సుఖదుఃఖములొసంగ వొరులుగారు।
వారలొసంగెదరను మాటచిరుతబుద్ధి । యాత్మకతృత్వమెల్ల వృథాభిమా
న।మవనితనకర్మసూత్రంబు దవిలియుండు ॥ వ ॥ అదియునుం గాక తన చే

తనొనరింపంబడుకర్మంబులెల్ల మిత్రామిత్రోదాసీన మధ్యస్థబంధుజనం
బులయందుభావింతురట్లుగాదు సుఖదుఃఖంబులందెయ్యదియైన నెత్తెఱంగు
ననైన ననేకకర్మవశంబులయి సంభవించిన నవియెల్లననుభవింపుచు నరుం
డుస్వస్థచిత్తుండయి యుండవలయు భోగాగమంబులయందును భోగవిస
ర్జనంబులయందును కాంక్షలేక లభించినను లేకయుండినను నీవు భోగ
వశుండవుగమ్ము యెద్దేశంబున నెక్కాలంబున నెవనికయిన నెవనిచేనై
ననొనరింపంబడిన శుభాశుభకర్మంబు లనుభవనీయంబులుగాని వేరొం
డుగాదుగావున నట్టివాటియందు హర్షవిషాదంబులందుట జాలు నింక
కమలాసనుచేత నెయ్యదివిహితంబది దేవదానవులకయిన దాటనలవి గాదు
సుఖదుఃఖంబుల నరుండెల్లకాలంబునరికట్టంబడు పుణ్యపాపంబులసుఖదుః
ఖానుభవరూపంబయి శరీరంబుబుట్టు రేయునుంబవలునుంబోలెసుఖంబువె
నకదుఃఖంబును దుఃఖంబు వెనుకసుఖంబును జలకర్దమంబులభంగి సుఖం
బునడుమదుఃఖంబును దుఃఖంబునడుమసుఖంబును జంతువులకుగడువ నలవి
గాక కలుగుచుండుగావున విద్వాంసులగుపురుషు లివ్విధంబున సకలంబు
నుమాయయనియెఱింగి ధయిర్యవంతులయి యిష్టానిష్టాగమంబులయందు
హర్షశోకంబుల నొందకుండుదురని యిట్లుగుహాలక్ష్మణులు భాషించుచు
న్నయెడ గగనతలంబు విమలంబయి॥గీ॥ చాలతపముబూనిసంయముల్వన
ముల। నిన్నుగాంచువేడ్కనున్నవారు । దర్శనంబొసంగ దగురామయీ
నిమేలు।కొల్వునగపగటివేల్పుబొడిచె ॥క॥ ఒకగతినుంటనువనమున।నకు
టిలసౌభాగ్యయుతునకసుకీర్తియుతా।సుకరములీవిశెలనా। సుకరములయి
మించెనవటిశుకపికరవముల్ ॥ఉ॥ అంతమయూఖమాలియుదయాచలమం
దునవోపరామభూ। కాంతుడుమేలుకాంచి కులకల్పితకృత్యము లెల్లదీర్చి
ధీ।మంతుగుహుంగనుంగొనిసమంచితమౌయొకనావదెమ్మనన్। సంతసమం
దిదెచ్చెరఘుసత్తముగన్గొనిభక్తితోడుతన్॥సీ॥ ఆరోహణము సేయుమవనీశ
యీనావయందులక్ష్మణుడుసీతాంగనయును। గూడమావారలతోడనాయి
తుడనైనడపెదననినవ్వుడమిరేడు । ముందరజనకునిముద్దుకూతురినెక్కబ
నిచితానునుగుహుబాహుదండ । మూతగానావపైకేతెంచె నిఖిలాయుధ
ములతోసౌమిత్రితత్క్షణమున । నెక్కెగుహుడునుతనదు పెంపెక్కువిద్య
నేర్పునబంధుసహితుడైకేటిమీద । నంబిగపహారులకు నద్భుతంబుదోప।
నడపదొడగెను నావనీటపుడుపడిని॥వ॥తదనంతరంబున నాపోతంబుగంగా

మధ్యంబునకుంజనిన జనకజయునవ్వ్యావాహినింబ్రార్థించి ॥ గీ ॥ వందనం
బిడెగంగాభవానియేను । రాఘవులు సౌఖ్యమొప్పపురంబునకును । వచ్చి
తిమయేనిమధుమాంసవస్తువులను । బలులబూజింతునని భక్తిబలికెనప్డు॥
అంత॥ క ॥ నమ్మినభవజలనిధిదీ । రిమ్మునమనుజులనుడించురసికుడువరశూ।
లమ్మునడిగయెనానతితో । తమ్మునితోగుహునితోడ తామరసాక్షి॥ వ॥ ఇట్లు
గంగావతరణంబుచేసి యవ్వలనరుగున వసరంబున గుహుండు రామచం
ద్రుంగనుంగొని దేవా భవచ్చరణంబులు చూడవచ్చెద నాజ్ఞయుండుగాదే
నిప్రాణంబులు విడుతుననిన సీతాపతియిట్లనియె ॥ క ॥ పదునాలుగువ
షంబులు।జదివిధరాతలముబ్రోవ జనుదెంతునిజం । బిదిరాముడొండుబ
ల్కడు।ముదమునజనుమనినిషాదముఖ్యుండప్పుడున్॥ వ ॥ విషాదంబందుచు
నిజమందిరంబునకుంజనియె నంతరాఘవులచ్చోట నొక్కపరిశుద్ధంబగుమృ
గంబునేసి పక్వంబుజేసి హవ్యవాహను నందాహుతియిడి శేషంబుగుడిచి
మువ్వురునువృక్షతలంబున సుఖలీల నాకేయిగడపిరంత మరునాడు రామ
చంద్రుండు సుమిత్రాసుతసీతా సమేతంబుగ భరద్వాజాశ్రమంబునకుంజని
బయలనిలచి యొక్కవటుంగాంచి॥

—* శ్రీరాముడు భరద్వాజాశ్రమంబునకేకుట. *—

ఉ ॥ ఓమునిపుత్రసీవుజని యొప్పగ మీగురువర్యుతోడశ్రీ । రాముడుద
శరథనాథుము ధరాతనయానుజయుక్తుడై బహి । స్సీమనునిల్చినాడనుచుజె
ప్పుమనంజనియావటుండుశ్రీ । రామముఖోదితంబులుకరంబులు మోడ్చియె
రుంగబల్కెనన్ ॥ వ ॥ వినితోడనేలేచి యర్ఘ్యపాద్యంబులు చేబూని రా
మసమీపంబునకుంజనుదెంచి యథాన్యాయంబుగగాంచిన సీతాలక్ష్మణుం
డగు నప్పుణ్యుంబూజించియిట్లనియె॥ క ॥ మాపర్ణశాలకిటుసీ । తాపతిజ
నుదెమ్ము దేవతలు వెదుకగనా। నీపాదయుగపరాగము। చేపావనములుగజే
యుసిద్ధాశ్రమముల్ ॥ క ॥ అనికుటజసమీపమునకు । జనకతనయతోడరామ
సౌమిత్రులుదో। డ్కొనివచ్చిసేయదగుపూ । జనములుగావించివినయసం
భాషణలన్॥ భరద్వాజమునీంద్రుండిట్లనియె ॥ సీ ॥ భవదీయసంగమభాగ్యం
బుచేతనంతంబుగాంచితినాతపంబువలన । నీయుపాసనచేత నాయొద్దవిజ్ఞాన
దృష్టివలనుగాన దేవదేవ । మునునీవుకమలగర్భునిచేతనుతిగాంచి జనియిం
చుటలునేడునమునక్కను । జుటలీవానరించు పనియునేపెటియుదు నతిమా

యుడవు పరమాత్మవీవు । యింకమీదటబల్కంగ నేలయేను । గడుకృతా
ర్థుఁడౌ శిలమానుకంబె వేరె । యైన కాకుత్స్థపురుషునిక్ గానగల్గె । కను
లపండువు గానునికాంచనల్పను॥ వ॥ అనినక్ రామవిభుండు కేల్మొగిచి మీరగ్గిం
పనేనెంతవా । డనుధూపాలకమాతృఁడక్ కరుణఁజూడంబోలు నంచానిశిక్ ।
మునిసాన్నిధ్యముఁ బొందువచ్చి కమలాప్తుండంత పూర్వాద్రిదో । చినమేల్కాం
చికులోచితక్రియలు దాశీఘ్రంబుగావింపుచుక్॥ క॥ సీతాలక్ష్మణయుతుఁడై ।
యాతపసివనంబు వెడలి యమునానదిసా । కేతపతి మునితనయుక్తి తపో । త
ముచేగడచి వాఁడుబొమ్మని ప్రోత్పక్ ॥ క ॥ జనిచనియవ్యోడ వాల్మీ । కినివా
సంబట్టి చిత్రకూటప్రాంతం । బున నేగుచు ముందరగను ! గొనియెక్ కౌసల్యా
ముద్దుకొడుకు కొక్కనముక్ ॥ గాంచి॥ గీ ॥ సత్వసహితంబుము జనసంకులం
బు । సలిలఫలపుష్పశుకపికకలితవాము । లూరుభవపుణ్యవాసంబుచేరనరిగి ।
యమ్మునికి మ్రొక్కె సతితోడ తమ్ముతోడ॥ అంతవాల్మీకి ముందర॥ సీ ॥ రా
మురమానాథు రాజీవదళనేత్రు భవపాశహరుజటామకుటభరితు । నాది
త్యకులవర్యు నప్రమేయు విశుద్ధు జానకీలక్ష్మణసహితుఁ భవ్యు । సర్వభూ
తహృదంబుజస్థితు శృంగారమహితావతారు నాయుతు శాంతు । ధర్మమార్గ
వినిజిత క్రోధు యోగమాయామనుష్యుని గాంచి యతిముదమున । జేరి
విధిపూర్వకంబుగ గారవించి । భువనసంపూజ్యుఁ బ్పుణ్యు బూజచేసి । ఫల
ములాతిథ్యమొసగనప్పరమపావ । గాంచికరములు మోడ్చి రాఘవుఁడుబలి
కె॥ క॥ మునివర జనకుని పనుపున । జనుదెంచితిమిచట సౌఖ్య సంవాసంబౌ ।
వనమొకటి జూపుడతివయు । ననుజుఁడు నేగొంత కాలమని పెదముచటక్ ॥ అ
నినదాశరథి వినయోక్తులకు చిరునగవుతోడ వాల్మీకిమునీంద్రుండిట్లనియె॥ చ ॥
వనజదళాక్షి దిని వాసము గాదిది యెంచఁబల్కనే । జనుదునె సర్వభూత
ములసంభరితుండవు సర్వహృత్స్థ । త్తనువున నుండునైన నిత్యమింబగు మందిర
మేను బల్కెదక్ । వనితయుసోదరుండుఁ గొలువన్నిలుమచ్చటనన్ను వేడుటక్॥
సీ॥ భవదీయమంత్రంబుఁబఠియింతురెవ్వరునిద్వంద్వులును సర్వనిస్పృహు
లును । శరణుఁజొచ్చినవారు సమముగా కనకలోష్టములుదల్చెడు వారు శాం
తమతులు । ప్రియముఁజేపడిననప్రియముఁగల్గినసర్వ మును మాయయని భ్రాం
తిగనవాఁడు । పరమాత్మయందుషడ్భావము ల్లేవని తనువుననగుననిదలచి
ప్రాణ । బుద్ధిచే దుఃఖభయంబులునటంచు । రూఢిసంసారధర్మని
ముక్తులైన । యనఘులెవ్వరు వారిచిత్తాంబుజములు । సదనములునీకుసం

పూర్ణచంద్రవదన ॥ గీ ॥ మానమాబుద్ధియందు నీయందునునిచి విష్ణు । పాపము
లుష్టిడిసంతసపడుచు భూతత । హితము సేయుచునుండుయతీశచిత్త । జలరు
హంబులవసియింపుకొలువుదీర్చి ॥ మరియును ॥ గీ ॥ అనలుచిష్ఠ నసకలగు
హోశయస్తు । సర్వగతుమాఖ్యుసిలర్మ్ప నాస్వభావము । విమలమత సేప్సమని
న్నుభావింతురెవరు । వారిహృద్యంబునసవసించ్యవారిజాక్ష ॥ క ॥ సతతాధ్యా
సదృఢీకృత । మతియుతులభావస్వాబ్జమునగ్నతయార్ది । కృపాత్మ్యముల మనం
బుల। సతతము వసియింపు నీదునసతిగూడి నృపా ॥ గీ ॥ రామ నీనామమహా
త్మ్యమేమనంగ । దగుమహాఘచయంబులదలిగిరేను । బ్రహ్మణుడైన
నామభజనచేత । నద్భుతముమునినాదువృత్తాంతమెల్ల ॥ సీ ॥ విప్రాన్వయం
బున వెసబుట్టుటయు కానప్రబలశూద్రాచారరతుడనగుచు । బలికిరాతులగూ
డిమెలగయొక్కకిరాత సతియందు పలువురసుతులగాంచి । వారలబోషింప
చోరులతోగూడిచేతసమ్ములుబట్టిభూతములకు । నంతకోపముడనైన్యవహరిం
పుచుసూర్యసంకాశమగుబుషిసప్తకమును । ఘోరకాననమునగాంచివా
రిగట్టి । యెదిరిపోకుండుపోకుడంచేనుబల్కు । నందరునుగాంచియోరిపాపా
త్మమేల । నీకువాకిగట్టిపెయిట్టునిచమునకు ॥ గీ ॥ అనినయేనునుపుత్రదారావ
నమున । కిట్లొనర్చెదననవారిట్టులనిరి । నీనొనర్చుపాపంబు నీకుటుం
బ । మనుభవించునోయడిగిరమ్మంతవట్టు ॥ క ॥ ఏమిచ్చుటకిర్చెదవన । నా
మెయ్మిజనివారినడుగనఘముననేమం । గామాఘలంబునకనినచు । నామదిసం
జాతవేదనంబోరలుటయుక్ ॥ వ ॥ కరుణాపూర్ణమానసులగు నమ్మహాత్ము
నులున్నయెడకుంజనుదెంచివారలదర్శనంబున శుద్ధాంతఃకరణుండనై శరా
సనాదులు వర్జించి నిరయార్ణవంబునంజను నన్నుంగావుండనుచు నమ్మ
హాత్ములచరణకమలంబులంబడినవారునుం గరుణించి ॥ గీ ॥ లెమ్ము సత్సంగ
మమ్ము శుభమ్ముసంగు । వించుకంతయుయుపదేశమిత్తుమందు । నచ్యుతాసం
బగుపదవినీకబ్బుననుచు । నొకరికొకరిట్టులనుకొని రకుటిలముగ ॥ క ॥ క్రూ
రుండయిననుశరణని । జేరినరక్షింపగలయు శ్రీహరిపదముక్ । జేరిచినయనినీనా
మం। బోరామమరామటంచు నొసగిరి కరుణన్ ॥ వ ॥ ఇట్లు వ్యస్తాక్షరపూ
ర్ణకంబును భవతారకంబును నగు నీనామంబేకాగ్రచిత్తంబున నేనుం ద
చ్చనంతకుజపియింపుచుండు మనుచుదివ్యదర్శనులగు నమ్మునులు లంధా
నంబుచేసిరదిమొదలు యేనును బాహ్యంబునుచి యొక్కటయునమానసం
బునజపియింపుచుంటి నిట్లనేకకాలంబ సర్వసంగపరిహీనుండనగునాదపైనె

ల్మీకంబు పెరిగె నంతయుగసహస్రంబులకుపరలనమ్మహాత్ములు జను లెంచిన
న్నుజేరిన ॥ సీ ॥ మంచుల లోనుండి మే తెంచు సూర్యునిభంగి యాపుట్ట వెడలి నే
నరుగుదేర । నను గాంచి మౌనులిట్లనిరి మునీశ్వరునికు నామంబు వాల్మీకి యనగ।
వల్మీకమునను౦డి వచ్చుట రెండవ జన్మంబటంచు స్వేచ్ఛను విహాయ । సమున నే
గరిరఘుపత్తమ నీనామ మాహాత్మ్యమున నిట్లమౌనిసగుచు । నేడు గనుగొంటిత
మ్ము నీతోడ పొలతి । తోడ కోదండశరములతోడ మాయ । తోడనైకొన్నవర
ముతోడ తోడనడవి । కరుగుదెంచిన పుణ్యు నారాయణుని॥ మరియును॥

—॥శ్రీరాముని వాల్మీకి స్తుతియించుట.॥—

సీ॥ విమలసారసనేత్రు శమదమోజ్వలు నాద్యునాద్యంతరహితు నవ్య
క్తు నిత్యు । నిర్వికల్పు నిదంతు నిముక్తబంధను నిమలు నిష్క్రియు నిర్వికా
రు । శ్రీనివాసు ననంతు చిద్ఘను నచ్యుతు నిరుపద్రవు నరీహు నిరుపమాను । శ్రీశు
సదాశివసేవ్యు విభాసునభవు నిరాకారు నమలునిన్ను । గాంచితిని రామ మో
క్షంబు గాంచితప్పుడు । సందియము లేదు యొకప్రదేశంబునిదు । జూపెదను
రమ్ము మునరామభూపవరుడు । సమ్మదంబున నావనస్థలము వెడలి॥ వ॥ సీతా
లక్ష్మణులును మౌనియు తచ్ఛిష్యగణంబులును తోడరాగ జని గంగా పర్వత
మధ్యంబున పూర్వపశ్చిమంబులుగా విస్తీర్ణంబులగు రెండు పర్ణశాల
లు వాల్మీకి సందముసేయింప శోభనంబగుతన్మందిరద్వయంబున ॥ శా॥ సీతా
లక్ష్మణయుక్తుడై రఘుకులశ్రేష్ఠుండు వాల్మీకి పి । ఖ్యాతిస్నిగ్ధము సేయు పూజ
జనము చేనానందుడై కొన్నేగం। గాతీరంబున వజ్రహస్తుడు శచీకాంతాయుతుం
డై సురశ్రావ తెంబెల్లెడగొల్వ నాకమున శ్రీ గంజిల్లు చందమునన్ ॥ అనుచు॥ గీ॥
ఇవ్విధంబున నా రాఘవేశుడభవ । సద్గశగాత్రుండు జనకాత్మజాకళత్రు । డ
లరునశైలసుతతోడనంత మీది। కధదోడంగెనుబల్కగంగాధరుండు॥ అంత
నిచ్చట॥ సీ॥ ఖరకరుండస్తాద్రి మరుగున కేగ సత్త్వమంత్రి సాకేతపురముజే
రి । వసనంబు మోముపై ముసుకిడి కన్నీరు నించుచు మందంబు సిలిపి రాజు । గ
నుగొనలోని కిజనిజయశబ్దపూర్వకముగ బొగడుచు వందనంబు । గావింప
నామంత్రి గనుగొని విహ్వలుండగుచు సుమంత నాయయ్య రాము । డెచటత
మ్ముని తోడ తనయింతి తోడ । నుండె నెచ్చటడించి నీవొచ్చినాడ। వేమని యెరా
మునదేసనె రాముతమ్ము । డలసిసీసయు నేనం నెబలుకమన్న ॥ వ॥ నిదుర
యుండెనను పాపాత్ముండను నను నాతోడ నేమని పల్కమనిరనుచునాపవగ్గ

దుఃఖంబున దశరథుండు ॥ క ॥ ఓరామరఘుకులాకర । శూరాధమ ర్వే
దసిద్ధాంతసుకుమారకృపా । ధారకధర్మజ్ఞసదా । చారాలక్ష్మణకుమారం
జనుఁ జేవిడుచక ॥ గీ ॥ సీతసంస్థానులారమన్నింపుమాటలాడు బంగరుబొమ్మ సీ
తమ్మ మీర లిపుడు మృతినొందువాడనై యుంటనన్ను । నన్నుఁ గన్గొనరారేమి
యన్నలార ॥ వ ॥ అని విలపించుచు మిక్కిలి దుఃఖసాగరంబున మునింగిన మా
విభుం గనుంగొని సుమంత్రుండు ప్రాంజలియై యిట్లనియె దేవా రామచంద్రు
నిసీతాలక్ష్మణులతోడ యరదం బెక్కించుకొని శృంగిబేరపుర సమీపంబున
నలరుగంగాకూలంబున డించితి నాటదివంబున గుహుండు ఫలాదికంబులు
గొనివచ్చిన ముదంబందికరంబులనంటియాఁగ గింపక విడిచెనంత గుహునిచేత
వటక్షీరంబు దెప్పించి జటామకుటంబు బూనుచు వికసన్ముఖుండయి నన్నుం
గనుంగొని ॥ చ ॥ జనకునితోడ చింతిలుట సైపదు మమ్ము దలంచియుంచుని । వ్యాస
మునివాక్యమె కుక్కుడు భవత్పురికన్ననటంచు బల్కుము । జ్ఞననికిమ్మొక్కిబల్కు
మనెజానకియుం తనమస్కరించెనం । చనుమనె రాముజూచుచు కుశాగ్రపరి
స్రుతవారిధారయై ॥ వ ॥ వృద్ధుండును శోకపరిప్లుతుండును నగు రాజునూరడిం
పుమనుచు నాతోడ మరిమరిబల్కుచు నావపై నెక్కిరంత యేనును గంగాపర
కూలంబువారలెంతవట్టుకు జేరుదురంతవట్టును నిలిచి యధికంబగు దుఃఖంబున
మరలియిటకు జనుదెంచితి ననిన నమ్మాటలకు విలపించుచు కౌసల్యకు జ్క్రిరఘు
నకిట్లనియె ॥ మ ॥ ప్రియకాంతామణియైన కైకయిపయిం బ్రీతిం బ్రభుత్వంబునం ।
తయుతత్పుత్రునకిచ్చి జాలగను కాంతారంబులం జొప్పితెం । తయు మా రాము
నినాడు లేక పిడపడదై క్వనేడేమియు ట్రియు వాయుంబది జెప్పబోలు తగ బో
టింగూర్చెపికాయజుక్ ॥ క ॥ అనిపల్కనసితుతమున । నవలఘుదరికొర్పినట్లులని
దుఃఖమునం । జనపతిబల్కెనుజనునే । వనితాదుఃఖించువానివంచన సేయన్ ॥

—*దశరథుడు బ్రాహ్మణశాపప్రకారంబు కౌసల్యకు దెలుపుట-*—

వ ॥ ఇంక నాదు ప్రాణంబులు తక్కిమించు సంశయంబు లేదిందుకు పూ
ర్వవృత్తాంతం బొక్కటి యీసమయంబున స్మృతిగతంబయ్యె నెట్లనన తొ
ల్లి యౌవనసమయంబున చాపబాణధరుండనై వేటమీది వాసక్తిచేత నదుల
వెంట మహామృగంబుల సంచరింపుచు నొక్కయెడ నర్ధరాత్రంబున మునికు
మారుండు పిపాసాపీడితులగు జననీజనకులకు జలంబులు గోరి సరోవరంబు
నఘటంబు ముంచిన తచ్ఛబ్దంబు విని యేనుం గుసీరుద్రావెడునని కోలదీసి రా

త్రియామాటవి భ్రమిత కౌశలంబున నడిచితింత ॥ క ॥ అకటా గూలితి నిటమా । మకు
జననీజనకులెంతేని దిగులుపడెదరో । యొకరికి కీడొనరింపని । యకుటిలున కిట్టి
మరణము జముడు లిఖించెనే ॥ వ ॥ అనుచు మనుజు నెలుంగు చెవిం బడిన భీతుండ
నై యెల్లన నతని ప్రాంతంబునకుం జని దశరథుండ నెరుంగమి నేసితి స్వామీ ర
క్షింపు మనుచు చల్లని మాటల నడుగులం బడిన నమ్ముని పుత్రుండును ॥
సీ ॥ ధరణీశ భయము నొందకు బ్రహ్మహత్య నిన్నంటదు వైశ్యసంయమిని నా
కు । నెపురులు చూచుచునుండెదరు మాతాపితరంద్రులు లాకట దప్పికి నలసి వేగ
బోయి వారికి జలంబొసగుము లేకున్న నాతండ్రి భస్మంబొనర్చు నిన్ను । కోపంబు
బుట్టిన జేపట్టు జలమిచ్చి వారికి మ్రొక్కి యాతీరున బల్కు । పెరుకు బాణంబు
ప్రాణముల్ విడుతు వేగ । నసిన దేహంబువలన సాయకము పెరికి । జలఘట
ము గొంచు నా దంపతులు వసించు యటజమునకేగ సుతుడు రాకుండుటకును ॥
వ ॥ మిక్కిలి విచారంబున ॥ గీ ॥ ఎంత తడవయ్యె మన సుతుండేగి రాని । కార
ణంబేమి వేరొక్క గతియులేని । వృద్ధులను మంధదృశులను విడుచునన గ । వల
దు భక్తుండు వాడేమి యనటబడెనో ॥ వ ॥ ఇట్లు తెరువు చూచుచు యేను జను
దెంచు చప్పుడాలించి తనయుండనుకొని నందనా యింత తడవు చేసిన మాకు ది
క్కెవ్వది జలములు తెమ్ము ద్రావెద మనిన నేనును వెల్లన జని వారి పాదంబు
లకు మ్రొక్కి వినయాన్వితుండనై ॥ సీ ॥ తనయుడ గాన యోధ్యకు నాయకు
డ పక్తిరథుడ వేటాడగ రాత్రియందు । జలముల చేరు నని వీచిత జ్జలగత ధ్వని
విని శబ్దభేది శరము నా । నంబకంబేసిన మహాహతోస్మి యటంచు మనుజా భంగి మొ
రంగవిభాగమున । బరచి నాచ్చుట జడల్ విరియంగ బడిపడియున్న మీసుతు
గాంచి వచ్చిన గావు । మెరుగమి నొనర్చితి నటంచు చరణయుగము । పట్టుకొని
ననుకరుణమీ పట్టి నన్ను । వెంపదనుచు బ్రహ్మహత్యనిజ బారయుదనుచు । జ
లము గొని చనుమని యెమి సముఖమున తు ॥ వ ॥ ఇట్లు శీఘ్రంబ మజ్జననీజనకుల
కు జలంబులొసంగి నమస్కరించి వేడుకొనుమనిన మునిహింసకుండ నయి దెం
చితి శరణాగతుండ నగుట మీరు దయాళులు రక్షింపవలయు ననిన వారును బెగ్గ
లియు నేకవిధంబుల విలపింపుచు నన్నుం గనుంగొని యిక్కుమారు సమీపంబున
కుం గొనిపొమ్మనిన యేనునట్లు సేయ నావృద్ధదంపతులు తమకుమారు దేహంబు
స్పృశియించి బహువిధంబుల విలపింపుచు ॥ క ॥ ఓ తనయ మమ్ము వృద్ధుల ।
నీతెరగున విడువదగునె మే తెంతుమునీ । ఖాతిప్రమేయుని చితిసం । జాతంబొ
నరింప్రమనిరి సత్యా నాతో ॥ ఉ ॥ ఏంటు నే యునంతి జగదీశ నలంపుచు

నాకమందిరా । సూనునితోడనగ్నిఁబడి సౌఖ్యముసౌఖ్యుఁడు వేళసీకనిట్లొనుత
నూజదుఃఖముననంతము నొందెదనంచుఁ బల్కెను । వ్యాసతటస్థ మయోధ్య
దెమారక వేళయువారితంబుగన్ ॥ వ॥ అనుచు దశరథుండధికశోకంబున ॥
సీ॥ ఓరామ గుణధామ యోలక్ష్మణకుమార యోజానకీ మీయునికి లే
మి । కైకయీభవమృత్యుకంఠంబు పాలైతినని పల్కి దశరథావనీవిభుండు ।
ప్రాణముల్ విడివిష్ణుపదమొందెనప్పుడే హాహాకారమంబునఁ జటరాజ । స
తులును మరియు కౌసల్యాసుమిత్రలు భువినురస్తాడనపూర్వకముగ । రోదన
ము చేసిరంతసూర్యోదయాన । నరమునవసిష్ఠముని మంత్రి సహితుఁడగుచు ।
వచ్చిదశరథుతనువు పవిత్రంబు తైల । భరితము కద్రోణమునను నుంచి భటులబిలచి ॥
వ॥ మీరలాశ్వికులై యుధాజిన్నగరంబునకుంజని యచ్చట శత్రుఘ్న సహి
తుండై శ్రీమంతుండగు భరతుండున్నవాడమ్మహాత్ముతోడ జననీజనకులంగ
నుంగొననయోధ్యకు రావలయునని యేనుబల్కితిననుచు నెరుకసేయుండనిన
వారును సత్వరంబునంజని భరతమాతులుండగు యుధాజిత్తునకుం బ్రణమిల్లి
శత్రుఘ్నసహితుండై భరతుండు దడయక నయోధ్యానగరంబునకు రావల
యునని వసిష్ఠమునీంద్రుండాజ్ఞయొసంగెననిన నమ్మాటలువిని భరతుండుభ
యవిహ్వలుండై శత్రుఘ్నుం దోడ్కొని యాభటులతోడ వెడలె ॥

—॥ భరతుండు కేకయపురంబు వెడలి యయోధ్యకు వచ్చుట. ॥—

గీ॥ రామునకునాలేక రాజునకో దుఃఖ । మొకటి యచటఁ గల్గనోపునను చు ।
మాగణమందు ఖిన్నమానసుఁడై వచ్చి । విరహితోత్సవంపుఁ బురముఁ గనియె ॥ వ॥
ఇట్లు జనసంభ్రమవర్జితంబును భ్రష్టలక్ష్మీయునగు సాకేతపురంబుఁ గాంచి
చింతాపరుండై రామలక్ష్మణవిరహితంబగు నాపురికోటలోనికిఁజని యొక్క
రాజసదనంబుఁ జొచ్చి యందు నొంటిగాఁగూర్చున్నకైకేయింగనుంగొని మా
తృభక్తితత్పరుండై యాపెచరణంబులకు శిరంబుదగులనమస్కరించి సన్నద్దే
పియు ప్రేమసంభ్రమంబులతోడ తనయుంగ్రుచ్చి యెత్తియాలింగనంబొన
ర్చితొడలమీఁదనిడుకొని శిరంబుమూర్కొనుచు ॥ గీ ॥ తనయ యుకుశలులుగుచు
దనరెదరే నాదు । తల్లిదండ్రులపుడు దైవగతిని । కుశలివగుచు వచ్చి గూర్చున్న
నినుగంటి । ననిన దూయ మానమైన మతిని ॥ భరతుఁ డిట్లనియె ॥ మ ॥ జనని
యొంటిగనుంచు టేమి రఘువంశ శ్రేష్ఠుఁడెందుండెని । న్నశితంబుగన్ విడిని
ల్వడౌ క్కడను నేఁడెబ్బంగికిందుఃఖనంగన్ । ఘనమౌభీతియుబుట్టనన్న భరతుం

గల్యాణచింతారతుఁడు । మునిసంభావితసత్యమార్గనిరతుఁ డుంజితనూరా
ర్చుచుఁ గైకయిట్లనియె ॥ సీ ॥ హాయ మేదయాగాదులాచరించినవాక్శుద్ధ
ర్మశీలురు నేపథంబు గాంతు । శాపథంబం డెమీయయ్యాయన్నను శోకమున
వ్రాలితేఁ యోజనకరాము । చకున్నైన జననికైనను యొప్పగింపక వృజినా
ర్ణవంబానపతితే యెు.దు । బోయితవనిసిగముడి వీడసిలబడనిజనందనునిగాం
చి నేత్రజలము । దుడిచిగూర్చుండబెట్టి సికడకునకల । మేనుసమకూర్చితి
నాకింత యెఱుగకేల । దుఃఖమొందెదవనతల్లితోడభరతు । డని యెుమ్మతి వేళతం
డ్రి యేమనియెననుచు ॥ వ ॥ ఇట్లు తెగింభయంబులేక కైకయిట్లనియె ॥ క ॥
నందనశిజనకుఁడురఘు । నందనులక్ష్మణులజనకనందననుమునం । బందుదలంచి
విచారిముసందిసుకేంద్రాలయమునకు మగనినించెఁ ॥ వ ॥ అనినజననీరా
మచంద్రుండుసన్నిధిలేకుండుట లేమిలక్ష్మణుడు సీతయునప్పుడెచ్చటికేగిర
నుచు దగనిదుఃఖంబున నడిగిన కైకమరలనిట్లనియె ॥ సీ ॥ యౌవరాజ్యంబునీ
యన్న రామునకియ్యసంభ్రమం బొనరించు సమయమందు । నడ్డమై యేవి
ఘ్నమాచరించితి నీకు రాజ్యంబు సమకూర్పరాజుమున్ను । విరమునైనాకి
చ్చెవరయుగంబపి రెండు వలయునప్పు డౌసంగవలయునంటి । సమ్మతించె నె
నందుసకలరాజ్యంబునీకిచ్చుటయొకటి సీతేనవడవి । యందు మునివృత్తినుం
డగవనుపుటొకటి । యనినసత్యవరుండు రాజగుటనీకు । రాజ్యమొసగెను
కానకు రామచంద్రుడు । తండ్రిమాటకు దాటక దాశరథియు ॥ క ॥ వనమునకుజ
నియెమునినైయె । ఘనపాతివ్రత్యధర్మగరిమెజనకజయుం । దనయుఁడు వెడలె సౌమి
త్రియు । సనయన్నకు సేవసలుప తానుం జని యెన్ ॥ గీ ॥ వనమునకుజన్నంగవా
రలవలపోసి । రామ రామ రామ రామ యనుచు । వగచివగచి మేనువదలి
నీతండ్రి వా । నాకమిం చెదివికేయనినవప్పుడు ॥ వ ॥ వజ్రాహతంబగు మ
హీజంబువడందంబున నిస్సంజ్ఞయై నేలంబడినదుఃఖితయై కైకయరాజనందన
మరలనిట్లనియె ॥ సీ ॥ ఇలనీవు పాలింపగలుగంగదుఃఖింపసమయమానందనసై
ప్పుమసిన । డహాయించుగతితనతల్లినిఁ నియోనిభాషింపకుండు నీపాపగర్భ ।
మందుబుట్టుట చేతనధికపాపాత్ముండనైతి కుంభీపాకమందగలవు । భర్త్రి
ఘాతిసవైనపాపాత్మ వేమనుగరళంబుచ్చెన్నైనఖడ్గధార । నైనశమనాలయం
బునకరుగువాడ । ననుచువోనాడికౌసల్యనరయుజనిన । నాపెయేలుగాత్రి
యెుప్పితదంఘ్రియుగము । మీదభరతుండుపడిచేసెరోదనంబు ॥ వ ॥ అప్పు
డుసాధ్వియు యశస్వినియునగు నారామజనయిత్రిభరతుంగౌగిటం జేర్చిడ

స్విన్నమేనుచు వాడినవదనంబునువడంకనశ్రుజలంబులునించుచునిట్లనియె ॥ గీ॥ తనయదూరంబునకునీవుజనిననింత । యుద్వేగమిం జెప్పిశంబంతయానె। వలననే యెరింగితివివేకిబలుకనేల । దరగదెన్నటికిదుఃఖభరము నాకు॥ వ॥ ననుదుఃఖార్ణవమందు దోచిజడలున్నారచ్ఛరీరంబునం । దునతావాశిచికా యుగాలాకులను వృద్ధుండౌచుసౌమిత్రియుం । జనకత్మేశ్వరిపుత్రితోడనుగరా జశ్రేష్ఠుడరణ్యమార్గంబు । నకుంగేతువురాముచంద్రుండరిగెంబోరానిశైలా ళికల్॥ గీ॥ అనుచుదూర్వాదళశ్యామునఘుని రాము । రాముమదిలోనదల చియోరామగుణ। ధామనాయందుదయచేసితెనయుడనగ । బడగినాడ పుత్రత్వరాపరుడవయ్యు॥ క॥ వినునను దుఃఖమువిడి । పోనేరదుర్విధినిదాట బోలదెవరికిన్ । హానందనయసభూస్థలి। పైంబడనడుగునో తిభరతుండ పుడుక్॥ సీ॥ జననినావచనంబసంశయంబుగనమ్ము శ్రీరాముపట్టాభిషేకవేళ। కైకయిసేయువిఘ్నంబెఱింగిననట్లుసేయంగబనిచినజెందునన్ను। బ్రహ్మహ త్యాదిలోద్భవమహాఘంబునుభార్యాయుతంబుగబ్రహ్మపత్రు । డగువసిష్ఠు నికంఠమసిధారదెగవేయు పాతకంబునటంచు భరతుడేడ్వ । దొడగిననపు త్రదుఃఖమెందుదుయుకల్మషుండవసిపల్కెనట వసిష్ఠుండుభరతు । డరుగు దెంచుటవినిమంత్రివరులగొనుచు । వచ్చిభరతునిశోకవిహ్వలునిగాంచి॥ వ॥ సాదరంబుగనిట్లనియె ॥ చ॥ కనుగొనపెద్దయైహాకసుఖంబులదృప్తిపహిం చెజ్ఞానియై। దనరెమరంగమేధములదక్షిణలన్ ధరణీసురావళిన్ । దని పెదనూజగాహారినితాగనైనంతమునన్ సుధమణానుం । దనఘసురేంద్రుతో నిలచె నట్టిమహాత్మునకేలచింతిలన్ ॥ వ ॥ మరియునశోచ్యంబును మో క్షసాధంబునునగు తెఱంగునకేల యీరక వగచెదవాత్మనిత్యుండు నవ్య యుండునునిర్మలుండునుజన్మనాశనవిర్జితుండును నిర్వికారుండును నిరాకా రుండునునిష్క్రియుండునునిరంజనుండుననంబరగుశరీరంబట్టి లేనిజడంబు నస్వంతాపవిత్రంబును వినశ్వరంబునగుగావునవిచారింపశోకంబున కవకా శంబుగనుపడదు కొందరుజనకుండైననందనుండైనతెమవారు మృత్యువశుం డయ్యెనేనిమూఢులగువారలు స్వాత్మతాడనపూర్వకంబుగ దుఃఖింపుదురది బల్కనేలనిట్లగుటనిస్సారంబని సంసారంబున వియోగబుద్ధిగలుగుట వైరా గ్యహేతువునుశాంతిసౌఖ్యంబునుంగల్గజేయునదియకాదు॥ గీ॥ జన్మవంతు డైనజనునకుమృత్యువు। దంటయగుచువెంటనంటియుండు । గానజననమం దువానికిదప్పదు। మృత్యువరుగవంశమేదనిశ॥ మరియును॥ చ॥ జనములకుం

బు రాక్షసవంశంబునం సంభవనాశముల్ దలిర్చ్యనుగుణాపంతులిట్లెరిగిశోక
మునేక్రియ గాంతురెవ్వరైః । సమువృంబూరదు వెళియొక నాడనిబల్కెబో
నివాయువే । దినమునవోసరించుటలుదివ్యము రాహరిమాయలన్నియున్ ॥ వ॥
ఇదియొకాదు బ్రహ్మాండంబులుకోట్ల సంఖ్యలునష్టంబులయ్యెననేకంబులగుసృ
ష్టులుగడచె సాగరంబులనేకంబులింకిపోయెనె నవియాతీతునకుగుచుండ గదలె
డుతాపరదేశునంటిన జలబిందువువలెన్ నిమిషభంగురంబులగు దేహం
బులంబల్కనేల వెండియు॥ ఉ ॥ జీర్ణంబగుటంబువిడినవచేలము దాల్చినభంగి
దేహియుం । జీర్ణశరీరమున్విడిచిచేకొనునూతనదేహమాత్మసం । పూ
ర్ణుండుపోవిపృద్ధులనుబొందడుపుట్టుచుచావదిట్టిసన్నీ । ఇయ్యవాక్యముల్
మదిదలిర్చి యొప్పు ముతంత్రికింగ్రిగల్ ॥ వ ॥ మరియు షడ్భావవిరహితుం
డునగుతుండును పరాస్త్రితుండును సత్యజ్ఞానవిగ్రహుండును నానందరూపుం
డును బుద్ధ్యాదులకుసాక్షియు లేపవర్జితుండును ముఖ్యుండునద్వితీయుం
డును సదాస్థితుండును పరమాత్మయునగునాత్మనివ్విధంబున నెఱింగి తైలద్రో
ణిపలనిడితండ్రి దేహంబు వెడలించి పచివయుక్తుండవై వేమునుంగూడ యథా
న్యాయంబుగ కృత్యంబుసేయుమనిసద్యోక్తము పలుకులవలనన జ్ఞానజం
బగు శోకంబువిడిచి భరతుండువసిష్టోక్త ప్రకారంబున మంత్రిసచివపరివా

—* భరతుండు దశరథునకగ్నిసంస్కారాదిక్రియలు జేయుట -*—

రుండై॥ గీ॥ తైలమునగల్గుదశరథతనువు దిగిచి । యాహితాగ్నికియొనరించునట్లు
ట్లుదహన । కర్మములొనర్చెపదియునొక్కటియునైన । దినమునను విప్రతతికి
భోజనములొసగి॥ చ॥ మరి యాధనంబులున్ మణులు మాత్రికరముల్ వివిధాగ్రహా
రముల్ నరవరుడిట్టి భూసురజనంబులకిచ్చి సమస్తలోకవి । స్ఫురదురుకీర్తిజా
భానుకులపుంగవు రామభరేశుడివ్యసుం । దరతరుణాక్షు తేజుభవతాగణు
దల్చుచునుండెనెమ్మదిన్ । ఇట్లుదలంచుచు ॥ ఉ ॥ ఘోరవనంబు చేరిరఘు
కోవిదుడాత్మ సతీసమేతుడై । యూరకనైకజూడమది యొప్పదు గాల్చిన
యట్టులుండిన । తారఘురాధలక్ష్మణులదర్పనమేనొనరించిరాజ్యము । ట్లూర
కతీ చియాంకమకుపోదధిచంద్రము వాశ్రయించెదన్ ॥ గీ ॥ అనుచువంబిక
నోడకళ్యాణధారు । జీదరేష్వానుడరుపెరనిగూఢికైక । యూసుతుడునిట్టె
ననుచుదానిట్లుబల్కె । నరలనూహించెనవ్వలితెరంగుదెలుప ॥ వ ॥ అంతవసి
ష్టసముని పసుజుమంత్రులు పౌరులుంగూడదైవసభా సన్నిభంబగుసభా

భవనంబునకరుగుదెంచి భద్రాసనచతుర్ముఖుండు నుంబోలెగూర్చుండి భర
తుఁరప్పించితమ్మునితోఁడగూర్చుండ నియోగించి దేశకాలోచితంబుగాగనిట్లు
నియెరఘుకులనంద నామీదనింద్రియానతివలన నీకునిచ్చుమురాజ్యాభిషేకం
బానర్చెదము నీకోరకుకైకచేత రాజ్యంబుయాచితంబయ్యెపూర్వప్రతిజ్ఞన
లంచిసత్యసంధుండు గావునదశరథుండుగరుణించె నట్లగుటమహామునులువ
చ్చియున్నవారు దడయకవిధ్యుక్తమంత్రంబుల నభిషిక్తుండవుగమ్మెమ్మనిన
భరతుండిట్లనియె॥ చ॥ మునివరరాజ్యమేలరఘుముఖ్యుడఖండధరాతలేంద్రు
డా।ఘునభుజుపాదభక్తుడనుగన్గొనసేగెదమెల్లరేవ్రుకై । కనొకతెపైడిద్రుంప
గలగానిగనుంగొనకుండుతల్లిజం । పినబలుపాంతవీడనుచువీడునురాముడునూ
ర్మిలేకుడుక్॥ ఉ॥ కావునదండకాటవికికాల్నడతోఁడుతనెన్నిభంగులం। బోవగ
బోలునెల్లిరఘుపుంగవుడెట్లువనంబుచేరెనే । నావిధివల్కలాంబరములాజడ
లాఫలమూలభక్షణం । బావటువృత్తిదాల్చె దదయామతినాతడుమర్లునంత
కుక్॥ వ॥ మీరలుజనుదెంచెదరో రాకయుండెదరో బల్కుండని ననందరును
తన్నిశ్చయంబునకుసాధుసాధువనుచుభరతుంబ్రశంసించిరంత॥

సీ॥ మార్తాండుడుదయింపమదగజాశ్వభటాదిసైనికావళులు దోడ్తో
నడువ। కౌసల్యమొదలుగగలరాజసతులువసిష్ఠాదివిప్రులుచేరిరాగ । వె
డలిజాహ్నవిపొంతవిడిసిరంతగుహుండు దెలసిశంకాన్వితకలితుడగుచు । బ
లుసైన్యములుగాంచిభరతుండుజనుదెంచె విదితాత్ముడగురామ విభునకేమి
పాపమొనరించునో జనిభానమెరిగి । మంచివాడైన గంగదాటించువాడ
గాకయుండినపడవలుగట్టబనిచి। యనిపెదనయోధ్యకని బంధుజనులబిలిచి॥
వ॥ మీరలాయుద్ధంబులుబూనియేనుమరలివచ్చునంతకుసన్నద్ధులరై యుండుం
డనుచుతానుశరశరాసనకర వాలమ్ములుపూనికొందరు జ్ఞాతిజనంబులుదోడ
రాగబహువిధంబులగువుపాయనంబులు గొనివెడలిశత్రుఘ్న పరిచోదితసే
నాసమీపంబునకువచ్చి ॥ చ ॥ కనియెగుహుండునీలఘనకాయుజటాజినధా
రుశత్రునూ । దనయుతువీతరామపదదర్శనదుఃఖఃపీడితాత్ము,పా।వనునుప
విష్టధీసచివర్గసమన్వితు రామనామకీ । ర్తనపరభాషణుం నపరరాఘవునా
భరతుందయారతుక్ ॥ వ ॥ ఇట్లుగాంచిముందరకానుకలిడియేను గుహుండ
ననినమస్కరించినకైకేయీసుతుండును ॥ గీ ॥ అతిరయమునదిగిచియాలిం
గనమొనర్చి । సేమమడిగితమ్ముడామహాత్ము । డైనరాముగంటివాలింగన
మొనర్చెనతడుసాంశ్రునయనుడగుచునిన్న॥ కావున ॥ ఉ ॥ ధన్యుడవయ్య

నీవుగుణధాముని రామునిలక్ష్మణావనీ । కన్యలతోడనియ్యెడలగంటివిమైథిలి
గూడియాజగ । న్మాన్యుడునిద్రజెందినవనిస్థలమెయ్యదిజూపవయ్యనా । దై
న్యముబాపవయ్యయికతాళగజాలనిషాదవల్లభా॥ వ॥నీవురామచంద్రునియ
డభక్తిగలుగువాడవగుట భాగ్యవంతుండవునుముఖ్యప్రియుండవునయితివను
చుకన్నీరు కాలువలుగాగమాటిమాటికిరామచంద్రుసంస్మరింపుచున్నకౌసలే
యుండురాత్రివేళ శయనించినవనప్రదేశమునకు గుహునితోడంజనియందియ
యనుచుగనుపరచినలక్ష్మణుండుమున్నుబరచినదర్భలతోడ నతనుజనకనందన
యాభరణంబులంగలుగుకనకబిందు రేఖలనుసమలంకృతంబగు నారామశ
యన ప్రదేశంబుగాంచిదుఃఖ సంతప్తహృదయుండై పరివేదనంబు జెందుచు॥
సీ॥ అక్కటామిథిలేశుమకుటవకూతురెంతయునుకుమారిసీతావధూటి।ప్రా
సాదంబునరత్నపర్యంకమున కోమలాస్తరణంబునందతిశుభమున। పవ్వళిం
చును రామభద్రునిగూడి యాపతిభక్తినిరతయీపట్లకరిన । దర్భశయ్యలనే
విపంబునబండెనో దుఃఖింపుచుమదినియ్యదోషమునను । రామవిభుగూడికే
కయరాజసుతకు।పాపరాశినియేడనూభవుడనైతి । గాల్పనేనన్నునన్నుంచి
గలిగెనాప।రాత్ముడగురామవిభునకియ్యెడవినుంట ॥ గీ ॥ అయ్యయోలక్ష్మ
ణుండుమహాత్ముడతని । జన్మసఫలంబు శ్రీరామచంద్రుతోడ ! నేమకహ్మా
ష్టుడైయుండునెట్టిబాము। లడ్డమైననుగిరులైననడవులైన ॥ గీ ॥ ఏనుశ్రీరా
మదాసదాసానదాస । కింకరుడనైతినేని నిశ్శంకనాదు । జన్మసాఫల్యమి
గుగాకజానకీశు।డెచటనుండును తమ్ముడయెరుగబలుకు॥ వ ॥ అమ్మహా
త్ముంగోడితేరనతిరయమ్మునసరిగెదననిన గుహుండునుపరిశుద్ధమానసుండని
యెరింగిస్నేహంబుగభరతునకిట్లనియె॥క॥సరసిజలోచనుడగురఘువరు । వరు
నియెడక్ భూమితనయవలనసుమిత్రా । వరపుత్రునందునిటువలె । బరగు
నీభక్తినిన్నుబల్కగనసునే॥గాననీవధన్యుండవనుచు ॥ చ ॥ భరతన్నపాల
రాఘవన్నపాలుడు దేవనదీవిదూరమం । దెరువ్వగచిత్రకూటకుధరేంద్రసమీ
పమునందుసంయ్యామి । శ్వరవిమలాశ్రమస్థలినిసర్వసుఖావహుడై వసించె
సో।దరతపుణ్యపమేతముగతిప్ప్రభుగానగబోదమిత్తరిక్॥ వ ॥ వేగంబగం
గదాటవలయుననుచునేనూరు నావలుదెప్పించి సైన్యంబులనెల్లపరకూలం
బునదించియొక్కరాజనావగొనివచ్చియందు భరతశత్రుఘ్నులను రామజన
యిత్రీనిసహితము కైకేయినిమరియు గలుగురాజకాంతలను సమారోహణం
బు నేయించితానయమ్మహానది దాటించెనంతసత్వరంబుగ భరద్వాజాశ్ర

మంబుజేరిరప్పుడు భరతుండువిస్తారంబగు సైన్యంబుదూరంబుననిల్పి తమ్ము
నితోడనయ్యాశ్రమంబులోనికింజని ॥ క ॥ భ్రాజిష్ణుభితేజుభ్భర । ద్వాజస
మాసీనుమానివల్లభుఁగనిపం। కేజప్రియరాజాన్వయ । రాజన్యులుమ్రొక్కి-
రద్రిరాజతనూజా॥ క॥ కనుగొనిమునిదశరథసుతు । లనిముదమునబూజజే
సియతివేషముదా । ల్చినభరతునిగనివిస్మయు। మునియిట్లనిపల్కెనప్పుడుభూ
ధరతనయా॥ క॥ మనమలరగభూపాలన । మొనరింపకజడలునారలూనిబూ
నితపో। ధనసేవితవనభూముల । కనుగమనముజేసితేటికాయాసమునన్ ॥ వ॥
అనినభరద్వాజువచనంబులువిని సాశ్రులోచనుండైభరతుండిట్లనియె॥ సీ॥ భ
గవంతుడవుసర్వభావస్థితంబులు దెలియుదువైననన్బలుకుమనుట। నాయం
దుకరుణగాననమ్మేదరాము రాజ్యవిఘాతమందుదుశ్చరితమైన । కైకేయిచే
యువిఘ్నంబునువనగమనాదికంబెరుగమీయంఘ్రియుగము । లానయుంచు
నుదీనమానసుడైమౌని పదములుముట్టిమీమదినెయుంగు। డేనుపరిశుద్ధబుద్ధినో
గానొనాకు । రాజ్యమందేమిసుఖము శ్రీరామపాద । కింకరుడవల్లభుడు
జానకీవిభుడు । సందియములేదునమ్ముడీసమయమందు ॥ మ ॥ జనిరామాం
ఘ్రియుగంబుబట్టుకొనియీసంభారముల్ జూపిర । మ్మనిసన్మానివసిష్ఠజాన
పదపౌరామాత్యవర్గంబుచే । వనజాతేక్షణునారమారమణుసర్వస్వామిగా
వించిదో । డ్కొనిసాకేతపురంబుగూర్తుసిదెజూడుండేనుభృత్యక్రియన్ ॥ గీ॥
అనినమునియుభరతునాలింగనమొనర్చి । పొగడివిస్మయంబు బొందిమించు
ముదముతోడశిరముమూర్కొనితనదువి । జ్ఞానదృష్టికార్యసరణిదెలపి॥ సీ॥
చింతనొందకుమయ్య శ్రీరామునందు సుమిత్రాతనయునందు మిగులభక్తి
గలవాడ వీవునే దెలియుదునీకునీసేనలకునువిందుసేయనిశ్చ । యించెదగా
ననీవివేళనిచ్చటసుఖలీలనిలచియుచ్చోటువెడలి । రేపుశ్రీరామసమీపంబునకు
బోవజనునన్నభరతుడిట్లనిమౌని । తిలకమీరానతిచ్చినపలుకులెస్స। య
నినమునియునుజలములనంటిహోమ । భవనమందున్నకామధేనువనుజీరి । వ
లయువస్తువులను విందుసలుపుమనిన॥

వ॥ భరద్వాజుశాసనంబుననక్కామవర్షిణియు యథేష్టంబుగమనోరథప
దార్థంబులువర్షించిసేనలవారినెల్ల దృప్తులంజేసె యోగివల్లభుండగు భర
ద్వాజుండునుముందరవిధిదృష్టకర్మంబుల వసిష్ఠుంబూజించిసానుజుండగుకై
కేయీనందను సంతృప్తుంజేసెనద్దాశరథి యుస్వర్గతుల్యంబగు నయ్యాశ్ర
మంబుననొక్కదినంబుగడపి పురోహితుసమ్మంతుసుందానును భరద్వాజాన

భివాదనంబు చేసి యనుజ్ఞ వడసి రామసన్నిధికిం జనుచు చిత్రకూట నగంబు
గాంచి మార్గంబున సైనికులనునిచి రామసందర్శనాకాంక్షియై పరమతపస్వి
తుండగు భరతుండును ॥ మ ॥ అనుజుండుం గుహుండుం సుమంత్రుడును దోడై
రాగ శ్రీరామచం। ద్రనివాసంజేరుగంగ లేక నెదురౌత త్రొ। వ్వింత సంచారస।
న్మునులగ్ రామవిభుండుల తృణధరా పుత్రీయుతుండై వసిం। చునుదా నెచ్చ
టవాకు బల్కుదగునంచుగ్ బోవ వారందరుగ్॥ వ ॥ ముందర చిత్రకూటంబు
నకు పశ్చిమంబును మందాకినీయుత్తరతటంబునగు వివిక్తస్థలంబు రమ్యకానన
సమండితంబై సఫలంబులగు మూత పనస కదళీ షండంబులం గలిగి చన్పక కోవిదా
రవకుళాభిరామంబై శ్రీరామ సదనంబలరుచుండ దెసయునిన వార్గంబు నొందియు
సజమంత్రియుతుండై చనిచని ॥ ఉ ॥ మార్గమునందునుండి భరతుండు గనుం
గొనె రామచంద్రసం। చారము పుణ్యసీమము ప్రశాంతయు మిప్రవరాభిరామ
ముం। భూరుహశీవితార్కకులపుంగవ వల్కల చేలము ల్గదురా। చారవిమో
హముగ్ విగతసత్వసమూహము రామగేహముగ్॥ క॥ యీ తెరగున భూతే
కుడు। సీతాపతికథలు బల్కె శిఖరివరతనూ। జాతకు ఘనకౌతుకమున
భూతలదుర్వాతహరణజాత ప్రేమగ్॥ అంత భరతుండు ॥ శా ॥ సీతా
రామపదాంకితస్థలము సుశ్రేయస్కరంబుగ్ సుపి। ఖ్యాతంబుం గనియందు
చక్రధర వజ్రాంభోజ రేఖాదులు। ద్యోతంబైన శుభావహంబనుచు తద్ధూళి
వ్రజంబాశర। వ్రాలాలభ్యము తానుసోదరుడు మూర్ధన్యంబందు వేతాల్చి
చుగ్॥ గీ॥ వింతధన్యుడనైతి నేవిభుపదాబ్జ। రజము బ్రహ్మాదులును శ్రుతి
వ్రజము వెదకు। నట్టి శ్రీరామచంద్రుపాదారవింద। చిహ్నితంబైన పదము లీ
క్షింపగలిగె॥ వ ॥ అనుచు నద్భుత ప్రేమరసప్లుతాశయుండై విగాఢంబగు భావ
నచేత రాఘవుసంస్మరింపుచు నానందబాష్పంబులచేత నురోజాంతరంబుస్న
పితంబుగాగ మెల్లన శ్రీరామసన్నిధానంబు నొందియచ్చట॥

—* భరతుండు చిత్రకూటంబుననున్న శ్రీరామునిగనుంగొనుట- *—

శా॥ కైకేయీతనయుండు గాంచె తరుణార్కస్ఫార తేజుగ్ సుమి। త్రా
గ్రస్యానుత సేవితాంఘ్రికమలుగ్ రాజీవపత్రాక్షుడు। ర్వ్యాకారున్నవవ
ల్కలాంబరు ప్రసన్నాస్యుగ్ బ్రిశాంతుగ్ జటా। నీకాంచన్మకుటుగ్ సమాస్థి
తుజ లానిన్వ్రతుగ్ రాఘవుగ్॥ వ ॥ ఇట్లు వీరాసనాసీనుండగు నా సీతాపతిం
గనుంగొని మిగుల సంతోషంబున జనుదెంచి సత్వరంబున ప్రణామపూర్వకం

బుగాపురోభాగంబునంబడి హర్షంబున నద్దేవుచరణకమలంబులుబట్టుకొని
లేవకయున్నరామచంద్రుండును ॥ క ॥ తనదీర్ఘకరంబులనా । ఘనభుజులే
వంగదిగిచిగాఢతరాలిం । గనమొసరించినిజాంకం । బునసిడుకొని నేత్రసలి
లముందుడిచిదయన్ ॥ వ ॥ మరలమరలమేనునివురుచుండెనంతదశరథుభార్యా
జనంబులెల్లనుపిపాసాతురలయియుండి జలంబులంగాంచి వడివడివచ్చుధేను
గణంబులచందంబునంబరతెంచిన సీతాపతియు ముందరజనయిత్రింగనుంగొ
నివేగంబులేచి పాదంబులకు నమస్కరించిన నక్కౌసల్యయు సాశ్రునేత్ర
యైనిజకుమారుంగౌగలించుకొని దుఃఖించెతక్కిన జననీజనంబులకును వంద
నంబులుచేసి సమాగతుండగు వసిష్ఠుంగాంచిసాష్టాంగ ప్రణామంబుగావిం
చి మరలమరల ధన్యుండ నయితిననుచునందర యథార్హంబుగఁగూర్చుండని
యోగించి తల్లులు విలపించెదరేల మజ్జనకుండు కుశలియైయున్న వాఁడేయ
నినసౌరాన్వయపయఃపారావారతారావిభుండగు సీతావిభుంగనుంగొని
యనఘుండును సర్వజ్ఞుండునునగు వశిష్ఠమునిపుంగవుండిట్లనియె॥

—*వసిష్ఠుండు శ్రీరాములకు దశరథుమరణంబెరిగించుట*—

గీ ॥ మింముబాసిన చింతచే మేదినీశు । డడలియో రామ రామయోయవని
తనయ । హోయిలక్ష్మణయనుచు ప్రాణోత్క్రమణము । చేసెననిపల్క
గాప్తభూమీశుడపుడు॥ కర్ణశూలసదృశంబులగునప్పలుకులువిని ॥ ఉ ॥ హా
యనినేలవ్రాలి జనకాసుగుణాకర మమ్ము వీడినీ। వేయుడ కేగినాడవిభు డె
వ్వఁడుబ్రోచెమవాడువీడుటన్ । నాయమెయేముభూస్థలిననాథలమయితిమ
టంచుకన్నులం । దోయకణంబులొల్కగుణతో యధిరాముడెలుంగురాల్ప
డన్॥ వ ॥ విలపించెసీతాలక్ష్మణులునుభూమింబడి చాలదుఃఖించిరివసిష్ఠుం
డును శాంతవచనంబులవారలదుఃఖంబుశమియింపంజేసె నప్పుడందరుమం
దాకినికింజని జలంబులమునింగి విగతకల్మషులయి రాజునకనతి కాంక్షచేత
జలంబులొసంగిరి రామచంద్రుండులక్ష్మణుతోడ (వయోయదన్నాఃపిత
రస్తదన్నాత్) అనుస్మృతిచోదితంబుగైకొని తేనెతోడంగల్పిన గారపిండి
వలనపిండంబులిడిదుఃఖాశ్రుపూర్ణనయనుండయిస్నానంబు చేసినంబున
నరుగుదెంచెతక్కినవారలెల్ల సుచిరంబుగవిలపించుచునిటంగ్రుంకి రామాశ్ర
మంబునకుమరలిరి నాటిదినంబందరు నుపవాసంబుచేసి మరునాడు మందా
కినీజలంబుల కృతస్నానులయి పర్ణశాలకుజనుదెంచి యెల్లవారునుంగూ

ర్చున్నయెడ భరతుండు కేలు మోడ్చి రామవిభునకిట్లనియె ॥ సీ ॥ అభిషేకమందిమహాభాగ శ్రీరామ రామపితృ వ్యహారాజ్య మేలు । మగ్రజుండవు తంద్రియట్టివాడవు నాకు తుత్రిధర్మణంబు సకలరాజ్య । పాలనంబొనరించి బహుయజ్ఞములు చేసి వంశాభివృద్ధికై వరతనూభ । వులగాంచి రాజ్యమందుల వారలను నిల్పియటు తపోభూమికి నరుగవలయు । గానవనవాసమునకిది గడియగాదు । నన్నుమన్నింపు మాతల్లి మున్నొనర్చె । దుష్కృతంబు విసీదయతోడ మహివు । మనుచు సాష్టాంగమెరగి రామాంఘ్రియుగము॥ క॥ శిరమునిడుకొనిలేవక । భరతుడు సాగిలినజూచి భరతాగ్రజుఁడా । దరమునకరికరములనా । నురుదీర్ఘములైన బాహుయుగముల భరతుఁ ॥ వ ॥ నిజాంకతలంబునకుం జేర్చి స్నేహార్ద్రనయనుండై యిట్లనియె॥ ఉ॥ వత్సభవన్ముఖోదితమవశ్యము సేయగనొప్పగాసిభూ । భృత్సురవంద్యుడౌ జనకుడీవు మునిక్రియదొమ్మిదైదునా । వత్సరముల్ మహావననివాస మొనర్పుము పైనరమ్మురా । జ్యోత్స్నవయుక్తుడై భరతుడుండునసెఁ ఘనసత్యవాక్యుడై । ఇవిధ్వంబున॥ గీ॥ జనకు చేసికు సకలరాజ్యంబు నాకు । దండకారణ్యరాజ్యంబు దత్తమయ్యె । గానన ప్విభుశాసనంబూని మనకు । సేతకర్తవ్యమికనొక్క నీతివినుము॥ క॥ జనకునిపనుపొనరింపక । మననుజనినభంగిదిరుగు మనుజుడు నరకంబునబడును గాన దశరథ । జనపతిపనుపొనరసేయ జనుమనకిపుడున్॥ వ ॥ నీవు రాజ్యంబు శాసింపు మేనుదండకారణ్యంబు బాలించెదననిన కైకేయీనందనుండిట్లనియె ॥ గీ ॥ మాననీలోలుడును భ్రాంతమానసుండు । దెలియకనుబల్కిన వ్వాక్యములు గ్రహింప । జనునెయనినను జనకాత్మజాకళత్రు । డిట్టులనియెను భరతుతో నిందువదన ॥ వ ॥ జనకుండును స్త్రీజితుండును కామియు మూఢబుద్ధియునగుచు బల్కిన పల్కులుగా వినుము ॥ క ॥ మును గరుణనొసగెగావున । నను చితమాడంగ వెరచియనియెన సత్యం । బున నరకమునగు పెద్దలు । ఘనభీతింజెందుదురు జగంబున వత్సా ॥ వ ॥ ఇదియు కాదు చేయుదుననుచు బూనియేను పలికిన పలుకులు రఘుకులంబున జనించినవాడనై యెవ్విధంబున నసత్యంబులు జేయుదుననిన భరతుండిట్లనియె॥ క॥ యీనారచీర లీజెడ । లేనుధరించి పదునాలుగేడులు నిలుతున్ । గానల రాజ్యము జేయుచు । మానుగ నీవుండుమనిన మరల భరతుతోన్ ॥ రామచంద్రుండిట్లనియె॥ క ॥ నీ కొసగెన్ ధరణి విపినము । నాకొసగెను సత్యంబునను వదనినబల్ । శోకము నభరతుడనియెను । నాకట లక్ష్మణు భంగి నడవులవత్తున్॥ వ ॥ గావున్న

ప్రాయోపవేశంబున నాదు కళేబరంబు విడిచెద ననుచు బలికి భూతలం
బున దర్భలుబరచి మనోనిశ్చయుండయి ప్రాఙ్ముఖంబుగ గూర్చుండెనరామ
చంద్రుడువిస్మితుండయి భరతునిర్బంధంబు వాపికొన నేత్రాంత సంజ్ఞతో
డనాత్మభావంబు వశిష్ఠున కెరింగించె నంత విజ్ఞానగరిష్ఠుండగు వశిష్ఠుండు
నుభరతు నేకాంతంబునకుంజేరియిట్లనియె॥ సీ ॥ అతిరహస్యమునసిశ్చితము
గా నెరుగుము మద్వాక్య సరణినీమదినివత్స । దశరథరాజనందను డైశతానం
దుప్రార్థనచేతశ్రీరాముడనగ । నారాయణుడుదశాననవధార్థము బుట్టె
యోగమాయయుసీతనాగజనకు । తనుజయయ్యెను శేషదర్వీకరేశుడయ్యెవని
బుట్టెనులక్ష్మణాఖ్యచేత । నేమరకనుండునితడుసీతేశునెపుడు । వీరు రావణు
బరిమార్ప వెడలినారు । సంశయములేదు కైకయీజల్పితమును । వరమొసం
గుటలును దైవచరిత మరయ ॥ వ ॥ గావున్నిట్టులేల సంభాషించునది గావు
నతండు శ్రీరాముని మరలించు నెడల నాగ్రహంబుమాని మాతృజనంబులతోడ
సేనలంగొని పురంబునకుం జనుము కుశలంబుతోడ రావణుం బరిమార్చి శీ
ఘ్రంబజను దేర గలండనుచు బలికెనవసిష్ఠసంయమిపలుకులకువిస్మయంబునొం
ది ॥ శా ॥ సీతానాయకుసన్నిధానమునకుస్నేహంబుతో నేగిసం । ప్రీతిన్మ్రొ
క్కి నరేంద్ర నీవెపుడుసుశ్రీనొప్పురాజ్యంబునం । జేతుస్సేవలు నీదుపాదుకల
కున్ శీఘ్రంబనాకిమ్ముసా । కేతంబెన్నడు వత్తువంతకునుజూడ్కింజూతుని
మ్మారిగన్ ॥ వ ॥ అనినదివ్యంబులునురత్నభూషితంబులునునగు పాదుకలొ
సంగెనవియు శిరంబున నిడుకొని మరిమరి మ్రొక్కుచు భక్తిచేతగద్గదస్వ
రంబునమరలభరతుండన్నతో నిట్లనియె ॥ గీ ॥ నాథవినుము పదినాలుగువర్ష
ముల్ । జననపిదపనొక్క దినమునైన । నీవురాకయున్న నిలువపావకుజొ
త్తు । ననినమెచ్చిభరతుననిపెనపుడు ॥ వ ॥ బుద్ధిమంతుండగు భరతుండునువ
సిష్ఠశత్రుఘ్నమాతృజనధీసచివసైన్యసమేతుండయి మరలసమకట్టునెడనొం
టిగ కేకయరాకనందన దొరగెడుకన్నీట నాకులయై కేలుమోడ్చి రామచం
ద్రునిసన్నిధికరుగుదెంచియిట్లనియె॥

—* కైకేయిశ్రీరామునిస్తుతించుట *—

చ ॥ దినకరకోటితేజ భవదీయమహామహిమానుబద్ధనై । వినకనుసీమ
హోత్సవమువిఘ్నమొనర్చితినీవుభక్తపా । లనపరమవ్రతుండవుదలంప
కునాదగుదుష్టచేష్టలె । ల్లనుభవదీయమాయకుదలంగసురాసురులైననేతుల్

రె ॥ వ ॥ సాధువులకు నారంబు క్షమాగుణంబు గావున నాతప్పు సైరింపుము నీవు సాక్షాత్కరించిన విష్ణుండవవ్యక్తుండవును పరమాత్మవు సనాతనుండవు నగుమువు మాయామానుషరూపంబున జగంబంతయు మోహింపంజేయుదువు నీచేఁ బ్రేరితనై లోకులను సాధువులు గాగ నమ్మాఁ యొనరించు విశ్వంబంతయు నీయధీనంబు స్వతంత్రరహితులగు జనులేమి సేయంగలరు వెండియు॥ క॥ నరకాకుడు ద్రిప్పఁ ద్రిప్పఁ బ్రవ | ర్తించెడు తోలుబొమ్మవైఖరి యాజ్ఞావశవర్తినై బహువిధముల | వర్తించును మాయ నిన్ను వదలక రామా॥ వ॥ ఏను నుసీచేత పరిచోదితనై దేవకార్యంబు కొఱకు పాపచిత్తంబున నిట్టి పాపకర్మంబాచరించితినైనను॥ శా ॥ సాక్షాత్కారమొనర్చితి ప్రపరిదృశ్యాసాంతమ్ము గ్యత్సహ। సాక్షాద్గోచరమూర్తివయ్యు భవదీయజ్ఞానతీక్ష్ణాసిచే | నక్షోణాత్మభవాదిగోచరమదీయజ్ఞానపాశంబున | ర్వత్క్షోభంబొనరించితావగదవే రామా నినుఁ వేడెదన్॥ గీ॥ శరణు చొచ్చిన దాననఁ గరుణఁ జూడు | వరద విశ్వేశ్వరానంతవాసుదేవ। శ్రీనివాసజగన్నాథ సేవసేతు | ననిన సంస్మితుడై రామజనవిభుండు కైకేయికిట్లనియె॥ ఉ॥ నిశ్చయమమ్మ నీపలుకు సజ్జార కార్యము బూనివాణిమ | న్నిచ్చితపద్ధతిన్ వెడలెని వదనంబున దోసమేమియు। ద్వాశ్చరముఖ్యరూపములతదిజ్ఞత నైభజియింపుచుండుస | న్నిశ్చలవృత్తి నింక జననీ సమకూరును దీన మోక్షముల్॥ వ॥ అఖిలవస్తువులయెడ విగతస్నేహవై నాకుభక్తిసల్పితివే శీఘ్రింబ కైవల్యంబుగలుగు వెండియు॥ క ॥ [illegible] యాప్రియులం బెసమానుడ భేదంబు దలసమానక భక్తిం | దానుభజించినన రునకు | లోనైవతిజాంతుభక్తలోలస్వామునన్ ॥ లోకంబున ॥ శా॥ మన్మాయాబలమోహితాత్ములగుచున్ మర్త్యాండు పంచత్వమున్ | జన్మంబుంగలవాడటంచు మదినన్ జన్మింతు రో యంమత | త్తన్మార్గంబులు గావు దైవగతి నేతద్ జ్ఞానము న్నెమొడన్ | జన్మించెన్భవసాగరంబది వెడల్పం జాలునన్ జెందుటన్॥ గావున నన్నును ॥ గీ ॥ స్మరణ చేయుచుండుము సదనమందె | కమ్మనాముల నంటవనుచు రాఘవుడు బల్క | మరిమరి ప్రదక్షిణప్రణామము లొనర్చి | జనియె నానందవిస్మయసహితయగుచు ॥ క ॥ జననుతుడగు భరతుండును | జననీపరివారమంత్రిజనసంయుతుడై | జనియె పరాత్పరు రాఘవు। ఘనమతి దలచు మనుపాదుకలు దోడ్కొనుచున్ ॥ వ ॥ ఇట్లయోధ్యానగరంబునకు శీఘ్రింబ జని పౌరజానపదవర్గంబుల నప్పట్టణంబున నిలిపి మహామతి గావున యథాన్యాయంబు గ నందిగ్రామంబు చేరి యచ్చట సింహాసనంబున నిత్యంబు నభ

క్తిచేత పాదుకలనునిచి రామునకు సేయుభంగిగంధపుష్పాక్షతాదుల బూ
జనంబునునిఖిల రాజోపచారంబులును చేయుచు నెల్లెడలనియతవ్రతుండును
ఫలములాశనుండును దాంతుండును జటావల్కలధారియు నధశ్శాయియు
బ్రహ్మచారియునగుచు శత్రుఘ్నుతోడభూతలంబునం గలుగు రాజ కార్యం
బులెల్లను పాదుకల దెల్పుడు సేయుచు రామాగమన కాంక్షచేత దినంబులం
లెక్కవెట్టుచు రామార్పిత మానసుండయి బ్రహ్మరుషిచందంబునసుండెనం
త ॥సీ॥ అప్పట చిత్రకూటాచలంబున రామజననాయకుండు సన్మునులుగొలు
వ । జనకజతోలక్ష్మణునితోడగొంత కాలము ముదంబునబుచ్చి తమవసించు ।
చోప్పెరింగిన జనములప్పటప్పటికిని దర్శనాకాంక్ష మందలుగరాగ । నాసం
దడికినోడి యానగంబునువీడిదండకాటవి జేరుదంబటంచు । నను జూడను కాం
తయునుగొల్వనత్రివనము । సర్వకాల సుఖామర్త్యశాఖిరహిత । మనుజసం
బాధమత్యుత్తమంబు గాంచి । యందుజలునొందు ముని జేర నరగియప్పుడు॥
క॥ యేరాముడననిచరణాం । భోరుహములకెరగితండ్రి బుత్రైరగ నేనార్యా
మొందిపొద । సారసములుగంటినిమిషజ ధన్యుడనై ॥ మ॥ అని న్మానియు రా
ఘవుండుహరి లోకాధ్యుండు నారాయణుం । డనిసద్భక్తిఁ బూజసేసి ఫల
మూలాదుల్సమర్పింపఁ । చినయాతిథ్య మొనర్చి మగ్గురు సుఖాసీనస్థితిన్మి
త్వరా । మునితోసట్లనె నత్రిసంయమిమహామోదంబునం బార్వతి ॥ ఉ ॥ సూ
ర్యకులీనలోననన నూయియనంగడుసుప్రసిద్ధము । ద్భార్యసుధర్మవత్సలత
ఁ బొనరించునువృద్ధగానన । య్యార్యగనుంగొనంబముప్రమాత్మసతీమణిన
న్నరామభూ । వర్యునిసమ్మతింజనకవల్లభుకూతురు జేరిమ్రొక్కినన్ ॥ అన
సూయయుప్రహృష్టచిత్తంబున ॥ గీ॥ చిన్నిసీతమ్మనిన్నువీక్షించితమ్మ। యనుచు
నాలింగనమొనర్చిఘనదుకూల। యుగ్మమును దివ్యకుండలయుగమువిశ్వ। కర్మ
నిర్మిత మొసగెనాధర్మపతికి ॥ వ ॥ మరియు దివ్యంబులగునంగరాగంబులొ
సంగి సద్భక్తిచేతంగమలాననాయిట్లంగరాగంబువలనిశోభసిన్నుంబా
యకుండెడు పాతివ్రత్యంబు బూనిజీవితేశ్వరునాశ్రయించి వెడలితివి గావున
రాఘవుండునునీతోడకుశలియై మరలిసదనంబునకు జనుదేరంజగలండనుచు దీ
వించివీడుకొలిపెనంత యథాన్యాయంబున సీతాసమన్వితుండగు రామచం
ద్రునకు భోజనంబు గావించి సౌమిత్రిం బూజించి కృతాంజలియైయత్రిము
నీంద్రుడుమరలనిట్లనియె ॥ చ ॥ నరవరసర్వలోకములానర్చు నతత్పరిరక్ష
ణార్థమై। సురనర తిర్యగాకృతుల జొత్తువునాయయనాథ్యయయ్యతా।

వెరచుననిన్నుఁ జెందపడి వేంకటేశు సాక్షిగా నడచే । వరగళలుండకుండుటని
వస్త్రముదం జిక్కఁగఁ బొందనా॥ ఇత్యేంగ సా॥ క ॥ అనిచెప్పుడు వినకెరుగించెను।
గతివిధి వారినుచుఁ జెప్పి వ్యాసుం । డును వాకుబల్కెను సుధం । చని యెనసూ
తుండుం బౌనకాదిమునులకుఁ ॥ క ॥ కాకోదరవరశయనని । మాకాంతాయుం
చితాత్మ రఘువరనాథ । భాకరగోత్రపవిత్ర । ప్రాకారవ్యోమయానభ
వనమురారీ ॥ మాలిని ॥ ప్రణవమయసమస్తప్రావృడభ్రోపమానా। ఫణిపతి
మునిశేయాన భూసురైహంగయానా । ప్రణతమునినికేతా నాథభక్తమోక్షప్ర
తానా। నిజకవిచిత్రసేనారంగనాథాభిధానా॥

గద్య ॥ ఇది శ్రీమదుత్తరంబు శ్రీకృష్ణ్వర ప్రసాదలబ్ధకవితాపవిత్ర కోటము
రాజు ... నారాయణామాత్య ప్రణీతంబయిన శ్రీమదధ్యాత్మ
రామాయణంబను మహాకావ్యంబునం దయోధ్యాకాండము సర్వంబు నే
కాశ్వాసము॥

అరణ్యకాండ ప్రారంభము.

క ॥ శ్రీకంఠార్చితపదయుగ । వైకుంఠాధీశ భక్తవత్సలదనుజా । నీక
హరణసంభావిత। నాకాధిపభావరంగనాయక దేవా॥ క॥ అవధారు చక్రపాణీ
టుం। డనిభాకృతికోడ నంబుజసఖవంశ । విభూషణగుణాకరం । బవిశ్వ
మునకరిలసేయు వారింభించె ॥ వ ॥ అంతనచ్చట నవ్వాసరంబునఁ బిచ్చి ప్రభా
తంబున రఘునందనుండు సుస్నాతుండయి యత్రిమునీంద్రుం జేరి ప్రయా
ణోన్ముఖస్వాంతంబున నిట్లనియె ॥ ఉ ॥ మానిపరేణ్యసర్వమునిమండలమండిత
దండకావనం । బేనివసించుబల్కెడగు నెచ్చటమార్గము గానుపింపుమా। తో
నిజశిష్యసంఘముల దోడొనరింపగబోలు నన్నన । మౌనియు జానకీపతినిమా
టలకుఁ జిన్న చారువక్త్రుడై మహాశయుండు గాననిట్లనియె ॥ గీ ॥ నిఖిలము
నకు తెరువు నీవటే దైవము। కోరులు తెరుప నెవ్వరు చేరె । దైవంబు నీవు
డవవసేశలోకాను । సారివై నశికునమ్ము డమున ॥ వ ॥ అనుచు తన శిష్యజనుల నా
దేశించి కొంతదూరంబు వెంచి రామచంద్రునిచేత నతిప్రీతనివారితుండై యమ
తిమునీంద్రుండు తనభవనంబునకుం జనియె నంత రాజీవలోచనుండగు రామ
చంద్రుండును క్రోశమాత్రంబగు దూరంబరిగి యచ్చట నొక్కమహా సరంబగు

నదియొడ్డుం బైనసత్రినిష్ఠులం గనుంగొని యిట్లనియె॥ క॥ ఈనదిగడచు తెఱంగే
మైనఁగలదో లేదో యనిన నవనిసుకృతం । బౌనావగలదు సుమనసులారా లోనం
దాటించు నేర్పులున్న గుహుండా ॥ గీ ॥ అనుచు శ్రీరామ లక్ష్మణ జానకులను
నునావ నెక్కించి వారు క్షణంబులోన । నదిని దాటించి రామభద్రస్వామి
ని లగుచు జనరత్రిజమునకగ వనజ। అంత రామచంద్రుండు॥ క॥ చనికాంచె
సింహభల్లుక । వనకిటిశార్దూలవృకశాఖామృగములుఁ గ్రమ్మి యుల్లి
కాగణ । ఘుంఘుంకృతఘనవిహగగణసంయుతమున్॥ వ॥ ఇట్టి ఘోరం
బును ఘోరమహారణ్యంబున నగుణ్వింపిరంబు ప్రవేశించి రామచంద్రుండు
లక్ష్మణునకిట్లనియె॥ సీ॥ మనమింక దృఢతాత్పర్యమున బోవ వలయును చాపంబు గుణ
ము చేసి ఘటించి శరములు బూని యేనరి గెదవెక్కనీవంబులు విల్లానికంబు మ
నల । సంగునమధ్యలేనువంద్య నయ్యరుదెంచు నాత్మపరాత్మలయందు మాయ।
తెఱగున దిన తెల్ల బరికించుచుండుమని యొయోభయంబియ్యారణ్యమందు। చాలగలద
నివిందుము శత్రువుదన । యనుచు భాషించుచును వారు సాధ్యరాజ । నం
బుజనియందు విమలోదకంబు చేత । పరమపావనమగు సరోవరముగాంచి॥ వ॥
మరియు కల్హారకుముదోత్పలమండితంబును దాత్యూహప్రముఖజలవిహం
గజలకూజితంబును శీతలసలిలాంచితంబును సగుణ సత్పురుషసేవితంబు
నకుంజని శుభంబగు తత్సలిలంబు త్రావి మలయానిలంబు పైతేర నొక్కింత
తడవు సమీపమహీరుహచ్ఛాయ నాశ్రయించియుంత॥

—*శ్రీరాముడు విరాధునిజూచుట.*—

ఉ॥ ముందరగాంచె భానుకులముఖ్యుఁడు దంష్ట్రికరాళవక్త్రుసం।
క్రందనభీకగర్జను రగ్రథితాయతశూలహస్తు నిష్ఠ్యంవితభాగ్యహానవన సా
మజమాహిషసింహసత్త్వుఁ । నందినమాగతుఁ దనుజనాథు విరాధు సురా
పరాధునిన్॥ గీ॥ ఇట్లుగనుగొని రాఘవుం డెక్కువెట్టె। బాణముఁ జేకొని వమ్ము
ని గాంచి గాంచు । నయ్యయో యావచ్చు మహాసురుండు మనకు । కట్టెదుటవచ్చు
చున్నాఁడు దిట్టయగుచు ॥ వ ॥ వీని గాంచిన జనులు సప్రాణులై నిలువ నే
తుఁ జేయఁదగునో వినుము జనకనందన భయంబునొందకుండ ధనువెక్కువెట్టి
యుండుమనుచు జానకీలక్ష్మణులను రఘునాథుఁడగు రామచంద్రునిఁగాంచి
పకపకనగి భయంబు బుట్టింప నిట్లనియె॥ సీ॥ జడలు వల్కలములు చాపంబులంబు

లుబూని యెవ్వరు షిపుమాని వేష । ధారులై యివ్వనాంతమునందు కాంత
తో మదమువసంచరించెదరు వింత । నోటికందితిరి మనోహరకబళోపమాను
లై వ్యాఘ్రిసామజనిషేవి । తంబైనయీదండకంబున కేలవచ్చితిరన్న జాన
కీ ఁతియువాని। పల్కులకు సంస్మితాస్యుడై బల్కె నోరి । యేను రాముడ నా
తమ్ముశితడు నాకు। సమ్మతుడు లక్ష్మణుండు యీసతిమహీజ। సీత మత్ప్రాణవల్ల
భ భూతలమున ॥ గీ ॥ వెదకి మిమువంటి దుర్మార్గవితతి నెల్ల । శిక్ష సేయగ జన
కాజ్ఞ చేత వెడలి । వచ్చితిమటన్న శ్రీరాము వాక్యమునకు। గనలి బిట్టార్చి యా
లోకకంటకుండు ॥ వ ॥ వదనంబు దెరచికొని యొక్క విశాలంబగు సాలంబు గే
లంగిలించి శూలిగతి నాభీలుండై॥ ఉ॥ రామ త్రిలోకవిశ్రుతు విరాధు నెరుంగ
వె మద్భయంబునన్ । వేమరు మానరీవనము వీడి పలాయితులై రిసీవ్రుమీ । సే
మముగోరెదేని యిటసీతనుడించిని రాయుధుండవై । భూమితదృశ్యవై ఖరిని
పొమ్ము రయమ్ము తమ్ముతోడుతన్॥ మ॥ అటుగాకుండిన మ్రింగువాడననియు
గ్రాకారుడై జానకిన్ । బటువేగంబున గైకొనంగవియ రామస్వామి తాన
వ్వటా । లటులోక్కమ్మున తక్కరద్వయము వ్రయ్యంజేసెన ప్పాపుడం। త
టసీపివ్వకపైకి బర్వగను తత్పాదద్వయంబొక్కడన్ ॥ క ॥ క్రూరాస్త్రం
బున గూల్చెను। ధారుణిపైన వియునద్భుతంబనదగెనం । తారక్కసుడరచు
చుబల్ । కోఁలుగలతాచుభంగి ఘోరాస్యుండై॥ చ॥ వడిగవయున్ మహా
బలుడు వారిజమిత్రకులావతంసుడ । స్సహయొక యర్ధచంద్రశరమున్ నెడ
రించెను దానవోటనున్ । బోడబోడ రక్తమున్ దొరగ భోరని యార్చుచు
వాడు ధారుణిన్ । బడియె నిలింపదుందుభులు బల్విడి మ్రోసె విహాయసంబు
నన్॥ అయ్యెడ॥ క॥ జనకజయు రామచంద్రుని । వినుతింపుచు గాంగలించె విబు
ధులు సభివా । ఁదనములు గావించిరి వే । డ్కనుబాడిరి కిన్నరులును గంధర్వవ
రుల్ ॥ వ ॥ మరియుసచ్ఛ్రలచ్ఛటరచ్ఛగ హెచ్చుగ పిచ్చలపిడిగూడియాడిపా
డి యోడిదాడితోడ పీడితిమనుచుమసినంత ॥ సీ ॥ అతివవిరాధకాయము విడి
యతిసుందరాకారుడును విమలాంబరావృ । తుండు విభ్రాజమానుండు ప్రత
ప్తకాంచన చారుభూషణ సంయుతుండు । నగునొక్కరుడు మింట యంభో
జహితుభంగి ముందర నిలిచి సన్నుని రహస్యు । సమరప్రచండు ప్రపన్న సర్వా
ర్తిసంహారు మను శేషమాయాపిహీను । సద్గుణాలయు రఘుకుల సార్వభౌ
ము। హరి బరేశు రమేశు రమావనీశు । గాంచి సిమ్మన్ల చిత్తుడై కరయుగంబు।
మోడ్చి నుతిసేయ దొడగెనంబురుహనయన ॥ ఉ ॥ రామ శమాభిరామరిపు

రాక్షసగర్వవిరామ రాజసు । శ్రీరామ సమస్త పుణ్యగుణధామ సమస్తకృ
తసర్వసంయమి । స్తోమపయోజమిత్రకులతోయధిసోమ పనీలవారిద । శ్యా
మపవిత్రనామకమలాంచితధామ నమస్తు నీకగున్ ॥ క ॥ ఓసీతావల్లభ నీ
ర్వ్యాసుండనిమిత్తరోషుడలగిశపింపం । గాసింబడి నేదునిరా ! యాసంబు
నతోంటిరూపమందితినీచేన్ ॥ వ ॥ రాజీవదళలోచనా శ్రీరామా నున్న
విపులప్రకాశుండగు విద్యాధరుండ నీదు దర్శన స్పర్శంబు లత్యంతసుభిమ
క్షణంబులుగావున ధన్యుండనయితి మరియును ॥ మ ॥ ఇంపైనాకుభవోప
శాంతియగునట్లింద్రాళిగాంక్షించుతా । వకపాదాబ్జములందు సంస్మృతి
యుసర్వస్వామిపీవౌబమా । మకర్ణంబులనీకథాశ్రవణముల్ వజ్జిహ్వనీ
నామము । స్తకమదంఘ్రినమస్సువర్చనలుహస్తంబందునౌనీదయన్ ॥ సీ॥
వందనంబగునీకువరషడ్గుణైశ్వర్యకలితవినిగన్ తాజ్ఞానరూప । రామభూమిను
తాభిరామమయాత్మ రామయోపరబ్రహ్మనీకొడిగికేలు । మోడ్చెనననుగావు
బోయెదదేవలోకమునకునీయనుగ్రహముచేత । నతివేడ్కనోసచ్చిదానంద
విగ్రహాయాజ్ఞ యిమ్మనుటన్న నవ్విరాధు । చేతనాగతినుతిగాంచి శ్రీనివాసు
డతిదయామతివరమిచ్చియరుగువేళ । మరలగనుగొనియమ్మహామతిశుభప్ర
దముగనిట్లనెతుహినభూధరతనూజ ॥చ॥ జనువిద్యాధర సర్వమాయలును
దోషంబుల్ విడెన్ నీకునన్ । గనుటన్ నేడు విముక్తకల్పుడవు విజ్ఞానైకము
ఖ్యుండవిం । కనుమస్ఫుర్తి యలభ్యమెవ్వరికిగల్గన్ వారలమ్మోక్షభా । జను
లంజేయునసంశయంబసిన స్వేచ్ఛన్ రాము గీర్తింపుచున్ ॥ తనదులోకంబు
నకుంజనియెగావున ॥ ఉ ॥ రాముని చేసు ఘోరమగు రాక్షసదేహముబాయ
టల్ యమి । స్వామియొసంగు శాపగతి మానుటతోల్లిటి దేవకాయమున్ ।
ధామముగల్గియుంటవర దానములన్ని విరాధుడందెనో । భామినికోర్కెలన్ని
రఘుపాలునిగొల్చునరుండుగాంచడే ॥ గీ ॥ అనుచుబల్కియాత్మవనితతోడ
శివుండు । మరలరామచంద్రుచరితమెల్ల । దెలుపువేడ్కతోడ బలికెనిట్లని
దివ్యమంగళస్వరూపరంగభూప ॥ గీ ॥ వందనంబొసతుణవరమహాదండ
దోర్దండులకురణప్రచండులకును । నాత్మకాంతికబళితార్కమండలనైజ ।
లక్షణులకురామలక్ష్మణులకు ॥

—*శ్రీరాముడు శరభంగాశ్రమంబునకుంజనుట.*—

వ॥ ఇట్లువిరాధుండుస్వర్గంబునొందినరామచంద్రుండును సీతాలక్ష్మణ
సమన్వితుండై సత్వసుఖావహంబగు శరభంగాశ్రమంబునకుంజనిన బుద్ధిశాలి

యగు నాశరభంగయోగియు సంభ్రమంబున లేచి యెదురువచ్చి సీతాలక్ష్మణు
లతోడ నద్దేవుఁ బూజించి విష్టరంబున నుపవిష్టుం జేసి కందమూలఫలాదులచేత
నాతిథ్యంబొనరించి సంప్రీతచేత భక్తపరాయణుండగు యన్నారాయణున
కిట్లనియె॥ మ॥ బహుకాలంబుననుండి రాఘవ భవత్పాదాబ్జసంవన్నహా। త్స
హతిఁ జిన్నిత్తిసిందుబల్ తపమునఁ జదత్పుణ్యమెల్లఁ జభవ। న్మహానియ్యాంఘ్రిల
డించి ముక్తభవ సామ్రాజ్యంబు నే గాంతునై। వ్యహానప్రాభవసిల్వనిం
తయని వాద్ధ్యంబయినవై రాగ్యతఁ॥ ఉ॥ ఆశరభంగయోగియు మహోత్తర
మైనతపఃఫలంబు సీ। తేశున కిచ్చి ముందుచితి యేర్పడఁ జేసి విరక్తుఁడై నమ। స్తే
శతపత్రనేత్రతులసీదళదామమహోరమాపతే। దాశరథీయటంచు క్రమదం
బున హస్తము లెత్తి మ్రొక్కుచుఁ॥ మరియు సీతాలక్ష్మణులకుం బ్రణమిల్లి నెమ్మ
నంబున॥ ఉ॥ స్నిగ్ధఘటాకలాపునతిసుమసుందరరూపు జానకీ। మాద్ధ్వ
సరోజభానునతమానితవానశేషహృత్స్థితుఁ। ముగ్ధతరస్మితుఁ జనమనో
హరసానుమువల్కలాంబరుం। దుగ్ధసముద్రధాము భవదోషవిరాముని
రాము రాముఁ జ॥ క॥ ధ్యానము సేయుచు రాఘవ। భూనాథునికన్నవేరె భువి
లోనక్కృపా। మానసులెవ్వరు సన్మృతి। దానెరిగి బిరాన వచ్చె దనయుంతగృ
పఁ॥ వ॥ మరియు ననన్యచిత్తుండగు నాచేత సంస్మృతుండగుచు నేఁడు సమీ
పించెం గావున నితండు సన్మృతకామధేనువగునంచు సిప్పుడఖిలప్రభుండగు నీ
దాశరథియు నాత్మదేహంబు వైశ్వానరునకిచ్చి యకల్మషంబగు బ్రహ్మలోకం
బునకనుగమించుచున్నాఁ గనుంగొనుంగావుత నని పలికి॥ గీ॥ వఘుమంచు తే
టిల్లతమెరయు మూర్తి। నెవని వామాంకసీమ సుందర సీతయు। వెల
యునయ్యయోధ్యాపురీవిభుఁడు రాము। డెల్లప్రొద్దు నాదు మదినుల్లసిల్లుఁ గాత॥
గీ॥ అనుచు రామునిమ్రొక్కి లియాత్మఁ దలచి। ముందుగను గొంచు వహ్నిసము
జ్వలంబు। చేసి పంచాత్మకంబగు నాశరీర। మందువిడి లోకపతిపదంబుఁ జె
నప్పుడు॥ వ॥ ఇట్లు దివ్యదేహధరుండై శరభంగయోగి దివంబునకరిగిన తదనంత
రంబ॥ గీ॥ దండకారణ్యమునఁగల్గు తాపసోత్త। ములిరఘూత్తము ప్రాభ
వంబనిగాంచు। వేడ్కశరభంగయోగి నివేసమునకు। కరుగుదెంచిరి సె
క్రేంద్రగిరికుమారి॥ వ॥ ఇట్లు చనుదెంచి సంయమిశ్రేష్ఠులంగనుంగొ
ని మాయామానవరూపంబులు గైకొనిన వారలగుట రామలక్ష్మణులను జనక
నందనయును సాగిలంబడి నమస్కరించిన వారును నాశీర్వదించి వినుతించి
ప్రాంజలులై సర్వహృదయస్థితుండును ధనుర్బాణధరుండును హరియునగు స

కోసలేయునకిట్లనిరి ॥ సీ ॥ వెలియుమునులయ్యఘోరాఘఘోరంబడపలగనబిన
జుచేప్రార్థనంబు సేడసి । నీవృష్టించితి నీవసుందరాంగము హరిహరిసహజ
నకాత్మజయును । అచ్చినాటంచునీలక్ష్మణుండా శేషుండవాడు వరరామలర
యాభరత । శత్రుఘ్నులనిరేము చాలనెలంగుదు మిక్కిమీర మాదికేశవ
ల్లసీవు । మాన్పనలయు నుజను వెమ్మహానేని । తాపసులకునతిశోడవ
నుజుతోడ। వచ్చిచూచినమాపదుపాట్ల వెలసి । బ్రోవవలెననివసావాలబో
డమునీకు ॥ అనుచుకృతాంజలిపూర్వకంబుగ ॥ క ॥ యతిపరులచేత విజ్ఞా । పి
తుడయి రామప్రభుండుప్రీతిసోదరభూ । మితనూజాయుతుడయి వెడ। లె త
దియ్యాశ్రమముల్లెల్ల లిలంజూడన్ ॥ వ ॥ ఇట్లువెడలివారలతోడంగొంత దూ
రంబరగినచటనస్తిమాత్రంబులయి వనభూమియందెలంబడయున్న శిరంబుల
నేకంబులుగాంచి రామచంద్రుండు మునులతోడ నీశల్యంబు లెవ్వరి వేలపడి
యుండెనని వాజిటిలులిట్లనిరి॥ గీ ॥ రామ మునిమస్తకములివి రాక్షసాళి పా
రవై చెనుభక్షించిపనిమనిష్ఠ। తారెకుంగకయుండినతెలినిగవసి । యేమునందు
ము పైపరోక్షిక్రాంతమైన॥ వ ॥ ఇట్లు బహుకాలంబుజరిగెనని భయదైన్యస
మన్వితంబగుసంయమిసముదయవాక్యంబాకర్ణించి॥ క ॥ ప్రతినయొమున
ర్చె రాక్షస । తతినిదిమొరిలెవటనున్నదండింతుఁ భవ । ద్వితము గనసియంద

—* రాముడుసుతీక్ష్ణాశ్రమమునకుబోవుట. *—

ఱువినినతిమోదమునొందిరమ్మహామునులెల్లన్ ॥ వ ॥ అంతగహనవాసుల
గుచమ్మునులవలననవరత బూజ్యమానుండై సీతాలక్ష్మణులతోడనవ్వనంబు
లరఘునందనుండుకొన్నిపక్షంబులుండి పెనిట్లు క్రమక్రమంబున ఋష్యాశ్ర
మంబులెల్లంజూచుచు ప్రఖ్యాతంబును మహామునిసంకులంబునుసర్వగుణసం
పన్నంబును సర్వకాలశుభావహంబునునగు సుతీక్ష్ణాశ్రమంబునకుంజనినన
గస్త్యశిష్యుండును రామమంత్రోపాసనా తత్పరుండును నగు నా సుతీక్ష
ణుండును రాఘవానుగమనంబువిని తనయంతనసత్వరుండై చనుదెంచి విధి
ప్రకారంబునంబూజించి భక్త్యుత్కంఠితలోచనుండై యిట్లనియె॥ ఉ ॥ భూరి
గుణాప్రమేయశశిభూషణపద్మభవాశ్రితాంఘ్రియం । శేరుహమైథిలీరమణ
కిల్బిషసంహారపూర్ణకామసం । సారమహార్ణవోద్ధరణసాధననామరమా
ధీరామనీ । తారకనామమంత్రజపతత్పరుడన్ తవదాసదాసుడన్ ॥ ఉ॥ నీవు
జగంబువారలకునిక్కముగన్పడియుండి సంస్కృతిన్ । దేవరమాయచేదవి

ల్విద్మమ్మరుమందిర పుత్రమిత్రదా । రావిషయాంధకూపవివరస్థమలామిష
పిండమోహపా । శావృతునన్నుఁ గాంచి దయనంతనవచ్చితి నాదరింపఁగదే॥
మరియు ॥ చ ॥ అనఘసమస్తభూతహృదయస్థుఁడవయ్యుఁ స్వమంత్రజాప్య
మూ । రనిమెడమాయఁగప్పుదువు రూఢిగఁ దన్మయమంత్రసా । ధనునెడ
జేరనీకమది తారుదలంచిభజించువో । ల్కినొప్పుఁ ఫలదుండవౌదువు జనా
ళికినీదయ యింత రాఘవా ॥మరియును ॥ ఉ॥ విశ్వముఁగల్గ జేయ నభివృద్ధియొ
నర్పనడంపహేతువౌ । నీశ్వరమూర్తి నొక్కరుడవీవగుణత్రితయాత్మమా
యవా । ణీశ్వరపార్వతీశ్వరరమేశ్వరరూపుల నుపాస్యమానమౌ । విశ్వము
నెల్లదోతువు విప్రతిబింబబహుత్వమైతిరే ॥ ఏమును ॥ ఉ॥ ఇచ్చట నేఁడుగం
టి నృజినే రమానసపద్మమైనయు । మ్మచ్చరణారవింద మఘనుషణ దృగ్విష
యుండవయ్యెనీ । యిచ్చకు రానికష్టములకోకింతయుఁగన్పడ వాత్మ నామమం।
త్రోచ్చరణామలాత్ముల కనుత్తమముందరనిల్తువెల్లెడన్ ॥ వెండియు ॥ సీ ॥
నీవరూపిణుడవౌ దేవుండవై నసిరూపంబుగనుగొంటి పాపహరము । మద్భా
గధేయంబుమహితనీలోత్పలశ్యామంబునప్రదృశ్యంబునిమిత । చిత్తలక్ష్మిగ
నియుక సేవ్యంబు సుమనుష్యవేషంబు శరచాప భీషణంబు । కందర్ప కోటిసం
కాశంబువల్కలాంబరముదయార్ద్రణస్వభావమమిత । గుణగరిష్ఠంబు శాం
తంబుగురుతరస్మి । తాస్యమును జానకీయుతంబనుగత్ర్పా । కృతిగుణంబును
గంటి మొక్కితినిధన్య । దైతిసఫలంబుజన్మమింకన్యమేమి ॥ వ ॥ మరియును
శేషదేశకాలాద్యుపాధిరహితంబును ఘనచిత్ప్రకాశంబును నగు నీరూపంబె
రుంగుమునిచయముందుప్రత్యక్షంబై గనుపించుచున్నయది యిది యె నాదుహృ
దయంబు నెల్లకాలంబు ప్రకాశించు గావుత నింకనితరంబు గాంక్షించననిన ర
ఘునందనుండును సుతీక్ష్ణుండు సేయుస్తోత్రంబునకు మందహాస సుందరవ
దనారవిందుండై యిట్లనియె॥క॥ మేనెరుగుదు నీచిత్తము । మౌనివర విమలం
బుమదుపాసనచే । నీనడత మెచ్చునట్టివాడె ॥ గానగలేరన్యమాగణాగాము
లుధాత్రిన్ ॥ గాంచగలవారెవ్వరం బేని ॥ గీ ॥ నన్నె కాని యన్యమెన్నడు
నెరుగక । నాదుమంత్రజపము నాదుసేవ । నన్నుశరణుగనుట లిన్నియుగలవారు
గాంతు రేను వారి చెంతనిలుతు ॥ క ॥ మరియు నామది సంతసప । రచియి
స్తోత్ర మెవరు ఠరిఇంచినవే । మరుపినిస వ్రాసినను । మద్వరభక్తిజ్ఞానము
లుద్భవంబుగగలుగున్॥గీ॥ అన్నిటనునీవుముక్తుండవైతివిప్ర । దనఘుఁడ స్మం
త్రజపముచేతనుపునిద్దిన । పిదపమామకసాయుజ్యపదవిజెందు । గలవనిస్నం

శయంబు వాపలు మరియు॥ వ॥ భవద్దేశకోత్తముండగు నగస్త్యమునిపుంగ
వుం గాంచి కొంతకాలం బచ్చట నివసింపఁ దలంచినాఁడ. తెలుపవలయున
నిన సుతీక్ష్ణుండు మునివర్యా యని రాఘవా యాశ్రమంబునకుఁ గనంగోరి తదుప్రకా
లంబవ్యయేసెను సుంజనుఁడే చెదరనెల్లి వెడలుదము నా దాశ్రీకి విజాశ్రమంబున
నిలిపెనంత॥ చ॥ రవి యుదయాద్రిదోఁచినను రాముఁడు లక్ష్మణజానకీమునిప్రవ
రులతోఁ దమతోఁ వెడలి బల్మరు లోలతఁ జేతకుంభసం । భవుని మహాప్రతాపము
లు బల్కుచు మెల్లన జేరె తద్ఘటో । ద్భవసహజాశ్రమంబు వకుభానుఁడు రెండ
వయామమునుండఁగన్॥ వ॥ ఇట్లు సుతీక్ష్ణ సీతాలక్ష్మణసమేతంబుగా మధ్యాహ్నం
బున నగస్త్యానుజమందిరంబు చేరి యామునిపుంగవు చేతం బూజితుండై వన్యా
హారంబులారగించి యవ్వాసరం బయ్యాశ్రమంబున వచ్చి ప్రభాతంబగుడుఁ గా
లోచితంబులు సల్పి యచ్చట వెడలి రామచంద్రుండు॥ సీ॥ ఋతుషట్క
ధర్మసంయుక్తమై మహాసత్త్వసముదాయ జాతివైరములు లేక । లలితపల్లవ
పుష్పఫలసమూహానమ్రశాఖాంచితావనీజలము మించి। బహువిధవిహగసం
పత్కూజితంబు దేవసుమతినందనవనమనంగ। బ్రహ్మర్షిదేవర్షిమండలసంకు
లంబై సమలంకృతంబై యనుత్త। మంబు రెండవబ్రహ్మలోకంబనంగ। వేదఘో
షశాస్త్రానువాదములను। చరితస్వాహాస్వధామునిశబ్దములను । దనరు కుం
భోద్భవుని తపోవనము గనియె॥ వ॥ ఇట్లు కుంభసంభవాశ్రమంబు గని లోనికిం
జనక నిలచి సుతీక్ష్ణుం గని నీవు జనసీతాలక్ష్మణులతోడ యేము వచ్చుట నగస్త్య
సంయమికి కెఱింగింపుమనిన మహాప్రసాదంబని శీఘ్రంబ యయ్యాశ్రమంబు లో
నికిం జని యచ్చట॥ గీ॥ యమిసమూహంబున సముపద్మాసనస్థు। డగుచు శ్రీరా
మభక్తులకతిముదమున । రామమంత్రార్థమెల్లను బ్రేమ దెల్పు । ననఘు
కుంభోద్భవాఖ్యసంయమిం గనియె॥ క॥ కని చేరఁజరిగి వినయా। వనతుండై మొ
క్కి సుగుణవంతుడగుటని। ట్లని యెన్ బ్రహ్మమునీశ్వర। మన వాకిలి తలనున
న్నాఁడిమాన్యుండై ప్రమదన్॥ క॥ ధరణిజయు లక్ష్మణుడుదోడ్ నరుదేర త్వదీయద
ర్శనార్థియగుచు పజ్క్తిరథాత్మజుడగు రాముడు। కరుణాత్ముమనిలచె నిటల
ఘటితాంజలియై॥ సీ॥ అని సుతీక్ష్ణుచే వాదరంబున రామునృత్తాంత మెల్లను
విని యగస్త్యమునిపుంగవుఁడు మోదమునఁ బాశ్రునయనుడై బళి కసుతీక్ష్ణ మంగ
ళముని కు। దనరు వేగ వెదో ముకోనిర ... । శీతాబ్జవదనుఁ లక్ష్మణసమేతు।
రామభూమీసుతాభిరాము నేదినము పాదాంభోజ హృధ్యాన మాచరించువాడ

గాపు నసించుచున్నవాఁడవగుచు। నేఁడు గనుఁగొందు వేడుకతోడ ననుచు । వెడలె జడ
దారిగముఁ గూడిన దవనప్పు। డుగ్రకరవంశుఁ జూడ కుంభోద్భవుండు॥

—*శ్రీరాముని అగస్త్యుఁడు ఆశ్రమంబునకు బిలుచుకొనిపోవుట.*—

వ॥ ఇట్లు త్వరితంబున వెడలి రామచంద్రు సమీపంబునకు వచ్చి యిట్లనియె॥
ఉ॥ రమ్ము శుభమ్ము సేకురంఘు రామ మహాగుణధామ దైవయో । గమ్మున నిసమా
గమము గల్గె మహాతిథి నౌచు నాకుల । భ్యంబయి తవ్వ్యేడం సఫలమయ్యె దినం
బు మనంబునందజ । స్రంబును నిన్ను నమ్మిన సజమ్మగు రూపము జూపవందు వేఁ
గి॥ అనిన రామచంద్రుండును వచ్చు నివమ్మ్య గాంచి హర్షమ్మున ననుకాంతతోడ
ననుజాతోడ నాగియు వసిష్ఠైవండ్రప। ణామమాచరింప నామునియును॥ వ॥ తూ
ర్ణంబుగ కరంబుల సెత్తి భక్తితోడం గౌగలించి యమ్మహామహు సందర్శనాహ్లా
దంబున జాలువలగు భాష్పజలంబులం దడియుచు ప్రహృష్టమానసుండయి రఘు
నందను డగు నా రామచంద్రు కరంబు కరంబునం బట్టి తన యాశ్రమంబులోని
కిం గొనిచని యాసనంబిడి బహువిస్తరంబులగు పూజలవలనం బూజితుం జేసి ప
రిపరివిధంబులగు వన్యాహారంబుల యథాన్యాయంబుగ భోజనంబు సేయించి
సుఖోపవిష్టుండగు శశినిభానన కౌసలేయుం జేరి యేకాంతంబున భగవంతుండ
గు నగస్త్యఋషి కృతాంజలియై యిట్లనియె॥ సీ॥ నీసమాగమనంబె నే నిరీక్షిం
పుచున్నవాఁడ మహాత్మ యున్నాఁడ నీవు । బ్రహ్మ చేదుగ్ధాంబురాశి మధ్యంబున వ
సుమతీభారనివారణమును । రావణహాననంబు గావింప సంప్రార్థితుండవై యంతి
వా నాటనుండి యేను । తపమాచరింపుచు తపహితదర్శనాకాంక్షినై మానివర్గ
ఘుంబుతోడ । నిన్నె పరిచింత సేయుచు నిన్ని దినము । లుంటి మద్భాగధేయంబు
గంటి వేడు । కొంటి నిక మీద నడ్డమేమంటి నాల్గు । రెంటి గెంటితి చాలనిన్నంటి
యుంటి॥ వ॥ దేవా సగణంబునకు బ్రాక్తన కాలంబునను పాధిరహితుండవును ని
ర్వికల్పజ్ఞాన స్వరూపుండవును సన్మాత్రుండవు నగుచు నిరాకారుండవై
యుంటవి భవదాశ్రయంబును భవద్విషయికంబును నగు మాయ భవభక్తి
గా సంబంగు నేసమయంబున నిగుణుండవగు నిన్ను నాశక్తియావరించునప్పుడు
వేదాంత పరిశీలితులగు బుధులు నిన్ను వ్యాకృతుండవి పలుకుదురు మరియు నా
శక్తిని గొందరు మూలప్రకృతియనియు గొందరు మాయయనియు నవిద్యయని
యును సంస్మరణంబను బంధంబనియు నివిమొదలగు బహువిధనామంబుల వ్యవ
హరింతురదియును నవ్యాకృతరూపుండవగు నీచేత సంచోద్యమానయై మహా
తత్త్వంబును గనియె నట్టిశక్తిచేత బోదితయైన మహత్తత్త్వంబువలన నహంకా

రంబన్యోన్యమహత్తత్త్వాహంకారంబులు రెండునుం గలసి సాత్త్విక రాజసతా
మసంబులన మూడువిధంబులయ్యె నందు తామసంబున తన్మాత్రలగు సూక్ష్మ
భూతంబులయ్యె వాటివలన పంచీకృతంబులు క్రమక్రమంబున నుత్తరోత్తరగు
ణాధిక్యంబులై జనియించె నింక రాజసంబువలన త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రా
ణంబులును వాక్పాణిపాదపాయూపస్థలునునగు దశేంద్రియంబులునుం బు
ద్ధిశబ్దస్పర్శరూపరసగంధాదులును వచనదానగమనవిసర్గానందాదులును త
త్కార్యంబులై వెలుంగె కడపు సాత్త్వికంబువలన మనంబును సర్వేంద్రియాధి
ష్ఠితులగు దేవతులునుం బుట్టిరి పూర్వోక్తంబులగు సూక్ష్మభూతంబులవలన సూ
త్రరూపంబును సర్వగతంబును మహత్తరంబునునగు లింగంబు బుట్టె బింవట
స్థూలంబులగు భూతకదంబంబువలన విరాట్టు సముత్పన్నంబయ్యె నవ్విరాట్పు
రుషువలన చరాచరాత్మకంబగు జగంబును దేవతిర్యఙ్మనుష్యాది భూతంబులు
ను కాలకర్మక్రమంబున నుద్భవంబులయ్యె మరియును॥ సీ॥ సురవంద్య నీ రజో
గుణంబున జగత్సర్గకారణపద్మజన్ముడనగ। సాత్త్వికంబున చరాచరపోషణుండ
వై విను లెన్న శ్రీమహావిష్ణువనగ। తామసంబున జగత్ప్రళయకారణుండవై ధ్రు
వకీర్తి తోడ రుద్రుండనగ। నీదు మాయాగుణభేదంబులను దోచు లీలను జాగ్ర
త్స్వప్నసుషుప్తి రూపి గాగల వృత్తిత్రయంబు బుద్ధి। జంబు గావున నద్వల
క్షణుడవైన। చిన్మయుండవ వ్యయుడవు సాక్షివియు నివ। నిఖిలభువనంబులకు నెల్ల
జీవనంబు॥ మరియును॥ క॥ పరమేశ సృష్టిలీలా। చరణుడవగు వేళ సగుణచం
దంబున నీ। కరణము నతుల వృమాయను। నిరతిశయుడవగుణుండవనిందు వ్యాడ
వయ్యెద॥ వ॥ రామచంద్రా విద్యావిద్యయనెడు రెండువిధంబుల నీదు మాయ
ప్రకాశించు నందు ప్రవృత్తిమార్గంబునందగులు వారలవిద్యావశులై తిరుగువా
రును నివృత్తిమార్గనిరతులై యుపనిషదర్థవిచారంబు సేయుచు నీదు భక్తియం
దనురక్తిగలిగియుండువారలు విద్యామయులని బల్కంబడుదురింక నవిద్యకు
లోనై తిరుగువారలు నిత్యంబును సంసారదుఃఖంబున బొందుచుందురు విద్యా
భ్యాసరతులగువారలెల్ల నిమ్మహాత్ములు నిత్యముక్తులు లోకంబున నెవ్వరు కే
వలభక్తులై నీదుమంత్రోపాసనంబు సేయుదురట్టి వారలకు విద్యసంభవిం
చుం గాని యితరులకు నెంతకాలంబునకైనను గల్గనేరదు నీదు భక్తియను సు
ధాస్వాదనంబు సేయని వారలకు కలలోనైన మోక్షంబు చేకూరదు గావున
నీదు భక్తులెవ్వరో వారలే ముక్తులని బల్కుదురు సంశయంబు లేదు రాఘవా
యీ కైవల్యసుఖంబుల [illegible] యెక్కి [illegible] మో

ఈ హేతువునకీయ్యెడ సాధుసాంగత్యంబు ప్రసిద్ధంబని పురాతనయోగికథి
తంబుగావునననదియువశ్యకర్తవ్యంబట్టి నామం బెవ్వరికగునంటే॥ ఉ॥ నిర్మమ
లెల్లనుంవిడిచి కామములఁ బెడసిన భక్తిచే। నిర్మలులై సుఖాసుఖవిసర్జనభా
వమలేఁ తుల్యులై ధనమును బూనినిస్పృహయు దాంతము శాంతముగల్గు వా
రలో। భర్మకిరీటకుండలకృపాకర దాల్తురు సాధునామముల్॥ గీ॥ మరియునమ
చిత్తులనుసంగవిరహితులును । సర్వదాబ్రహ్మతత్వమల్ సత్యమాది । గుణ
గరిష్ఠులుగి జితేంద్రియులు జేన। నైనమునమునందువారుపట్లసదగుమురు ॥ సీ॥ అట్టి
వారలతోడనధికసాంగత్యంబునీసిభాగ్యముచేత వెలసెనేని । జనియించునీక
థాశ్రవణకౌతుకమంతముఖ్యసనాతనమూర్తివైన। నీయందుభక్తియుబా
యకుండెడునట్టిభక్తిచేలభియుందుప్రబలమైన । విజ్ఞానమిదిభక్తివిధము పురా
తనయోగిసంమతముసర్వోత్తమంబు । గాన శ్రీరామ ప్రేమలక్షణముసంగ।
బరగునీపాదభక్తియు హరిసమాగ । మంబెయనదగు సత్సంగమంబు రెండు।
సుప్రయత్నంబుచే నాకుసొకు గాత ॥ మ ॥ సఫలంబయ్యె భవత్సమాగమము
చేజన్మంబు మద్యజ్ఞముల్। సఫలంబుల్చిరకాలమేనువిజితస్వాంతంబునంజేయు
పు । ల్యఫలంబియ్యెడ నీపదార్చనము నిత్యానందగోవిందస । ర్వఫలప్రా
పక దేవ దేవ కరుణా వారాశి సీతాపతీ ॥ ఉ ॥ దేవనసింపుమింక భవదీయసతీమ
ణితోడనాడుచి। త్తావరణంబునందుభవదంఘ్రియుగస్మృతియల్లకాలముల్॥
శ్రీవర నాకుబాలుపడ సేయుముకాయముమామకాపరా । ధావళియుంచున
వ్విఘురమావిభుచాలనుకించిమానియున్॥ వ॥ తొల్లి మహేంద్రునిచేత రావ
ణంబు సంస్థాపితంబగు నొక్కమహాధనువును నక్షయ తూణీరద్వయంబు
ను రత్నభూషితంబగు ఖడ్గంబును సమర్పించియిట్లనియె రామచంద్రా భూ
భారభూషితంబగు రాక్షసమండలంబెల్లం దెగటార్పు ము మాయామానుష
రూపంబున నవతరించిన కార్యంబుదీప్పుమిచ్చటికి రెండుయోజనంబుల దూరం
బున గోదావరీతీరంబున పంచవటియను పేర దివ్యకాననమండితంబగు నొక్క
పుణ్యాశ్రమంబుగలదచ్చట శేషంబగు వనవాసకాలంబు వెడలింపందగునచ్చ
ట దేవమానవసుఖావహంబులగు కార్యంబులనేకంబులు మీచేత సేయంబడు
గానగర్తవ్యంబనిన ॥ మ ॥ ఘనతత్వార్థసమన్వితంబుగ వెలుంగన్ కుంభ
జన్ముండొనర । ర్చినసుస్తోత్రము నాలకించి విభుడా శ్రీమంతుడాలోకలో। చను
డత్యంతముదంబునం మునివరుం సంభావితుం జేసిపి । డ్కొనితద్దర్శితమార్గమ
మం బువెడలెన్ ఘోరాటవీ మేదినిన్॥

—✻శ్రీరాముడు పంచవటీతీరంబునకేగుట.✻—

క॥ అనుచు పురత్రయదమనుడు। తనవామాంకస్థయగుచు సదుసుమా।వనితకెరుగింపుచు నబ్జానుమరలగ రామచంద్రుకృతకార్యంబుల్॥

వ॥ ఇట్లు సీతాలక్ష్మణ సమన్వితంబుగ నతిదుర్గమంబగు నమ్మహావిపినం
బునంజనుచు నొక్కయెడ పర్వతశృంగంబు భంగి నున్నవాని నతివృద్ధుజ
టాయువుంగనంగొని యిదియేమియని విస్మయంబున రామచంద్రుండు త
మ్మునకిట్లనియె. సీ॥ కాముకకంబింముల కృష్ణమనమునం గలనొక్కరక్కసుడుబడి
యున్నవాడు। బరిమాతుకననినన ప్పలుకులు విని పక్షిరాజు మహాభయభ్రాం
తుడగుచు। నోరామ యేవధార్హుడగాను విగులమి సంద్రికిసఖుడ భద్రంబు
మీకు! దనరు నేను జటాయువనుగృధ్రజాతుండ మీకు నుప్రియముగా వెల
గు వేడ్క। నిందు వసియించియుంటి మీరెన్నడైన। వేటలాడంగ జనిన యవ్వే
ళయందు। సీతలోకైకమాత నా చేత సుప్ర। యత్నమున చాల రక్షితయగు
నిజంబు॥ వ॥ అనిన విహంగపుంగవు వచనంబులకు మందహాసంబుతోడర
ఘునందనుండిట్లనియె॥ సీ॥ పక్షిసత్తమ నీవు పరమసాధువు వల్ల నేయుము వత్ప్రి
యంబియరణ్య। మందు మాకు సమీపమందు నిల్వుము దూరమున కేగకుమటం
చు మనుజవిభుడు। వనితయు ననుజన్ముడును గూడ నడువంగ గౌతమీతటమున గ
లుగు పంచ। వటి జేరి కడు గుణవంతుడౌ లక్ష్మణు చేత శాలలు రెండు సేయబన్ని।
మనుజసంబాధరహితమై మహితమగుచు। జాహ్నవికి యుత్తరమున విశాల
మయిన। యువ్వనంబున జనకకన్యావిభుండు। నిలచె బలభేదిదివమందు నిలచు
నట్లు॥ వ॥ ఇట్లు రంభాపనసచూతాదిఫలవృక్షసమాకులంబును రోగవిరహితం
బును పవిత్రంబునునగు నయ్యాశ్రమంబున విద్వాంసుండగు లక్ష్మణుతోడ జన
కనందనకు వినోదంబు గల్పించుచు సుఖంబుగ రామచంద్రుండు వసియించెన
వ్వేళ సౌమిత్రియు ననుదినంబును కందమూలాదులు సంపాదించుకొని సీతా
రాములకు సమర్పించుచు ధనుర్బాణంబులు పూని జాగ్రతతోడ రాత్రులయం
దంతట గాచియుండుచు రామసేవాతత్పరమానసుండై యుండెనప్పుడు॥ సీ॥
వారు మువ్వురు గౌతమీవారియందు। ననుదినంబును స్నానంబు లాచరింతు।
రవని నడనయనుగమనాగమములు। సేయుతరి రాఘవుల నెడబాయకుం
డ॥ వ॥ మరియు నారామానుజుండును ప్రీతచిత్తుండై యనుదినంబును గో
దావరీజలంబులు దెచ్చియున్న కువదినేకవలయు నెడల రేయిబగళ్ళనోసం
గుమనుండు నిట్లు మువ్వురునవ్వనంబున నివ్వటిల్లు సుఖంబులం గొంతగాలంబు

గడపిరంతలక్ష్మణుండు ॥ సీ॥ ఒకపాదుగూర్చున్నయోగముద్రాన్వితుశాం తాదిలక్షణుదాంతుధీరు । నానందసాగరుఁడవ్యయు నిరపేక్షుమాయావిదూరుఁడగ్రముసుశీలు । సద్వైతుఁడనుకూలుఁడజుసర్వభూతస్థుభవు రాఘవసార్వభౌముఁజేరి వినయంబునను హస్తవనజంబులను మొగడ్చి కరుణాకరాద్యశంకర మహేశ। దేవరఘునాథమీచేత దెలియనిచ్చ । గలదు సమ్మతమయిన మోక్షంపు తెరువు। వాయడను చాలదయయుంచి మాయయెల్ల । బాపుటకు దీనిబల్కు సంక్షేపముగను॥ వ॥ రఘువల్లభ నీకంటె నొండొరులు బల్కువారలుగను పడరు గావున భక్తివైరాగ్యశేషంబును విశేషజ్ఞానసహితంబును నగుజ్ఞానంబు నానతివలయు నని లక్ష్మీవల్లభుండగు నారఘుకులోత్తముండు సుమిత్రానందను వినయభాషణంబులకు సంతసించి సదయుండై యిట్లనియె॥

—*శ్రీరాముడు లక్ష్మణునకు బ్రహ్మోపదేశం బెఱింగించుట*—

ఉ॥ తమ్ముఁడ నీకు బల్కెదము దమ్మునఁ జొప్పడ నుత్తమమ్ము గో। ప్యంమ్ములకంబె గోప్యమైన దైన దీని నెఱింగి బారగా । జింముని కల్పవిభ్రమము జెప్పెదనీకది నేడటంచు మో । దంబున బల్కె రాముడరిదానవగర్వవిరాముడప్పుడున్॥

వ॥ సౌమిత్రి యాకర్ణింపు మేదిగారణంబున జ్ఞేయుండగు పరమాత్మ నెఱింగి దుఃఖంబులవనరుండు విడువంబడు నట్టికారణంబున ప్రథమంబ మాయాస్వరూపంబును తదనంతరంబ జ్ఞానసాధనంబును నంతయాత్మస్వరూపవిజ్ఞానవిషయికంబగు జ్ఞానంబును బల్కెదనింక ననాత్మయగు శరీరంబున స్థూలోపాంక్యాత్మోపామనుట రాది గాగలయాత్మబుద్ధులెవ్వి గలుగునవి యేమాయయనంబరగునంమాయవలననే సంసారంబు వడచురవికులనందనా విక్షేపావరణంబులనమాయకు రెండురూపంబులు పూర్వంబ నిశ్చితంబులయ్యె నందు మొదటిదె యగు విక్షేపశక్తివలన స్థూలసూక్ష్మాదిభేదంబులలింగాది బ్రహ్మపర్యంతంబును జగంబు గల్పింపంబడియె రెండవదియగు నావరణశక్తియఖిలవిషైకవాస్తవజ్ఞానంబును నావరించుకొనియుండు నింక రజ్జువునం దుభుజంగభ్రాంతి దోచు భంగి విశ్వంబెల్లను మాయవలన కేవలపరమాత్మయందు కల్పితంబయ్యెం గాని విచారింపనాకిక్రాంతయగను పడదు నరులచే నద్యోదివీనంబడు బూడంబడుదలంపంబడునది యంతయు స్వప్నమనోరథంబుల భంగి మిథ్యాభూతంబుల కాని సత్యంబు గాదు మఱియును దేహంబయ సంసారవృక్షంబునకు మూలంబని దృఢంబుగ బల్కంబడియె పుత్రదారాదులెల్లను తత్సంబంధంబుల గుదురు గావున నిర్వికారస్వరూపుండగు నీవుపూర్వోక్తంబగు దేహవిషయకమార్గంబునంగాక తక్కిన

మార్గంబువలన తద్బంధబులెక్కడిదట్టిదేహం బెట్టిదనిన పృథివ్యాదిస్థూల
భూతంబులయిదును తన్మాత్రలగు శబ్దాదులైదును నహంకార బుద్ధులు రెండును
జ్ఞానేంద్రియకర్మేంద్రియంబులు పదియు నింద్రియార్థంబులైదును మనంబును మూ
లప్రకృతియునుంగూడు పంచవింశతితత్త్వాత్మకంబై క్షేత్రంబనియు దేహంబని
యుం జెప్పంబడు వెండియు॥ గీ ॥ అట్టిదేహంబునకు భిన్నుఁడగుచున్న । యము
లబ్బారంయకరమాత్మ యనంగ జీవు । డలరుత జీవవిజ్ఞానమందు ముఖ్య। సాధనం
బులు వినుము లక్ష్మణకుమార ॥ వ ॥ జీవుండనినను పరమాత్ముఁడనినను కోకిలపిక
యనుశబ్దంబుల భంగి పర్యాయపదంబులు గాని జీవపరమాత్మలకు నొక్కింత
యు భేదంబు లేదు నిజంబు ॥ సీ ॥ పరగహ్వాద్యాకారయభక్తులయందు సద్గురుసే
వ హింసాదివిరహితంబు । స్థిరత సత్క్రియలందు నిరహంకృతియు మానదంభ
వర్జనమును తపము పుత్త్ర । దారాదులందును ధనమందు నాసక్తి బారయ విజన
సంఘవిరహితమగు । శుద్ధదేశమున నిల్చుట పరాత్మేహాదిసమానమిష్టానిష్టస
మత శాంత । మితరమతి లేక సకలవ్యాప్తితు నిన్ను । దెలియుటయు ప్రాకృ
తులతోడ గలయకునికి। గలుగ గలుగును జ్ఞానంబు గలుగకున్న । గలుగదది సిక్క
మిబ్భంగి దెలియు వత్స ॥ క ॥ మరియును బాహ్యాభ్యంతర । పరశుద్ధియు వేద
పాలభావజ్ఞతయుఁ । బరిహావిషయాధులభవ । మరణావ్యాలోచనంబు మా
నగవలయుఁ ॥ వ ॥ సర్వకాలంబుల నవక్రతయు వాఙ్మానసంబుల దండించుట
యు న్యాత్మజ్ఞానంబున నెల్లయెడల నుద్యోగంబును గర్తవ్యంబును ॥ గీ ॥ ఏమనః
ప్రాణబుద్ధ్యహంకృతిశరీర । ములవిలక్షణుఁడను నిత్యబుద్ధశుద్ధు । డను చిదా
త్మనటంచు దార్ఢ్యముగ నెట్టిజ్ఞానమునదోచు నది యొప్పు జ్ఞానమనగ ॥ వ॥ అవ్వి
ధంబు సాత్త్వికభావంబునం గాని విజ్ఞానంబు నలభియింపదు ॥ సీ ॥ అనపావృ
తుండునై యాబ్రహ్మతనకన్యులగు దేహాదుల వెలుగజేయు । స్వప్రకాశంబు
న సత్త్వసంపూర్ణుండు బుద్ధ్యాద్యుపాధులబారయడొక్క । డద్వితీయుండు స
త్యజ్ఞానముఖలక్షణాంచితుండును ద్రష్ట యవ్యయుండు। పరిణామముఖ్యషడ్భా
వవర్జితుడు విజ్ఞానంబునకునైన గానబడడు । స్వప్రభువు సంగరహితుఁడాచా
ర్యశాస్త్ర । కథితముల నెప్పుడిట్టివిజ్ఞానమమర । నయ్యెడను జీవపరమాత్మలం
దుగలుగు। మూలమయిన యవిద్య నిర్మూలమవును ॥ వ॥ అదిమొకార్యకరణంబు
లతోడ చిదానందాత్మకుండగు నప్పరమాత్మయందు లీనంబగు జీవుండు పర
నంతుండగున వ్వేళ పరమాత్మ యెరుగంబడు గావున నయ్యైరుకయే ముక్తియ
నంబరగున దియు బంధరహితుండగు పరమాత్మయందు నౌపచారికంబనంబడు

గానియథార్థంబు గావున వినుము ॥ ఉ ॥ స్థిరమతి నెవ్వరైన మదిజీవపరేశవినిర్ణయంబు తా । రెఱిగిరయేని జెందుదురు హీనశుభావహ నిత్యముక్తవి । స్ఫురదురుసేవితంబగుచు సొంపు వహిల్లు పదంబు గానఘా । స్ఫురత్కులపుత్ర నీకెఱుంగగా గణుతించి తివిల్పు నెమ్మదిన్ ॥ వ ॥ పరమాత్మస్వరూపుండనగు నాదైవమోక్షస్వరూపంబును ॥ గీ ॥ జ్ఞానవిజ్ఞానవైరాగ్యసంయుతంబు । తిమిరమున గానుపించని తెరగు నాదు । భక్తిహీనున కెఱుగంగఁబడదు తెలియ । బడును భక్తునకిల పట్టబగటికరణి ॥ వ ॥ ఇదియునుంగాక యొక్కింత నాదు భక్తియునుం గలుగవలయు యాథార్థ్యంబు బల్కెద వినుము ॥ సీ ॥ సతతంబు మద్భక్తసాంగత్యమును దివ్య సేవమామభక్తసేవనంబు మొనసి యేకాదశి మొదలగు మత్పర్వములను పవాసానుమోదనంబు । మత్కథాశ్రవణసంప్రీతియు తద్వ్యాఖ్యానతత్పరముల నిత్యతత్పరతయు । మత్పూజయందు సమ్యగ్నిష్ఠయును దివ్యనామానుకీర్తనప్రేమయిట్లు । సంతతంబును గల్గిన సజ్జనులకు । భక్తి యవ్యభిచారమయి బరగుగాన । నేమితక్కువ విజ్ఞానమెవరయు రాగ । మడగు సుజ్ఞానియగు ముక్తుడగు నిజంబు ॥ వ ॥ భక్తిచేత నఖిలంబును వేగంబె చేకూరుం గావున నీవు సేయు ప్రశ్నవలన సంతయు నాచేత బల్కంబడియె నీమార్గంబు నెవ్వడే నియమనంబు జేరిచి వర్తించునతండు విగతకల్మషుండును భక్తిభాజనుండునగు మరియును ॥ గీ ॥ నాదుభక్తి లేని నరులకు దెలియంగ । బలుకబోలదింక బలుకవలయు । బిలచియైన నాదు ప్రియభక్తులకు సుమి । భ్రాతనూజ విమలతపస్తేజ ॥ క ॥ ఎవరైన నిదిసిద్ధాంతము । ప్రవిమలమతి వినినవారు పఠియించిన సిద్భవపటలధ్వాంతము విడి । శివకరమగు మోక్షలక్ష్మి జెందుదురనఘా ॥ ఇంత బల్కనేల వినుము ॥ మ ॥ అతిశాంతాత్ములు మత్పదాబ్జయుగసేవాసక్తులున్ భక్తులా । తతవిజ్ఞానులు యోగులైన జనులన్ దర్శింపుచున్ సంతతో । ద్యతచిత్తంబున నామసేవయనుచుం తద్భక్తసేవాకరం । స్థిరమౌ మోక్షము వానికెయ్యెడల నేదీపింతు హృద్వీధిన్ ॥ గీ ॥ సంశయము లేదనుచు భానువంశతిలకు । డనుజుతోడుత నాసచ్చిన తెరంగు । శైలసుతతోడ బల్కె కపాలపాణి । భూరికరుణాంతరంగ స్ఫూర్తినంగ ॥

—*శ్రీరామునికడకు శూర్పణఖ వచ్చుట*—

సీ ॥ హరుడద్రితనయతో మరల నిట్లనియె నక్కాలంబునను మహాగహనమందు । జరియించు నొకమహాసత్వయా రాక్షసలలన జనస్థాననిలయ కామ । రూపిణియది యునేర్పుగను తానొకనాటివేళ గోదావరీవిమలపులిన । తలము

నదిరుగుచుజలజవజ్రాంకుశాద్యనుపమ శుభరేఖలమరియున్న । సర్వలోకప
మస్కృతుచరణయుగము । గాంచితత్పాదసౌందర్యఘనతకెంతొ । భ్రమ
సియాజాడజనుదెంచెపంచవటికి । మెల్ల మెల్లనరామసమీపమునకును ॥ ఇట్లు
జనుదెంచియప్పుడు॥ చ॥ కనియెరమాసతీశుజనకక్షితిపాలసుతాసమేతు । పా
వనభసితాంగరాగునభవప్రభునిత్యసువర్ణవర్ణసం । జనకజటాకిరీటభాసు
చండపరాక్రమునాదితేయమ । దక్షురతినాథసుందరుని రామునియుపృథు
విశాలవక్షునిన్ ॥ మరియును॥ గీ॥ అబ్ధిగంభీరునవ్యయునచలుననుప। మా
నునీలాంబురుహపత్రమహితనేత్రు । నబ్జకంరు నమానుషనశుభచయుని।
రాముశ్రీవత్సచిహ్నాతురామునగనియె ॥ వ ॥ కనుంగొని కామవిమోహి
తయైయారక్కసిరాఘవుంజేరనరిగియిట్లనియె॥ సీ॥ ఎవ్వరివాడ వీవెవడవీ
యాశ్రమంబునజటావల్కలంబులుధరించి । యేలచరించెద వెద్దిసాధించెద
వెరిగింపునాకు నేనెనయరాక్ష । సినికామరూపిణి జెప్పెద పేరుశూర్పణఖ
మహాత్ముడురాక్షసేంద్రు । డయినరావణునకనుజన్మనిమ్మహావన మన్నిశా
చరవల్లభుండు। నాకొసంగెనుముసిభక్షణంబెజీవ । నముగనుండెదనీదండక
మునతంము। డైనఖరుతోడనీతెరంగానితంము। తెలియగను వేడెదనువజాన్య
త్రిలకయనిన ॥ ఉ ॥ దానికీ రాముడిట్లనియె దానవి రామసమాఖ్యున్నయో।
ధ్యాన్నపనందనుండజనకాత్మజమత్ప్రియభార్యసీత।యింమానినిలోకసుందరి
సమంచితలక్షణుడైనలక్ష్మణుం । డౌను కనియ్యుడౌ ననుజుడారయ నాకు
త్రిలోకసుందరీ ॥ వ ॥ వజ్జవకునానతిదలయిడివనంబునకువచ్చితినిప్పుడెట్యా
దినాకునీచేత సేయవలయుపని దానిసెరింగింపుమనిన నదియు రామచంద్రు
వాక్యంబులువిని కామార్తయైయిట్లనియె॥ గీ॥ రంమునాతోడరామవనంములం
దు । శైలములయందుమరుకేళిసలుపుమిపుడు । నిన్నువిడజాలకామంబుని
లుపజాల । తడవుసేయకుమనిననద్దాశరథియు॥ వ॥ కీకంటజనకనందననవ
లోకించుచుమందస్మితాననుండైయిట్లనియె ॥ సీ॥ కళ్యాణియిదె నాకుకాం
తయెన్నడువిడియుండనియదియెట్టులుందువీవు। సవతిదుఃఖముచేతజనుముల
క్ష్మణుడునాతంమునుమిగులసుందరుడునీకు । దగియుండు నాతనిమగనిగావి
హరింపుమనినయద్దానవియట్లరామ । సోదరుకడకేగిసుందర నీయన్నయా
నతిచేపతివగుమునాకు । వెడలుదమువెమ్ముఖలదింకతడవురమ్ము। మనినగత
మోహుడగురాఘవానుజుండు । రానిపలుకులువిసిపల్కెమాపతివి । నీవు
నీకునునేల్లయినపల్లవ్రనినుము॥ క॥ ఏసీతాపల్లభునకు । దాసుడనను జెండదే

నిదాసివగుదువి । ట్లాసపడకమ్మహామహు । జేసుకొనుమునీదుసేవజేసెద
యేను ॥ వ ॥ నాకుభార్యవగుకంటె దుఃఖతరంబులేదు వేగంబయ్యంమ
హాత్ముకడకు నడువుమతండఖిలేశ్వరుండగు రాజతిలకుండు గావున నీకును
మంగళంబుచేకూరుననిన నదియును దుష్టమానసయై మరలరాఘవుసమీపం
బునకుంబరచిక్రోధంబుననిట్లనియె ॥ ఉ ॥ ఏటికినన్నుద్రిప్పెదవు యీగతి
తోననవస్థితుండవై । మాటికిజూడుమిప్పుడొకమాత్రన నోటికిముద్దజేతునీ।
బోటినటంచుఘోరమనుభూమునకైపైగమకింపగోనె। దోషాటినిబట్టిముక్కుచె
వులవ్వ్యేడలక్ష్మణుడాత్తఖడ్గుడై॥

—శూర్పణఖలక్ష్మణునిచేతభంగపడిఖరదూషణాదులజేరి మొరపెట్టుట.—

ఇవ్విధంబున॥క॥అలఘుపరాక్రముడగురఘు కులతిలకుడులక్ష్మణుండు
కొంకకసీతాలలనావిభునానతితన। చెలువడచినఘోరరవముసేయుచునది
యుక॥ వ॥ భయంకరంబుగనెత్తుటంజొత్తిల్లు మేనితోడపరుషాక్షరంబులు
పల్కుచునేన్చుచుందారి ఖరునికొల్వునంబడిన నిదియేమియని ఖరతరాత్మ
తుండగునారాక్షసుండడుగ॥ చ॥ ఎవడుయమాలయంబునకు నేగుతలంపున
క్రొవ్వినీకునే। డవమతిజేసెబల్కుమిపుచార్చెవనంతకతుల్యుడైనని । కుక్కవ
మననతపాచరియుకొంకకనిట్లనెతోడలక్ష్మణుం । డవనిజనూజయున్నడువ
నాయతబాహుడొకండులీలతోక॥ వ॥ దండకంబెల్లనిర్భయంబుసేయుచు
గోదావరీతటంబుననిలచియున్నవాడువెండియు ॥ గీ ॥ వాడురాఘవుండువా
నిపంపునవాని । యనుజుడిట్లుజేసియనిపెనన్ను । నీవుకువజుడవుట నిక్కం
పుపోటరివైనవానిబింకమార్చిరమ్ము ॥ వ ॥ లెమ్మువారలందెమ్ము తద్రక్తపా
నంబుజేసియానుదుమనదులందిసమొదగాదని ॥ క ॥ మ్రొక్కినొండెవసనఖరు
డు । గ్రతపదునాల్గువేలరక్కసులనతి । ప్రతిభులసన్నద్ధులరై । యతిశీ
ఘ్రమెవెడలుడనుచునానతియిచ్చెక ॥ వ ॥ ఇట్లుభీమకర్మణులగురక్కసులం
గొనుచునాహవకాంక్షచేతఖరుండును త్రిశిరుండును దూషణుండును దండ
నాయకులైనానాప్రహరణాయుధంబులు కరంబులబట్టియుక్కుమెట్టునార్చు
చురామనివాసంబుచేరంజనుదెంచు సమయంబున తత్కోలాహలశబ్దంబాక
ర్ణించి భగవంతుండగురామచంద్రుండు సౌమిత్రింగనుంగొని యిట్లనియె॥
చ॥కనుగొనులక్ష్మణాదివిజకంటకులల్లదెయేగుదెంచుటల్। మనపయిపోరుగల్గు
నికమారొక్కనియుక్కడగింపగోరెదక।జనకజదోడుకొంచునొక్కశైలగుహాక

భయమందకుండనే। పురించి ధనుర్ధరుండవయియుండుము చూడుము మత్ప్రతాపమున్ ॥ వ ॥ ఇట్లు యడనొండుబల్కంబోలదు నామీద యానగలదనిన సౌమిత్రియు నట్లే యని జనకతనయం దోడుకొని గహ్వరంబుకడకుం జనియె నంత॥ సీ॥ శ్రీమంతుడగునట్టి రామచంద్రుండును పరికరంబెల్ల నేర్పడగఁగట్టి। యతినిష్ఠురంబగు నాత్మకోదండంబుగొని యుత్తమశరంబులెనయనట్టి। కవదొనల్ మూపునఘటియించి సన్నద్ధుడై ల్వనప్పిశితాశనులను। బలువికినొక్కపెట్టబరతెంచి చిత్రవిచిత్రాయుధములును శిలలుపాదపములుబల్విడి రామునిపైబరుపనాటి। నెల్లలీలచుపోలెతే తేశుడర్థ। చంద్రసాయకములనిముసంబులోన సరికెతిలలట్లు తునకలై ధరణిబడగ॥ ఇవ్విధంబున ॥ చ ॥ నడుమనత్రుంచివింటబలునారినిగుడ్చిచు హైగ్రకోపుడై। పిడుగులబోలు బాణములు పేర్కొని వైచినభీకరంబులై। కడుపులుసించివక్షములు గాడి శిరంబులుడుచ్చి ప్రాణముల్। వెడలిచితొమ్మిదైదునగు వేలనిశాటులతచ్ఛరాశులన్ ॥ వ ॥ ఇట్లు ప్రహరార్ధంబులోనఖరదూషణత్రిశిరులతోడ సౌసైన్యంబు హతంబుగావించె నంతలక్ష్మణుండును ॥ చ ॥ జనకజదోడి తెచ్చిరఘుసత్తముముండనిల్చిప్రమొక్కెయు। ద్దనుజులనుక్కడంచుటకు తద్దయు విస్మయమందె భామినిం। దనయుతవిద్యుగాత్రశరతాడనపీడనహస్తపంకజం। బుననిమియింపజేసెనగుమోమున రాముని గౌగలించుచున్ ॥ అంతశూర్పణఖయు॥

—*శూర్పణఖ రావణునికడకుజని దుఃఖించుట.*—

చ॥ పలువురు రాక్షసోత్తములపోరబలుల్ రఘునాథసాయకా। వలిమునమగ్గుటల్ గనిఘనంబుగ నేడ్చుచు బారిలంకలో। పలకొలువాడశానసభక్ బడిరేడ్వగవాడుశోకవి। హ్వలయగుచెల్లెలింగనిరయంబున దగ్గరికేలువట్టుచున్ ॥ గీ ॥ లెమ్ములెమ్మెవ్వడమ్మనీకిటువిరూ। పమ్మొనర్చెవానిబల్కుయమ్మ। వరుణుడో కుబేరవాసవులో భస్మ। మాత్రు సేతునిమిషమాత్రమునను॥ క॥ అననదియుబలెక్కె రావణ। వనితాసక్తుడవు మద్యపాయివిభువి నై। ట్లనదగు నిన్నుదొరయని। వినుఖరదూషణముఖాత్మవీరులు గడిసెన్॥ క॥ పదునాల్గువేలు మడిసిరి। పదపడి రఘురాము చేత భండనమునని। కెదిరిజయించెడి శూరుడు। మదిదలపగ లేడు భూమిమండలమందున్॥ వ॥ నీవు నిచారచక్షుర్విహీనుండవు శఠుండవు ప్రమత్తుండవై యెల్లెరింగెదవిది యుక్తము కాదు ॥ గీ ॥ నారిజనస్థానమంతయు నిర్జనముగ। జేయుచున్నాడు ఆ రాజశేఖరుండు। నేను బల్కనదాకనీ వెరుగవైతి నసదశాస్యుండు క్రోధతామ్రాక్షుడగుచు ॥ క॥ రా

——॥శ్రీ రామునిమహిమ మారీచుడు రావణునికి చెప్పుచుండుట-॥——

క॥ వినుమో డిటుసీనాశము । గనుగొని యీమూలఘాత కరమగువా
క్యం । బనుకూలపు చేఁదగ్దుం । డనుదండ్యుఁడు వాఁడమితుఁడు నన్నగు నీకున్ । ఉ॥
ఆనసుధను పేరు వినినంత నెతల్లడమందు గుండెరా । కీవరకున్న దేమి యనినీత
ముచాల్యమునందు కౌశికుం । బ్రోవగ దేగుదెంచి యొక భూరిశరంబున నన్ను
జిమ్మిసం । జేవదొలంగి కూలితని సింధువునన్ శతయోజనంబులన్ ॥చ॥ అది
మొదలేను చాలభయమందుచు రామకృతంబు మాటికిన్ । మదిదలపోయుచున్
భువనమాన్యరఘూత్తము నన్నివేళలన్ । హృదయమునం గనుంగొని యదే
మనవచ్చునురాత్రు సేంద్రయ । న్విదితుని చిన్ననాటిభుజవిక్రమ మియ్యెడనో
ప్పియుండదే॥ వెండియు॥ సీ॥ దండకంబున నవ్విభుండుండు వేళల పూర్వవైరము
మనంబున దలంచ । జనితీక్ష్ణశృంగుడన్ మునివేషినౌచు తత్సదృశులనేకులు
దగిలిరాగ । జనకజాసహితు లక్ష్మణసేవ్యమానునా రఘునందనుని సత్వరం
బుతోడ । వేను దాకినం మహీశుడు గలయొక్కశరమునా పైవైవ శరనిపాత । భ
రముచేతనురమువగిలినదై జిరచిర । దిరిగివారిరాశిదరిని గూలి । నాటనుండి
యువ్వాసంబునను న్నాఁడ । సిల్లువదలి మంగుళతల్లడమున॥ క॥ ఏవేళ మదిని రామ ।
త్మావరు మరుపుగన క్రూరసర్పము గళమం । దావృతమానరునకు బలె । రావణ
కంటికిని నిదుర రాదింతైనన్ ॥మరియును॥ గీ॥ రాజరత్నరమణిరథముఖ్యరేభా
దులగు పరాశిని వినిన యుప్రభు రామ । డదె యెదిర్చె ననుచు బెదరు దోఁచు
గాన । విడితి బాహ్యకార్యవితతినెల్ల ॥ వ॥ మరియు నితరంబుమాని యా రామ
చంద్రునినామంబును మనంబున చింతనంబు సేయుటచేత నిద్రావృతుండ
నయినను స్వప్నదేశంబున నా రాఘవుండు సమాగతుండగునట్లగుటీ వేళ నవ్వి
భుంగాంచి జగ్గిలి మేల్కాని విగతనిద్రుండనౌదు దశకంధరా నీవును రామచం
ద్రునెడనాగ్రహంబుమాని గృహంబునకుం జనుము ప్రయత్నంబునం బెక్కు
దినంబులు రాక్షసకులరిబురక్షింపు మవ్విభుండు మనంబునం దలంచె నేనిమన
చెల్ల నశియించు నెల్ల నిక్కంబు గావున ॥ గీ॥ నీకు హితములుగను నేను బ
లికిన పల్కు । లాదరించి హరిపరాత్మునందు । వైరబుద్ధిమాను మారఘుపుత్రుం
డు పరమకారుణికుడు భక్తివలన॥ వ॥ అదియునుం గాక మునివాక్యంబులవల
ననికార్యరిబశేషంబు నెరింగినవాఁడనెట్లనిన తొల్లిటియుగంబున పరమేశ్వ
రుండగుహరి బ్రహ్మదేవుచేతనర్చితుండై నీకెద్దియీప్సితంబు దాని నొసరించెద
ననినయీపతు దానసుపలన విందలోచనమహా ప్రభూనీవు భూతలంబున మా

సుష దేహంబున దశరథాత్మభావంబు నొందితడవు సేయక లోకకంటకుండగు ద
శకంఠుం బరిమార్పు మనుచు బల్కెం బడి యప్పుడు॥ శా॥ మాయామానుషమూ
ర్తిఁ జేతమునలక్షమదీక్షం బనారాయణుం। డీయారణ్యమహీతలంబునకు నే డే
తెంచెనిక్కంబు తం। డ్రీయీమాటలు నమ్మి మిమ్ము మని మారీచుండు బల్కెంగ
దై। తేయాధీశుఁడు మించు కోపమున దేదీప్యాత్ముడై యిట్లనున్॥ క॥ సముద్రుం
పగ పరమాత్మయ। వనజజు చే ప్రార్థనంబు వసి మనుజుడై। బనుపడిన నేల
విడుచును ఘనతర బాణముల మేను ఖండింపకిలన్॥ కాపున నతి ప్రయత్నంబున
గీ॥ అవనితనయ దెత్తుఁ ద్విభుఁ జేసిల్లి। పరమపదము గాంతు వెరవకీవు। మృ
గమవగుచు నతని మృగశాబకాక్షి నా। నాకందజేసి సుఖము నందియుండు॥ వ॥ అ
టుగాక యాహవంబున నా రామచంద్రు నేనజయించితి నేని నిర్భయుండనై
జానకిం గైకొందు మరియు నివ్వేడ॥ గీ॥ అడ్డమాడవలువదగు సత్యసంకల్పు। డీ
శ్వరుండు విష్ణుమేలకలుగు। నంమహానుభావుఁడాత్మదలంచిన। కార్యమునకు
వేగ గదలుమిపుడు॥ వ॥ వెడలి నీవు నుచిత్రమృగరూపధరుండవై యాశ్రమం
బునకతిదూరంబుగ సలక్ష్మణుండగు రాఘవుం గొనిపోయి విడిచి పూర్వప్రకా
రంబున సుఖంబుండుమి య్యెడ నైఋత్యదిశయైన సించుక నాకుభయంబు గలుగునట్లు
బలికితివయేని యీసమయంబున నిశ్చికరవాలంబు చేత నరికివైచెద నిస్సంశ
యంబనిన మారీచుండు నతద్వాక్యంబులాకర్ణించి తనమనంబున నిట్లని చిం
తించె॥ క॥ ముంచినను రాఘవుడు సంహరించె నేని। యిపుడ ముక్తుండ నౌదు భ
వార్ణవమున। నటులగాకున్న బలుకష్టుడైన వీని। చేతజచ్చిన నిరయంబు సిద్ధ
మనుచు॥ వ॥ రామచంద్రునివలన మరణంబు నిశ్చయించుకొని వేగంబ లేచి
రావణుంగనుంగొని లంకేశ్వరా నీయాజ్ఞయొనరించువాడ ననుచు బలికియం
తయరదం బెక్కి రామాశ్రమాభిముఖుండై చని దూరంబున॥

—*మారీచుడు మృగరూపంబున సీతకగుపడుట.*—

సీ॥ జాంబూనదంబుతో సరియైన దేహంబునందు తెల్లని రౌప్యబిందుకలును
మణిఖురంబులు నీలమాణిక్యవయనం ఘనముల్ సద్రత్నతుల్య విషాణములును। ము
ద్దుగులెక్కెడు పిన్నమొగమును మెరుపుల గమిమించు తనుకాంతి నమరి సీత। క
గుపడునట్లు మాయామృగాకారుడై యుప్పిపినంబున నాఖలుండు। నిలుచును
దుముకునటులుసిటులు గంతులువైచు। పూరిగరచు బెదరుఁ బొంచుదుముకు। మరి
యుదత్స్వభావమాగక మాల్జూపుచు। భ్రాంతి పరచె రామకాంతనపుడు॥
క॥ అనుచు మహాదేవుడు మా। వనిత కెరుగించె లోకపావనమగురా। ముని

చరితములఖిలమునిజీవనగంగాజనకచరవైభవరంగా॥ వ॥ మరలనిశాకరక
ళావతంసుండగేంద్రనందనతోడనిట్లనియె రావణచేష్టితంబిట్టిదగు వేళరా
మచంద్రుండును ॥ ఉ ॥ ఆవిధమంతయుం దెలిసియయ్యెడనీసుతతోడనిట్లనెన్।
యోవనజాక్షి పత్త్రిముఖుడాన్యనభిక్షునిభంగి రాగలం । డీవును నీస్వరూప
ముగనిచ్చటఛాయనునుడించిభక్తిచే । పావకువంగనిల్వుమొకవత్సరకాలము
నంతమీనటన్॥వ॥కల్యాణీ రావణవధానంతరంబున పూర్వోక్తప్రకారంబున
నన్నుంజెందెదవనిపలికిన ॥ క ॥ వినిరామోక్తక్రమమున । నొనరించిహుతా
శునందునొగిలియ్యంబట్యూననటమాయాసీతయు । కనుగొనిమెసురంగశా
బకంబతివేడ్కన్ ॥ ఇటులమాయాకల్పితంబగునామృగంబునిరీక్షించినవ్వ
కొనుచురామచంద్రుంగడిసివినమాన్వితయయియిట్లనియె॥ చ॥ కనుగొనురా
మచంద్రయిదెకాంచనరత్నకురంగసాబకం । బనువుగసంచరించెడు దయా
మతినన్గరుణింతువేనిస । య్యనవధితోడితెంమనినసంములు విల్లునుబూని
యేగుచో।ననుజునితోడనిట్లనియెనాదశకంధరవైరిపార్వతీ॥ వ॥ లక్ష్మణానీవి
క్కడనేమరకసాధ్వియునసిందితయునుమద్రక్షణాపల్లభయునునగుసీతనతిప్ర
యత్నంబునంగాచియుండుము మాయావంతులును ఘోరరూపులునునగుచు
నివ్వీపినంబున ॥ గీ ॥ కలరురాక్షసులతిఘోర కర్కశాత్మ । లనిననోయన్న
నీవేమియజ్ఞునట్లు।జనదలంతువువిడురాక్షసుడుమృగశ । రీరమూనెనిజంబు
మారీచుడిచట ॥ వ ॥ కాదేనయిట్టివిచిత్రరూపంబుసాధారణమృగంబులకె
కెవ్విధంబునసంభవించుననిన ॥ క ॥ మారీచుడైనద్రుంచెద।కూరిమిసారం
గమైనగొనివచ్చెదనం । భోరుహలోచనకిచ్చెద। ధీరతనిలుమనుచురామదే
వుండంతన్ ॥ వ ॥ లోకమోహినియుజగత్స్వరూపిణియగుమాయయేవిభు
ననుసరించియుండుపట్టిస్వీకారుండును చిదాత్మయుపూర్ణుండును నయ్యు
మాయామృగంబునకువెనుదగిలినట్లగుటకెయ్యదిహేతువనిన భక్తులయందను
కంపాసహితుండు భగవంతుండను వచనంబు సత్యంబుసేయ నదిమాయ
యనిసెఱింగియు సీతాప్రియార్థంబాశ్రీహరిమృగమాయాసంబు వహించె
నట్లుంగాకమరియొండువిధంబయినపూర్ణకామియువిదితాత్మయు పరమా
సంశయంబులేదు నీవ్రసువేగంబమనంబున శత్రుభావంబగుమౌఢ్యంబు విడిచి ప్రకృతివిలక్షుండును పురాణపురుషుండును హరియనుశరణాగత ప్రియుండునునగు రామచంద్రు సమీపంబునకుసపరి వారుండవై జనక రాజనందనం గొనిచని యొప్పించియమ్మహాత్ము చరణకమలంబులకు నమస్కరించియశుభంబులుబాపుకొనిగత కల్మషుండవుగమ్ముయిదియునుంగాక॥ చ॥ అనుదినముఁ సభక్తినిజాంతరవర్తియసౌఖ్యరూపకుం। డనుపముఁడుఁ పరాత్మయుమహాధికుడై వెలుగొందురాఘవుం। గననినయుండుదుఃఖఘనకల్పితభూరితరంగఘూర్ణితం। బనజెలువొందభీషణభవాంబుధిపారముగాంచనేర్చునే॥ చ॥ మరియునునీవొనర్చినయమర్షణకృత్యములగ్నికీలలై। పొరిబొరిగాల్పకాత్మునిపోలికనాత్మకుమేలుసేయకఁ। నరకమునందుద్రోతురిదినాయముమోక్షుయినీకుదూరము।దరికినిదోచుచేసెడువిధంబుగనుంగొనుసన్మనీషణా॥ వ॥ అనుచుబలుకునమృతాస్వాదనసమానంబగువాయుసూనుభాషితంబు వినియసురవరుండగు దశకంధరుండమ్మహా మానుండమరక్రాంతలోచనోజ్జ్వలుండునునగుచుయిట్లనియె ॥ ఉ ॥ ఎవ్వఁడురాఘవుండనగనెవ్వఁడురారవిజుండనంగవా।నవుఁడావారుండనాదుభుజసారమెరుంగవువానినిన్నుని। ట్యావని జ్జుబట్టిచంపెదబలాఢ్యులపోలికనాదుమ్రుంపరఁ। గవగొనకూసెదింతయనకాలభుజంగమహోగ్రకోపుడై ॥ ఉ ॥ పావనిబల్కెనిట్టులనిపంక్తిముఖాననుబోలనేర్తురే।నీవునుకోటిరావణులునిక్కువుబంటమోఘబాణుడా నావసుధాసుతాధిపతికించననాజ్యముబోయమండున । ప్పావకుభంగిరాత్రిచరపుంమండిసమీంతదైత్యులఁ॥గనుంగొని॥　　లన్న

చ॥పొడువుడివానరాధమునిపొంకమడంపుడటన్నదానవుల్। గ ట్లుచూముల్గొనుచుగ్రమ్మగనంత విభీషణుండుకా। దుడుగుడటంచు బునంగలుప్పగగన్గొనియున్నవానరుఁ । పడిగలవానిజంపబలవంతులగ. చనమై విడియే॥ క ॥ పరరాజుబట్టినీనిఁ । బొరివుచ్చినకయ్యమెట్లు ఏగాముద్దులము బొరివుచ్చుకంటెమిక్కుటు । మరయుగనొకశిక్షచేసియ చునుఁటినను ము నీవు రామచంద్రుతోడసమరంబు గాంక్షించి యింతజే యని పలుకుచు నుబంధునట్లొనరించినవీడును॥గీ॥చిహ్నముతోడబోయి బబల్కగ చట వెడలి రుసేనతోడవత్తురపుడు।పొసగుకయ్యమనిన పొ ంచితత్పుత్రులబట్టిచంపి నిజభటాళినప్రుడుగాంచి॥ ంచనే తెంచితినిమించు కాంక్షు పవననందనానీవొనరించుమహా

నెద। మనసంగదుఁడట్లు బలుక నగచరులంతన్॥ చ॥ వనమటు జొచ్చి యొడ్డమగు వారలనుక్కడగించి తద్వనం। బున గల చూతముఖ్యఫలముల్గొన భామజమారుతులుండుత। ద్వనపరిరక్షకుండు దధివక్త్రుఁడు కోపముతోడ భానునం। దనుసముఖంబు జేరి వననాశము చేయు నిజావమానముల్॥ శ॥ పలికి వనౌకసనాయక। దలపగనీవనము దేవతలకైన నుక। న్నులజూడబోలదది నే। డిలగూల్చిరి పవనతనయుడిటు నీసుతుఁడున్॥ చిలుకాలాభిరక్షితంబు వ్యర్థంబయ్యె॥ చ॥ అనినముదంబునొందిగన నాదురు భానుతగాకయున్నమ। ద్వన మెటుజొత్తురందులను నాయుతనూజు డెగాంచబోలునం। చనరఘువీరుడేమిజనకాత్మజబేర్కొని మాటలాడెదీ। తనరవిజుండ నెందశరథాత్మజగాంచిరి త్వత్సఖీమణిన్॥ గీ॥ పవనజాంగదులటుగాని పగిది యైన। ద్రొక్కనెతుఱరె నామధువనమునట్లు। గాననిక్కంబు గాంచిరక్కపులు జనక। కన్యనని మేనమామను గాంచి పలికె॥ క॥ మామా భయమేటికిచని। యామారుతిమొదలుగాగ నగచరవరులన్। సేమమున దోడితెమ్మన। నామాటకు సంతసించి యాదధిముఖుఁడున్॥ అతివేగుండై॥ వ॥ చనిప్లవగేంద్రులార రఘుసత్తముఁడున్ రవిజుండు మిమ్ములం। గనుగొను వేడ్కనన్ బనిచె గావున మీరరుదెండనంగ పా। వనియును నాదిగాగలుగు వానరులంబరవీధివైన తే। యునిగతివచ్చి కాంచిరి పయోజహితాత్మజుతక్కిలీనునిన్॥ వ॥ ఇట్లుగనుంగొని సుందరరామచంద్రునకు సాష్టాంగదండప్రణామంబులాచరించి నిలువంబడిరందు పవమాననందనుండు కౌసల్యానందనునకిట్లనియె.

❋ శ్రీరామునకాంజనేయుఁడు సీతావృత్తాంతము దెలుపుట. ❋

త్యం॥ సీ॥ కనుగొంటి మిథిలేశుకన్యకారత్నంబు నచటని రామయ యగుచు దరూపుఁడ పావృతుంబు చెంత మీకుశలంబు నడిగె నెమ్మది లోననుడుగ దెపుడు బంధంబువేమ రామాయనుచు నుండును దానవాంగనిలెల్లతన్ను గొలువ। కు రంబు ప్రాణంబుకై కాకగట్టురుకంటనీరునించుచు బుద్ధిని న్నెదలచు। చుండు నేబుప్రక్కతివి పాడజేసి। మీకథావళులెల్లను లోకమాత। వైనననద్దేవికెరిగిం రయాతుఁడు దేహముఁబొడగితి రామభూపాలయపుడు॥ ఎట్టులనిన॥ చ॥ ఇనకు నిబుద్ధి నెపుడునాత్మ భదాటకి ద్రుంచి గాధిపు। తుని గరుణించి గౌతముని నీకువలసిన పరమధమహత్త్వముల్। హననమొనర్చి భూతనయనందిపథంబు భజనగావింపుమదిని॥ వ॥ జేసి జనకాజ్ఞ నిజానజుడున్నమహిజయున్॥ సీ॥ బౌసంగుసంత శుద్ధత త్వాచుభవ్యనికుల కాంతనసురు చేగొలుపోయి। దినన

ధసుతునితోడను మైత్రి యొనరించి యతనికింపుగ వాలినడుగు పరచి । సంతభా
సుతనూజుడతి బలాఢ్యుల ఋక్షవానరాధిపుల భూవలయమెల్ల । నవనిజ గన
బంచెనందు నేనొకడ మద్భాగ్యంబున నులంకఁ జేరఁగ జొచ్చి । గాంచితిని రామ
భూపాలు కాంతనీచట। నాదు కష్టంబు ఫలియించి మోద మొదవె । ననిన కను
విచ్చి చూచి యవ్వనిత యిట్లు। అనియె శ్రీరామదాసుడనన చునెరిగి ॥ క ॥ కర్ణా
మృతతుల్యములయి। వర్ణింపగ బోలునట్టి వాక్యము లేసం । పూర్ణదయ శ
స్కుడు బల్కెనో। నిర్ణయము లేనిచట నిలువగ వలయున్ ॥ వ ॥ అనియు
పతివ్రతాతిలకంబు పలికిన నేనును శాఖాగ్రంబు డిగి చరణకమలంబులకు నమ
స్కరించి దూరంబున ముకుళితకరకమలుండనై నిలిచిన నమ్మహీనందనయు నా
దు వృత్తాంతంబంతయు నడుగ నేనును సవిస్తరంబుగా నెరిగించిన నమ్మకుం నే
నంతన రిందమాభవ నామాంకితంబగు ముద్రికారత్నంబొసంగిన సంతసించి
శిరంబున బెట్టుకొనిననన్ను విశ్వసించి యిట్లనియె॥ చ॥ కనుగొనవయ్య యయ్యసు
రకాంతల మధ్యమునందు భీతిచే । ఘనమగు దుఃఖమొందియిటు గ్రాగుటలింత
యునీవెరుంగగా । మనవి యొనర్పు రామునకు మారుతియుంచన యేను బల్క
తిన్ । జననిరఘూత్తముండు నినుసంతతముం దలపోయుచుండెడిన్ ॥ వ ॥ ఆ
హోరాత్రంబులు నీదు వార్త నెరుంగక ॥ మ ॥ మదిజింతింపుచు నుండు నె
ల్లప్పుడు శ్రీమంతుండు రాముండు నే। సిదె వేగంబున నేగి బల్కగనె కీశేశుండు త
మ్ముండుబల్లి। దులెవ్వానరయూథపుల్ గొలువ దోర్లీలన్ సురారాతిని న్గద
నత్ఘోణిన డంచి స్వాంకమునని క్కైకొంచు సంతోషితయై॥ గీ॥ జనెదు సాకేతపు
రికిగాపు వచ్చతల్లి యావవాలి స్పుడొసగు మయ్యవనివిభుడు । నమ్మునటులన్న
తన మదిసమ్మతించి। రమణి కరుణించి తనశిరోరత్నమపుడు ॥ వ ॥ ఇట్లు చూ
డాంతరస్థంబగు నిమ్మహారత్నంబు గరుణించి తొల్లిటి చిత్రకూటనగంబునంగలి
గునతిరహస్యంబగు కాకాసుర వృత్తాంతం బెరింగించి సాస్రులోచనయై మి
మ్మింతలంచి॥ సీ॥ అడిగితిననుము దైన్యము బాపుమనుము నాపనవిగా ముద్దులమ
రది నైన। లక్ష్మణుతోడ మూలగనాదు ఫలమిప్పు డనుభవింప చునుంటి ననుము
యింక। తమియించి మీయన్న కరుణబు ట్టెడుట్లు బల్క గదేయని పలుకుచు ను
చు। దుఃఖించె నేను తదుఃఖోపశమనంబులగు వాక్యములు బల్కగా చట వెడలి
వానివనమెల్ల పెకలించి వైచి హాని। భటులసమయించి తత్పుత్రుల బట్టిచంపి।
పురము దహియించి నీపాదసరసిజములు । గాంచ నే తెంచితి నిముంచు కాంక్ష
తోడ॥ వ॥ అనిన రఘునందనుండు సంతసించి పవననందనా నీవొనరించు మహా

త్కార్యంబులొల్లి దేవతలచేతనైననొనరింపంబడదు యింకనీకు ప్రత్యుపకా
రంబేనొనర్పంజాలనాదు సర్వస్వమ్మును గైకొమ్ము యిదియునుంగాక హరి
పుంగవా పరమాత్మనగు నాదుదుర్లభంబగు పరిరంభణంబుఁగంటి వతిధన్యుండ
వనుచు పెద్దవడవు గాఢాలింగనంబుజేసి బాష్పజలపూరితలోచనుండై య
త్యంతముదంబునొందెనను మహాదేవుండిట్లనియె॥ చ॥ అనుదినమే మహాత్ము
చరణాంబుజములు తులసీదళంబులన్ । మనుజుడుపూజసేయఁగ సమస్తశుభావ
హామైన సూగణముల్ । గనునో యట్టి రాఘవుని కార్యమొనర్చు మహత్కటా
త్కము। గనినమరుత్తనూజునకు గౌరియసాధ్యము ఇంకగల్గునే॥ క॥ అనిశివుడం
బికకెరుగిం। చినగతి విధినారదునకు జెప్పిన వ్యాసుం । డను వాత్సుబలెక్కవిను
డంచని యెను సూతుండు శౌనకాదిమునులకున్॥ క॥ మునిసముదయపాపతమో
దినకర వనజదళనేత్ర ధృతరథచరణా। సనకసనందననుతపద। వనరుహకస్తూరి
రంగవసుధాసంగా॥ పంచచామరము ॥ దిగంతసంతతప్రకీర్ణదివ్యకీర్తిశో
భితా। ఖగేంద్రవాహ సర్వలోకకంటకాసురాడహా । జగత్త్రయైకపోషణా
నుపార్యమాణసద్గుణా। దృగంతభక్తభాగధేయ ధీరరంగనాయకా॥ ❋

గద్య॥ ఇది శ్రీమోరుతోటముక్తీశ్వరప్రసాదలబ్ధకవితాపవిత్ర కోటమరాజు
భాస్కరమంత్రిపుత్ర నాగయామాత్యప్రణీతంబైన శ్రీమదధ్యాత్మరామాయ
ణంబను మహాకావ్యంబునందు సుందరకాండము సర్వంబు నేకాశ్వాసము. ❋

అధ్యాత్మరామాయణము - యుద్ధకాండము.

శ్రీరంగనాయకీముఖ। వారీరుహ సహస్రకిరణ వరకావేరీ । తీరసదన
నిఖిలధరా। భారవిధారణస్వభక్తపాలనరంగా ॥ గీ ॥ అవధరింపుము తు
హినశైలాధినాథ । కన్యకామణి కన్నులకంటె ఇంతో । ప్రేమ దక్షికోత్తబ
లికె శ్రీరామపుణ్య। కథలు సద్భక్తజనసుధానిధులు దెలియ ॥ ఉ ॥ అంతస
మీరపుత్రుడు నయంబున తాఁగనినంత రామభూ। కాంతునితోడబల్కఁగను గాం
చి ముదంబునఁ బొంగి సాహస । స్వాంతభసత్సమానులున రామరవగణములం
దునెల్లెడన్ । చింతయొనర్పఁగల్గుదురె చెండితవిక్రమదివ్యాదుఃఖియిల్॥ వ॥
అదియునుంగాక ॥ గీ॥ ఈ యకూపారమువలీళ నెవడు దాటు। లంకదగ్ధంబొ

నచ్చినిశ్శంకతోడ। మరలిజనుదెంచుగానకింకఁ జెప్పనేల । శేషమును నేఁడు
బడెనీదు చేతనిపుడు॥ అనియుఁ దిరియును ॥ సీ ॥ మిత్రకార్యంబునిబోలుభృత్యులను
చూడంగఁగలుగఁ డింకిఁక మీఁదఁగలుగఁబోఁడు । దేవుఁడిట్టులుమాకీ సేవింపుఁ డిట్టుల
వంశమువనిజగాంచుట ననిలసుతుని । చేతనిశ్చయము రక్షింపంగ బడితిమి
ద్యుతివబాగుగనేఁడువెదుకఁబడితిమో। గానభీషణమత్స్యకచ్ఛ పాకీర్ణ మహాజ
లధిబేర్కొనబుద్ధికలకనొందు । గడవశతయోజనంబుల పెనువుజూడ। నెవ్వి
ధంబునదాటెదనిందుమఃఖిని । గాంతునెట్లొకో యసినతత్క్రమమెఱింగి। భా
నునందనుఁడిట్లనిపలికెనపుడు ॥ ఉ ॥ చింతిలనేలభానుకులశేఖర వార్ధియ
నంగనెంతదు। బాణాంతపరాక్రమములు వనతాత్యర్థ జవాఢ్యులుజూడు వాన
రుల్ । పంతములాడినీవనుప పావకునయిననుజొత్తుమంచుబల్ । గంటలు
వైతురభ్యుదయకౌశలులందరునీకుఁజూడఁగన్ ॥ చ ॥ మరియును చింత కార్యగ
రిమంబులఁడంచునునట్లుగాకఁగం | గరమునఁజిచ్చునీవు పటుకార్ముక మెక్కిడనీ
ధుముందరన్। సరసిజసంభవాదులునుజాలుదురేని లువంగచింతబో । దరు
ముమునన్నిమిత్తములు తాఁ గొనితోఁచుచునన్నవిచ్చటన్ ॥ గీ ॥ గానమునకిప్డు
జయలక్ష్మిఁ గలుగునిఁకఁ।మించనవ్వార్ధిఁ దాటియూలంకఁ జొచ్చి । దైత్యుఁ డను
మును పాయంబుదలపవలయు । ననినమదిమెచ్చి వాయునందనునిఁ గాంచి॥ వ॥
పవననందనా యింకనెన్నియుఁ పాయంబుల నైనమహాబలం ఘనంబు
నిశ్చయంబైనను దేవదానవులకును దుస్సాధ్యంబగు నాలంకాస్వరూపం బె
ఱింగింపు మంతయునెఱింగి వలయును పాయం బొనరింపంబోలు ననినహను
మంతుండును కరంబులుమొగిల్చి యతివినయంబున తాను గనినంతెఱంగట్లు నె
ఱింగించు వాఁడై యిట్లనియె॥ సీ ॥ వినవయ్య రఘునాథ వనధిమధ్యంబున జను
త్రికూటంబునశైలమొకటి । యందుఁ లంకయనంగనమరావతిపురము గాంచన
సౌధములచేనదనరుచుండు । నొకనిమెచ్చి దాఢ్యంబుల లాఁకరు త్రప్పరిమిం
దుఁగలదు దానునులంకఁ గాఖ్యిగాని । బలములోనలవభాగంబడంచితియంత్ర
ముల్ పిరిచి కనచటికింక । మీఁదువిచ్చేయునవిగడతేరుగాన। వేగయుద్ధంబు
పూనుడివేళసనిన । సంతసమునొందియా రామచంద్రుడపుడు । భానుజుని
తోడ నిట్లనిపలికె రుచిర॥

——శ్రీరాముఁడు వానరసేనలసహితముగ లంకమీఁదికి దండెత్తి వెడలుట——

చ। రవిసుతయిప్పుడే మహాబలమలరంగ్రయుమాన సేనయింగలంకమైఁ గవ
యగ గానఁ ఘనశకటసన్నద్ధయగ్రముదాం । పవ్రసిగనిక్కు మొగ్గ

మునదాకొనిచంపియయోధ్యకున్మమో । త్సవముగజానకింగొనుచు సయ్యో ననేగెదనింకనిప్పుడున్॥ వ॥ నాకును మేలుగలిగెడు తెరంగున దక్షిణాంగంబులదరుచున్నయవిలంకా ప్రస్థానంబునిరూఢంబిట్లుగావున వేగంబమనసేనలవారలకుంబ యనంబుసెప్పుమవ్యూహీనులకు వెనకముందరనుభయపార్శ్వంబులనుద్దండతను శిలాపాణులైనిలిచిదండనాయకులతి ప్రయత్నంబునరక్షింపవలయు నేనును సుమిత్రాపుత్రుండును వాయుజాంగదులస్కంధారోహణంబు జేసిచనుదెంచెదము భానునందనానీవును నాతోడనేయుండుము గజగవయగవాక్షగంధమాదన నలనీలమైందద్వివిదజాంబవంతాదిభల్లూకప్లవంగసేనావల్లభులును నప్రమత్తులై బలసి జనుదెంచెదరనుచు సుగ్రీవలక్ష్మణ సహితుండై యతిహర్షంబున రామచంద్రుండునునక్షత్రగణ పరివేష్టితుండగురోహిణీవల్లభుపోలికన సేనామధ్యంబుననిలచె నాజగత్ప్రభుండు సేయునుత్సాహంబునకుననురూపంబుగా కామరూపసంపన్నులును వేదండతుల్యులునునగువనచరులాసమయంబున॥ సీ॥ వాలముల్మర్దాడువారుగంతులువైచువారుమల్లలుసరుచువారుమరియు । పాదంబులుదీసిపక్వఫలంబులుదినువారు రఘునాథదనుజూనిదివె । బోరివృత్తమనువారుధరణియీనినయట్లుప్లవగులీక్రియదన్నుబలసికొలువ । తనుకాంతియాతపంబనబాలభానునిగతినొప్పె నాజగద్ధిత్యయశుండు । మరియుసంద్రులతోకలుజరచిచరచి । శైలములుదాటియవలీలజనుచునుచు । వాసిగనుసింహనాదముల్జేశిచేశి । వాయువేగంబుననునేగుచుండిరి కపులు॥ వ॥ ఇవ్విధంబునరామచంద్రుండను పెన్నిధానంబుప్రాపైయునికిజేసిమహోత్సాహబలయియుమహారాత్రింబులు యించుకంతైనను నిలువకజనిచని॥ గీ॥ సహ్యమలయాచలంబునుసకలకానన । నములుగనుగొంచువివిధసైన్యములతోడ । జనియపారంబుభీమనిస్స్వనముమత్స్య । కచ్ఛపాకీర్ణమగువార్ధిగాంచిరపుడు॥ వ॥ ఇట్లుదక్షిణపారావారంబుగాంచి లక్ష్మణుంమనువాలినందనుండిగిమొనప్పుడు రాఘవుండు॥ చ॥ అనిలతనూజుడిగ్గిమహాత్మ జుగన్గొనియింతవట్టుచే । తనునటునట్లుజేసితమిదాటనింకనశక్యమైననీ । వునుమనసైన్యముల్గొనిమహాంబుధితీరమునందునిల్పిమీ । మనములదోచుచందములమంత్రనముల్జనిసేయుడంచనన్॥ వ॥ ఇవ్విధంబునసుగ్రీవుండునుసిత్వాకరతీరంబున సైన్యంబునుడించిదండనాయకులం గాచియుండనియోగించినవారునుమ హోన్నతరంగాఢ్యంబును భీమనక్ర భయంకరంబును నగాధసలిలంబునుగగనాకారంబునునగు మకరాలయంబుగనుంగొని కడుదుః

ఖితులై॥ క॥ మనరఘునాయకుదేవిని । గొనిపోయినదనుజునిపుడె గూల్చెద మైనన్ । వననిధిసంసారార్ణవ । మునుబోలెనపారమగుచు మొనసెన్నేటన్॥ వ॥ ఎవ్విధంబునందాటి లంకానగరంబు గాల్చెద మోయంచుందరు చింతాపరులై రామపార్శ్వంబుననిల్చిరంత నద్వితీయుండును చిదాత్మయు నొక్కరుండును పరమాత్మయు సనాతనుండుననగు రామచంద్రుండు దేవకార్యంబుకొరకు మానుషవేషంబుధరియించెంగావున మహత్తరంబగుదుఃఖంబుచేతనావృతుండై జనకరాజనందనందలంచి బహువిధంబులవిలపింపందొడంగెమరియును॥ చ॥ తనదగుసుస్వరూపమునతత్త్వమెఱింగినమానవోత్తము। ల్గవరటదుఃఖసంఘములగన్గొన తద్రఘునాథమూర్తికిం । పునమగునే యెఱుంగమినిగల్గెడు శోకములోభమోహము। ల్చెనెపడుక్రోధహర్షభయపీడలుజెందునెశైలనందనా॥ వ॥ యీయజ్ఞానచిహ్నంబులప్పరమాత్మయందునెట్టులుండుదేహాభిమానులకుంగానిలేనివారలకునునాత్మజ్ఞాన సంపన్నులకునుదుఃఖంబులులేవుబుద్ధినైర్మల్యంబున రెండవపదార్థంబు లేదనియెఱింగనేని పరమసౌఖ్యంబచేకూరునింకగాఢసుషుప్తియందు మనంబులీయందెనదుఃఖంబు ప్రాపింపదట్లుగావున నఖిలదుఃఖంబులకు మూలకారణంబు బుద్ధియయసంశయంబగునదియునుంగాక ॥ గీ ॥ నిత్యుడుపురాణపురుషుండునిత్యసుఖుడు । నధికుడునిరీహుడునుపరమాత్మయయ్యు। వెలయుమాయాగుణంబులగలసినుఖియు । దుఃఖియునురాఘవుడనంగదోచుచెలియ॥ గీ॥ అనుచువిమలాత్మయైనయయ్యచలతనయ । తోడదత్పూర్వరధ్వంసుడీడకైన। రామచారిత్రమిదియుమారమణియనుచు । బలికియవ్వలితెరగును పక్రమించె అంతలంకానగరంబునరావణుండు॥

—* రావణుడుహనుమంతునిపరాక్రమంబుదలంచిచింతించుట. *

ఉ॥ మారుతియట్లొనర్చినయమానుషవిక్రమమాత్మలోపలం । జేరిచి మోమువంచిబలుచింతతొమంత్రులజీరుపల్కెనో। శూరవరేణ్యులారయిటు జూచితిరేయొకవానరుండుకూ । పారములీలదాటిమనపట్టణమంతయు జొచ్చిభూసుతన్॥గీ॥గనివనంబెల్లపెరికియక్షునిమడియ । బాలకునిద్రుంచిపురములాంగూలవహ్ని। భస్మమొనరించిచనియెనిర్భయముతోడ । నహహయిటువంటిప్లవగులెందైనగలరె॥వ॥మరియుబలపరాక్రమ సంపన్నులరగుమిమ్మునెంబరలెక్కగొనకప్పూర్వప్రకారంబునగొప్పనంబుభంగి నపారంబగు

పారావారంబు దాటి స్వస్థచిత్తుండై చనియె మీరును బుద్ధిమంతులరు గావున
నింక మనకు గర్తవ్యంబగు నుపాయంబు విచారింపుండని వారలిట్లనిరి॥ సీ॥ పా
కశాసను బట్టి పగ్గంబులను జుట్టి కిలిపెకారాస్థలి నునుతుండు। జనికుబేరుని తోడ
సంగరంబొనరించి పోనగనైకొంటివి పుష్పకంబు। మయుడు నీదు ప్రతాప మహి
మంబునకు నోడి మెచ్చు పుట్టగ కూతు నిచ్చెననియె। కాలదండమె కింత గడనె
సేయనేక దైత్యనాయకులు నీ భృత్యవరులు। గాన శంకింప నేల యవ్వాన
రుండు। వానరుండని యుపుడు గర్వంబుతోడ। యేము పేక్షయొనర్చిన నింత చే
సె। గాక సిలిచిన బ్రతికిపోగల డెవాడు॥ అయినను॥ క॥ ఒకరొకరిని బంపు చతు।
ర్మకరాలయ మధ్యమంద మానవ మకపి। ప్రకరంబుగ నొనరించెద। యింక మే
మను కుంభకర్ణుడిట్లని పలికెన్॥ ఉ॥ నీవు బలంబు కార్యమది నిక్కము దానవ
వంశనాశనం। బావసుధాసుతాధిపుడయా కరుగన్గొన నేరవైతివా। భూవిభు
డింక జూడ నిను పొంకమడంపక బోవనిచ్చునే। రావణ రామచంద్రుడు పరాత్ప
రుడెవ్వడటంచెరింగితో॥ క॥ నారాయణుడివ్విధమున। శ్రీరాఘవుడయ్యె ల
క్ష్మి సీతయనంగన్। ధారుణి సుదయించెదురా। చారుల నడగింప కమలజన్ము
డు వేడన్॥ నీవును॥ క॥ గాలము మీనము మ్రింగెడు। పోలిక లోకైకమాతభూ
సుతస్వకులో। న్మూలన మొనరింపగనే। వీలంకకు దెచ్చితివి సురేంద్రవిరోధీ॥
ఇది యుక్తము కాదు॥ చ॥ అనుచితమైన కర్జమయమంతయు సేయక నొప్పనీదు చే।
తను సికనే మొనర్చెదవు దాకొనవైనను దోడనతుర్జనీ। యనుజుడగాన స్వ
స్థహృదయంబున నిల్పుమటన్న కుంభక। ర్ణుని వచనంబులున్విని తనూభవు
డింద్రజిదాహ్వయుండనన్॥ క॥ కంపము దాశరథుల బల। సంపదలడగించి కీ
శసముదాయములన్। జంపి భవత్సముఖంబున। కింపుగ జను దెంతు నేనయి
ప్పుడని పలుకన్॥

―※ విభీషణుడు రావణునకు నీతి జెప్పుట. ※―

వ॥ అప్పుడు విశుద్ధబుద్ధియు సురబృందసన్నుతుండును బుద్ధివంతుల లోనగ
రిష్ఠుడును పరమభాగవతశ్రేష్ఠుండునునగు విభీషణుండు శ్రీరామచంద్రవి
మలచరణకమలయుగళంబు నాత్మీయహృదయకమలంబునందిడుకొని రావ
ణుసభాభవనంబునకరుగుదెంచి యామందోదరీవల్లభునకుం బ్రణమిల్లి యుచి
తాసనంబునం గూర్చుండి కొలువువంకల గుంభశ్రవణాదిమహాప్రమత్తయా
తుధానగణంబులం గాంచి యతివిస్మయంబున వారలందరు వినుచుండ ధర్మా

సుకరాలంబునగువాక్యంబులదశాననునకిట్లనియె॥ చ॥ పరగఁగకుంభకర్ణుఁడును
పార్శ్వుఁడుమేఘనినాదుఁడుఁ గ్మహో । దరుఁడునికుంభకుంభులును దాశరథు
ల్వరచాపపాణులై । దురమునవిల్చితీవ్రమగుతూపులుమైపరపంగనిల్చిరే। క
రములుకంధరంబులుఁ జకాచకలై చనువారుగావునన్॥ ఇదియుఁ గాదు॥ క॥ సీ
తయనుదుర్భరగ్రహ। మీ తెరువునననుగ్రసించె నిక నైనసుధా । శ్రీతలనా
థునకయ్యోవ । సీతనయానొసంగువిడుపనినప్రాణముచేన్॥ క॥ మఱియును
రాఘవుఁడుభయంకర । శరములుమనలంకఁ జొచ్చి సకలబలంబుల్ । బరిమార్పక
మున్నె శుభా। కరసీతనొసంగినమ్మ గావుముకరుణన్॥ ఇదియుఁ గాదు॥ మ॥ కు
లశైలాభులు సింహవిక్రములులాంగూలాఢ్యులున్మించుదం। ష్ట్రిలచేతన్న
ఖపంక్తిచేతదురముల్సల్పన్మహాయజ్ఞులం । దలఘుల్వానరులింక వారుమ
నపైదండెత్తకమున్నెభూ । తలనాథాగ్రణిఁ జేరుఁబొమ్ముకరుణన్ వైదేహియ
వంశాగ్రణీ॥ ఇట్లుగాదేని॥ క॥ నినువిడుపడుపాతాళం । బునఁజొచ్చినఁ జను
నిగనినపురహరువీక్షిం। చినదేవనాథుఁ జెందిన । ధనదునిమఱుఁగునఁ జనినఁ దల
గకృంతుఁ॥ వ॥ ఇవ్విధంబునశుభప్రదంబులును హితకరంబులును పవి
త్రంబులునుంగాఁగవిభీషణుండుపలుకు వాక్యంబులకులికిపడి రెట్టించిన కోపం
బునమృతిబొందెడువానికిడివ్యౌషధంబులైనను నసహ్యంబులైతోఁచు భంగి
కాలచోదితుండై రావణుండిట్లనియె॥ క॥ ఏనొసగినభోగంబుల । మేనుబలి
సించికిందుమీఁదెఱుఁగకనా। తోనెదిరించెదవహితుఁడ । వౌనాదినయుంగతి
మ్మడందురెనిన్నున్॥ క॥ శత్రుత్వముమదినుంచుక । మిత్రునిక్రియమంటి
వీవుమిత్రద్రోహీ । గాత్రముఖండింపనెప । చ్ఛాత్రివునకు దోడువలుకు
జెనుసింకొకనిన్॥ వ॥ ఇట్లుగావునననార్యులతోడమకృతఘ్నులదోడనుమా
కుసాంగత్యంబుఘటియింపనేరదిదియుఁ గాదుజ్ఞాతియైనవాఁడెల్ల కాలంబుకీడు
దలంచుచుంగావుననీవును నవ్విధంబయనినత ద్వాక్యంబులువినిసహింపకవిభీ
షణుండునుగదాపాణియైనల్వురుమంత్రులంగూడుకొని యంబరంబునకెగ
సి రావణుంగనుంగొని॥ క॥ జనకసమానునిగనునిను । గనుఁగొనినీబ్రతుకుఁ దె
రువుగఱపినసీవుస్। ననుదూలఁగనాడితివిక । కనుగొనియెదవాఫలంబుకాల
ముచేరెన్॥ అదియెట్లంటేని॥ సీ॥ కాలుండురఘునాయకస్వరూపముతోడద
శరథాలయమునఁ దగజనించె । జనకభూవిభుగృహంబునసీతయనగమృత్యువు
నీదుకొఱకుసంభవమునొందె । వారలిద్దఱుమహీభారతమంతయుమాన్పఁజను
దెంచిరిటవారిపనుపుచేత । హితవాక్యములోకింత వదనంబవారాముడఖి

డనై ॥ క ॥ శరణనువారలఁబ్రోవఁగ। బిరుదువహించితివటంచుఁ బ్రియముగ
విననిని। చరణంబులాశ్రయింపఁగ। ధరణీశ్వరవచ్చినాఁడదయఁజూడుననున్॥
వ॥ ఇట్లువిహాయసమార్గంబుననుండిపలుకువిభీషణు వాక్యంబులకు రామ
భద్రుంగనుంగొనిసుగ్రీవుండిట్లనియె ॥ క ॥ మనుజోత్తమవీడరయఁగ। దనుజు
డుమాయావినీదుశరణినిగొనిపో। యినపాపకర్ముఁడమ్ముఁడు। మనవివరముల
రసీదునుముదినరుదెంచెన్॥ వ ॥ ఇట్లుగావునవిశ్వాసంబునకనర్హుండాజ్ఞ
యొసంగదరేనివాని దేహంబునింతింతలుసేయింతునాకు నిత్తెరంగునదోఁచు
చున్నయదిచిత్తంబుకొలందినవధరింపుండనిన మందహాససుందర వదనార
విందుండైరఘునందనుండిట్లనియె॥ క ॥ నిముసమునన్ సమస్తధరణీసలిద్రుం
పసృజింపసత్యమిం। పమరెడునాకునేడభయమాతనికిచ్చితిదోడితెండుబీర
మునెడినీదునాడననిప్రాంజలిచేసినబ్రోతునంచుని। త్యముజెలువొందుమద్వ్ర
తముతప్పదుసత్యముసత్యమంచనన్ ॥ వ ॥ ఇట్లొంక్సారైన నీవాడననిశ
రణంబువేడిన సకలభూతంబులకును నభయంబొసంగెదననుచుబలుకు రఘు
నందనుసత్యభాషణంబులకు హర్షంబునొంది సుగ్రీవుండును యథాన్యా
యంబుగవిభీషణునిముంధటికిందోడితెచ్చెనంత॥ మ॥ శరచాపాంచితబాహు
నీలజలదశ్యాముఁబ్రసన్నాననాంబురుహున్ శాంతుసలక్ష్మణున్‌గని మహా
మోదంబుతోసాగిమ్రొ। క్కిరమావల్లభుడంచులేచినుదుటన్ గేల్మోడ్చిస
ద్భాషణ। స్ఫురణన్ సన్నుతిసేయుదాదొడగెనప్పూర్వామరేంద్రుం డొగిన్॥
ఉ॥ నీకిదెవందనంబుధరణీతనయావరరామభూవరా। నీకమ్ర గేందిభక్త
జననీరదపూర్వసమీరక్రూరద। ర్వీకరతుల్యచాపపటువిక్రమరావణగర్వయా
మినీ। కోకసమూహపర్వకపికుంజరమిత్రపవిత్రరాఘవా ॥ గీ ॥ అమితతేజ
సేమహాత్మనేశాంతాయ। యఖిలజననభరణహననమూల। కారణాయమా
నిగణవందితాత్మీయ। వాస్తువాయతేనమోస్తుయనుచు ॥ మరియునిట్లుస్తుతి
యించె॥ సీ॥ దెలియంగనీవనాదిగృహస్థుడవు లోకములవారలకునెల్లముఖ్యా
తముడ। వంతంబులేనిరామాఖ్యుడవునుగాన మరిమరినీకునమస్కరింతు।
జగములుగలిగింపసంస్థితిగావింపవిలయంబునొందింపవిభుడనంగ। దనచిత్త
మరుగుభంగిబోవగలడనస్థావరజంగమాత్మకములైన। భూతములవ్యాపక
వ్యాపభూరిమహిమ! బయలలోపలదగు జగన్మయుడనంగ। వేదములజా
టుదొరవీవఖేదమోద। రహితగతకామకోపశ్రీరామభూప ॥ వ ॥ దేవాభ
వదీయమాయామహిమంబున మ్మనంబుభ్రమియించినసష్టజ్ఞానులై పాపపు

—॥ శ్రీరాముడు విభీషణునకభయం బొసంగుట. ॥—

లియప్పుడు ॥ అని యిట్లనిన ॥ సీ ॥ అతిరహస్యము సుఖ్యాతమును నిశ్చ
యంబిదే విభీషణ యెరుఁగ నేతు । యోగివర్యులు వీతరాగులు ముముక్షుల
తిశాంతులగువారలాత్మయందు । ననుదలంచెదరేను నచటనిత్యేదగాన నీవు
ను శాంతసద్భావివగుచు । కల్మషాపహుఁడవై నను భక్తిననుగొల్వు మఘ
సంసార ఘోరాబ్ధి దాటగలవు మత్ప్రీతికరముగా వెలయునిది । స్తోత్రమిది
రయిన వ్రాసిన సాంపుమీర । విని జదివిన సాయూజ్యమొనఁగఁ గలుగు । నిఖిలజంతు
నికరుణ జెన్నొందనపుడు ॥ వ ॥ భక్తవత్సలుండగు రాఘవుండు లక్ష్మణుం
గనుగొని సుమిత్రానందనా నాదుసందర్శనంబుల సగుఫలంబు గనుంగొనుము
వేగంబ సముద్రోదకంబులు దెప్పింపుమీతనిం బలంకారాజ్యంబునకు విభీషణు
నభిషిక్తుం గావించెదననిన నతండును ॥ క ॥ ఎంతవడ వురవిరజనని । కాంతుఁ
లు మేదినియు నాదుకథలు నిలుచుదా । నంతదడ విభీషణుఁడు । డింతయు లంకా
పురంబునేలెడు సుఖియై ॥ వ ॥ అని నిర్దేశించి సముద్రజలంబులు దెప్పించి
సచివులను లక్ష్మణుని నియోగించి శాశ్వతంబుగా నభిషిక్తుం జేయించెనంత ॥ గీ ॥
సాధుసాధువనుచు సకలవానరులును । పొగడిరెలమి రామభూతలేంద్రు । న
ర్కతనయుడప్పుడవ్విభీషణు గాంచి । కూర్మి నేరయుఁబలికె కుధరతనయ ॥ చ ॥
వినుపరమాత్ముఁడై రఘువీరుని భూతలమందు నీవు రా । ముని సుపరిగ్రహంబు
నను ముఖుఁడ పంకసహాయుఁ డెన్నడో । నను బరిమార్ప రామునికి నన్ వినిభానుజ
లోకనాయకుం । డనదగు రామమూర్తికి సహాయము మొనర్చెదనంతవాడనే ॥
గీ ॥ ఇంక దాస్యవృత్తి యేమానఁ ద్వైదమింము । కూడి శక్తికలుగునోలదివాని ।
పక్షికంతు చేతబనువంగ బడితినిపుడ । డనుని శాచరుండు విహాయ సముఁన ॥ వ ॥
నిలచి సుగ్రీవునింగనుంగొని భానునందనా మత్పరోక్షుండగుదశాననుండు దనదు
వాక్యంబులు గాఁగనీకెరింగింపుమన్న తెరంగు వినుము ॥ చ ॥ ఎవయుఁగగొప్ప
యింటజనియించితి వెక్కడు వానరాళికిం । దనయుఁడవంశమూలికనితంము
నిబోలుము వింకనాకునీ । వలతయుగాదు వేగొకనివల్ల భదెచ్చిననీకదేమిబాం
మనుముఖ్లవంగ సైన్యములనందరతోలుకబుద్ధితోడుతన్ ॥ ఇట్లుగాకేని ॥ గీ ॥ సు
రలకైనసనుకనుపిచ్చి చూడదగని । లంకనిస్సారులగుచట్టిస్లవగమనుట । కీటకం
బులకెటు లోటుపాటునొందు । నని యెనని పల్కె మనిపల్కె నగచరేంద్ర ॥
అనిన విని ప్లవంగవీరులతిరయంబున ॥ విని పిధికెగసివానిన్ । ఘనశిర ముష్టి
ప్రహారులకంఠగతప్రా । ణుఁసేయరు రామచంద్రుని । గనుగొనిరొలుఁగ

త్తిపలికెకడుభీకరుండై ॥ మ ॥ చనునేవూతలసిట్లానప్పుటలు రాజశ్రేష్ఠన
మకాంబె వేదనసైపంగనుజాలక్రోధగడవే దాత్మ్యవమూహింపవే । యని
సక్రవ్యుణ్ణుమగానవారలనుదాయక్ బల్కె బల్కంగన। ద్దనుజుండంబరవతిగా
మైమహీంద్రపుత్రా యుంచుసోచ్చారకతన్॥ ఇట్లుసుగ్రీవుంగాంచి ॥ క ॥ ఏమ
నిపల్కెదదనుజ । గ్రామణితోననిసవాలిగతియత్నమునన్ । రాముని చేత
నునుతకాం। తామాశ్యసమేత్యముగనునదమవనుమనేన్॥ వ ॥ మరియుసక
లలోకనాయకుండగు రఘురాముడు నారీరత్నంబునుందోడితెచ్చి కులంబునే
లంగలుపుటకజనంబు గాదనుచు నెమ్మంగంబులుకుమనిసప్లవంగవీరులను రఘునా
థు రాజ్ఞనన్నిశాచనుంబట్టిబద్ధుం గావించి రంతమన్న రావణప్రేరితుండై శా
దూలుండను దానవుండొక్కండుజను దెంచికపిబలంబులంగనుంగొని భయం
బునబరచిన రావణుండగు రావణునకెఱుంగింపవాడును విని లొభరితమనస్కుం
డయ్యుండెనంత రాఘవుండును నిజతరంగభంగనిస్వనతబధిరీభూతకకుబంతం
డంబగుమకరాలయంబుగనుంగొని రక్తాంతలోచనుండై సుమి। తానందనున
కిట్లనియె॥ శా॥ రింఘుత్తుంగతరంగుడైపటురవోద్రేకంబునంబుధి … । త్వం
ఘుంబులో ముదమందభృత్యునిగతిన్ దన్మానసామోదినై । పుంఖపించిమను
ష్యమాత్రునిగనన్ బుద్ధిన్విచారించిమ। త్పుంఖాటోప మరుంగకొప్ప లవణాం
భోతాళివీక్షించితే॥ మదియును॥ క॥ కోపులనీశసిలక్ష్యము। సేతువె…సి
సన్నగడవసేయుండి దెసి। ఘూతజలాద్యుని జేసిమ। హీతలమున భంగికపులని
దెనపింతున్॥ వ॥ అనిపలికిక్రోధతామ్రాక్షుండ …

—*శ్రీరాముడు సముద్రునిపై బాణము సంధించుట.*—

ధ్వజంబుభంగి జెలువొందు చాపంబుధరియించి ॥ మ॥ తుది … జాలి
వొందు భాస్కరుగతింమార్గణము … ప్రదండంబొక్కటిదీసి …
నంబట్టికసంధించిదు। మదపాథోధివారింప …
క్కాం। దవఘోరానలకీలలంముఖ … డసూర్యాంశుగాపోక్కగన్॥ వ॥ నిటసిధను
ష్టంకారంబు గావించి శరమోక్షణంబు సేయంగమకింపు …
వనకాననంబగుధరాచక్రంబంతయును సంచలింపందొడంగె …
బులవంధకారంబు బంధురంబయ్యె మకరాల … క్షోభింపుచు వేలాస్త
లంబుదప్పి యతిభయంబున యోజనమాత్రదూరంబులోనికింజనియె నందుజె
లువొందునక్రగ్రాహపాఠీనకమఠకర్కట కాకోదరప్రముఖజలచరానీకంబు

లునిజజీవన శంకాంకితేయి బహుచందంబున వంచనగు ప్రకటించును [illegible]
[illegible] జగంబు [illegible]
[illegible]
[illegible] । [illegible]
[illegible] । [illegible] । [illegible]
[illegible]
[illegible] । జగ [illegible]
[illegible]
[illegible] ఘాతంబులు [illegible] నిజేనోప్పిరియా
[illegible] । తామసజుడ్వైరులు ఘాతములు బుట్టు । నరయ కారణమై
[illegible] । వెనకబల్కినది ధ్యానవిసరములకు తామసత్వజడత్వ
[illegible] జేనాడు గుణముండవు నిరాకారుండవు నైన్నను మా
[illegible] వైనను విరాట్పురు
[illegible] సత్వగుణప్రధానులగు కమల
సంభవాది [illegible] ప్రధానులగు ఘాతనా
[illegible] లీలామాను
[illegible] నైనాప్పిభవ
మీన నైయుంగనోప్పు నదియునుంగాక ॥ గీ ॥ తగని పశుపులను లగుడంబుగలి
[illegible] బ్రసిద్ధ । మదియు [illegible] లోకనయు
[illegible] రాము మేలు నేసెనిత్యము ॥ గీ ॥ శరణు జగదీశ భక్తవత్సలర మేశ ।
[illegible] ప్రదానమింము । [illegible] । జ
నకజాయము [illegible] ॥ వ ॥ అని [illegible]
[illegible] రామభద్రుండ [illegible] ॥ ఉ ॥ నాదుశరం
[illegible] భక్తులై । [illegible] లోకములగా
[illegible] ! [illegible] త్తరభాగ
[illegible] ॥ వ ॥ ఇ
[illegible] యనుచోటని
[illegible] నాక్షిర
[illegible] మరలి [illegible]
[illegible] రామచంద్రా [illegible]

ర్థికింపగును దక్షాశ్రితంబులంజేసెనహో । యనవహాగణంబునదిపిసిపసినవా
క్యంబుల్వచింపన్వనా । కనుంగొన్నగ్రజన్మంబున్కొనిగ్రాగ్గక్ మొత్తరామా
యటం । చునుభీకర్ [illegible] ప్రాప్తయూథేశుడు ॥ ✻

—✻ రావణుడు కుంభకర్ణునకు వానరులబలంబు లెరింగించుట. ✻—

క॥ కనుగొనిపీనిక్ విమృత్తు । [illegible] పతితాత్మ్యం । బు
నవన్నువిడచిరేనను । గనుగొం [illegible] చరేంద్రకపిబలబలమున్ ॥ వ ॥ వానరుల
కుమానకుంభాడను రాసురుల భంగి బంబులు పోటుతున్నయపి [illegible] బుగానే
రదుదాశరథులును నిజభుజాసారంబు మాప్రుటపసమయంబుచే కూలిసినుచు
నాసంభ్రమంబుననున్న వారలింక సునపట్టణంబంతయు నాక్రమింపంగలరు
నీవును బుద్ధిమంతుడ వేని తత్ప్రాంచా [illegible] సంగసుమయోచితి నిజసేనా
యుక్తుండవై యాహవంబునకు [illegible]
సేయుమింక రాఘవుం డు తనదు వాక్యంబులు గాగని [illegible] తెరం
గువినుము॥ క॥ ఎవనిబలంబుననల నా । [illegible] రాఘవ్రతసికనా ।
హావమునను జూపుమను మా । [illegible] ॥
క॥ రేపటిదినముల్లసంగచు । మాపతు [illegible] । గో
పురముల స్త్రీపురుషుల । [illegible] ॥ క॥ ము
రియుసుసమ్మోహనమను । శరమూదొడిగి [illegible] సకలబలంబు । బ్రరిమా
చైతన్యనుపికము । [illegible] ॥ వ ॥ [illegible]
ధంబునంబటికి తానును [illegible] సనొక్కరహస్య ప్రి
దేశంబునసంజని [illegible] సత్రికంధరాహనబలంబంత
యునుక్కడపనమ్మహాత్ముల [illegible] చాలునక్కడివనౌకసవర్గం
బులంగనుంగొని త్రికూటశిఖరంబుల [illegible] నగరంబు తోడజేరికి యుద్యోగపార
మధ్యంబునంబడవై వెద [illegible] కష్టంబునను [illegible]
నున్నవారలువారలబలంబు [illegible] పతరంబులు [illegible]
నప్పుడు మొరింగితిసిన్వా [illegible]
[illegible] పహాసశరీరులునై ఘోరభ్రాంతి [illegible] చెప్పమహదం [illegible]
బుక్షవానరచమూని [illegible] లింకవారల [illegible] సామర్థ్యంబు చాల
దైన నుముఖ్యయూథాధిపతుల నెరింగించెద॥ సీ॥ లక్షసేనలంగొల్వలంకా [illegible]
ముఖుడునైయాచుణ వాడ సేనలు డగ్నిసుతుడు । వాలంబుజరచి దోషాల
సంహారించువాడు వాయుసుతుండు వాక్యబలుడు । [illegible] గీటు మువాడు పాదసి

సీపుత్రుని మునిమిత్రుని [illegible] ॥ [illegible] నా
[illegible] బాధ్యుండు [illegible] ॥ [illegible] గొల్చు చే
టిపగదు । శరభుండతి [illegible] ॥ [illegible] నొక
రికియొకరు తోడు । బలుకీర్తి [illegible] బలము [illegible] యును ॥
క॥ వారలు [illegible] । వారలు [illegible] । ఈరాము
వృత్తి [illegible] । [illegible] అతడు
బంధించె జగత్ । [illegible] పాత్రో [illegible] । [illegible]
డుబ । లాతిశయు [illegible] ॥ గీ॥ [illegible] ములు
ను । సతత యుద్ధా [illegible] సాహసులు [illegible] బునే
ల । రా చెరమటు [illegible] చున్నవారు [illegible] ॥ క॥ [illegible]
[illegible] యొక్క [illegible] బులును [illegible] నొక్క
[illegible] యొక్క [illegible] బులు [illegible]
త్రులను [illegible] రఘునాథు [illegible] ॥

— ॥ శుకసారణులు శ్రీరామునిమాహాత్మ్యము రావణునకు జెప్పుట. ॥ —

సీ॥ అది నారా [illegible] రాముడు [illegible] సుర
[illegible] । సీత [illegible] రూప । స్థా
[illegible] । [illegible]
లోభ [illegible] వంటి వారితోడ [illegible] వైరమేల । పరగ [illegible] మును
[illegible] పంచభూతాత్మకంబును పంచవింశ । తియను తత్త్వంబులన
[illegible] ॥ వ॥ వారియు
సహ [illegible] బ్రహ్మాత్మకంబు [illegible] విలక్షణుండవ
[illegible] దేహంబు [illegible]
బు [illegible] దేహం [illegible]
[illegible] కారణంబులు గలుగు
[illegible] సర్వంబునెరింగి [illegible] చుండు [illegible]
[illegible] దేహంబునకు [illegible] యును [illegible]
[illegible] నిరంతరంబై యుండు
నాత్మ [illegible] ఉండును [illegible] నవ్య
యుండు [illegible] జ్ఞాన [illegible] బుల జెందుచు విడువం
బడుచునుండు నది గావున [illegible] నై దేహాభిమానం

దక్షిణానంబవిడచి పరమాత్మనెఱుంగుచుపుత్రదార గృహాదులయందునిర
క్తుండవుగమ్ముభోగంబుల దినినిరయప్రాంతంబులగుజీవులకును శునకసూక
రంబులంబోలికనకవిముక్తంబులైగలుగుచుండునదియెఱుంగాక॥ సీ॥జనియిం
చితివిపద్మసంభవాన్వయమందుబ్రాహ్మణుండవువేదపారగుడవు । మొనసి
భారతవర్షమునందుదుర్లభంబగు కర్మభూమియందధికఫలద । మిన్ని
గల్గియుభూమినెవడువిద్వాంసుడిట్లాత్మహితాత్కారమమరిమేను। భోగా
నువశతగాబోవపిచ్చును పామరుడైనసీవాక్కరుడవుదక్క । యింకనై
ననుసికాంతులెల్లమాని। భక్తితోడుశశ్రీరామభద్రుసిత్యు । ధిరుపరమా
త్మగాంచితద్దేవిమైన । జనకజనాసంగిసౌఖ్యంబుగనుమదనుజ॥ గీ॥ ఇటు
లాసంగియమ్మహాశుభక్తులగూడి। యుండుమిట్లునీవుయుండెదేని । విష్ణులో
కమునకువిమలస్వరూపివై।జనియెదవుమహాఘచయముబాసి॥ వ॥ గాదేనివు
నరావృత్తివర్జితంబులగుయధోలోకంబులనొందెదవుగావున యేనుబల్కి
నహితవాక్యంబులన్నియునంగీకరించి॥ చ॥హరిపదభక్తిగలుగుసుగుణాత్ముల
తోడనుమైత్రిసల్పు భా।స్కరకులభూషణుఙ కలితకార్ముకసాయకసౌఖ్యదా
యకుఙ । సురతరవిక్రముఙ మరకతోపలకాంతిసుకాంతుత్వత్సహోదరనిజ
సోదరార్కజనదాశ్రితురాఘవుజెందురావణా॥ ఇట్లు॥ క॥ ఫణికుండట్టిడ
బ్జభవభో।మణిహుతవహనయనుడాహిమాలయకన్యా । మణికెరుగబల్కశు
కరా।వణసంభాషణముమరియుబల్కదొడంగెఙ ॥ చ ॥ అనియిటులాశు
కుండువివిధాజ్ఞతలెల్లనుబాసిప్రాజ్ఞతఙ। గనెడుహితోక్తులంబలుకకాలభు
జంగముభంగిరోషమం । పెనయగవానిజూచికులహీనజగత్త్రయశాసనుఙరి
పు। ఘ్నునినసుశిక్షసేయుదువెకోవిదుభంగిరిపుల్నుతింపగఙ॥ క॥ నినునిప్పు
డుద్రుంచెదనై।ననుయుపకారంబునువ్వొనర్చితిఙటుగా । వునబ్రతుకుకంటె
నింకిట।జనదుండగజనుమువినగజాలదురుక్తుల్ ॥ క ॥అనిపల్కసభీతిల్లుచు।
జనియెశుకుండవుడుతనసదనంబునకో।వనితాయనిపల్కగవిభు। గనుగొని
గిరికన్యకునిమెకాంచనవసనా॥ వ॥దేవానిశాచరుండయ్యెనుశుకుండువిజ్ఞా
నవంతుండగుటకేమి హేతువనాయందు లక్ష్యపగలదేని వినిపూర్వవృత్తాం
తంబెఱింగింపుమనిన సంతసంబునొందినిజవల్లభకుప్రియధవల్లభుండిట్లనినె॥
గీ॥ వినుముశుకునిదైనవృత్తాంతమంతయు । వీడుద్విజుడుతత్వవిదుడుఘను
డు। వనమునందునిలచెదనరవానప్రస్థ । నియతితోస్వకర్మనిరతుడగుచు॥వ॥
ఇట్లుపూర్వంబున బ్రహ్మనిష్ఠను బ్రహ్మవిత్తముండును నైవసంబునని యోగిం

పుచు దేవహితార్థంబును దనుజవినాశార్థంబును [illegible]
వనంబున సలుకుందోడంగెనంత నవ్విధంబంతయు [illegible]
క్కనిశాచరుండు నిజనాశకరంబుగా వున దానికి [illegible]
వహితుండ వ్వ్యనొక్క నాడు [illegible]
గస్త్యమౌని యుపవనమున కేగుదెంచి యతిథిసంపూజితుడై [illegible]
నకు నిమంత్రితుండగుచు పోయి జలంబులాడం జనిన । [illegible]
యమిదవాకొనెసందున నగస్త్యవేషధారియై జడుదెంచి [illegible]
అశనము సగదేసి యామిషంబును నాకు । పెట్టు [illegible]
రసయుక్తమైన భాగాంగసంభవం । బును [illegible] ॥ వ ॥
శుకుండును నవ్విధంబ యొనరించెనంత కుంభసంభవుండు కృతస్నానుండై
జలంబులు వెడలి జనుదెంచి భోజనంబునకు గూర్చున్న సమయంబున ॥ గీ ॥ శుకు
ని భార్యభంగినుండ రూపుడై దానవుండు [illegible] । [illegible]
న్నిచ్చు మానుషామిషమప్పుడొసగి చనియె వరుస [illegible] ॥ వ ॥ ఇట్లు సుప
క్వంబును బహువిస్తరంబును నగు నరామిషంబుగనుంగొని సనిఖిల జాగరూపకే
శ్రేష్ఠుండగు నగస్త్యమునీంద్రుండు కోపసంభరితమానసుండై [illegible]
లగు నేత్రంబులగనుంగొనుచు నోరి విప్రాధమా యిట్టు సేయుచు [illegible]
ల రేయది గావున నిబ్బంగి కుటిలవర్తనుండవై నరామిషం బొసంగితివి గావున
నీవును నరామిషాహారుండవై రాక్షసరూపంబున జరియింపుమను ఘనతీవ్రం
బగు శాపంబొసంగెనంత శుకుండును భీతచిత్తుండై కరంబులు మొగిడ్చి ॥ గీ ॥
దేవ మీరాతనతిచ్చిన తెరగు యేనో । సంగితిని గాని యితరంబు నల్ప నాకు । శాప
మేటికి యనకొంత సేపు ధ్యాన । మాశ్రయించి తద్దానురంబంత దెలిసి ॥ శుకుం
గనుంగొని యిట్లనియె ॥ క ॥ నీవానరింప వకృత్యము । భావించితినైన [illegible]
కుల మోఘం । బిప్పుడు నన్వే జగ । [illegible]
డై ॥ వ ॥ భక్తపరాయణుండగు నారాయణుండు భానువంశంబున ॥ క ॥ జని
యించి దనుజసైన్యము । లనుగ్రహింపను [illegible] లంకాపురిపై । జను
దెంచు నంతవట్టును దనుజాకృతి నుండు మంత నైన ముక్తపచే ॥ వ ॥ [illegible]
ప్రేరితుండవై రఘునందను గనుంగొని యమ్మహాత్ము దర్శనంబు ముక్త
వుండవై పఙ్క్తికంధరునకు తత్త్వజ్ఞానంబు నుపదేశించి పరమయోగి గమ్యంబ
గు నారాయణస్థానంబు నొందెదవనుచు కరుణార్ద్రహృదయుండగు కుంభ
సంభవుండానతిచ్చితివో హితుండ వ్వ్య శుకుండును రాక్షసరూపధరుండ

దశాననుననుసరించియుండె నేడునునిర్మలవచనుండగు నగస్త్యవాక్యంబుల భంగిసలక్షణుండగులక్ష్మణాగ్రజుం గనుంగొని రావణాసురునకు తత్వజ్ఞానం బునెరింగించి భూసురుండై వైఖానసవర్గంబులంగూడి నారాయణభక్తిప రాయణుండై జరియింపుచుండె శైలనందనా విజ్ఞానసంపన్నుండగు శుకుని వృత్తాంతంబిదియయింక నావలికథాక్రమంబెరింగించెద॥

—* మాల్యవంతుండు రావణునికినీతి సెప్పుట. *—

మ॥ శుకుడిట్లేగినమాల్యవంతుండతిసంశుద్ధుండు మాతామహుం । డకం
లంకస్థితిజెందిరావణభవ ద్వ్యాపారముల్ క్రూరముల్ । స్వకులంబెల్లన
శించెకాలమిప్డు డాసన్నంచేసంక్రైనమ । ల్లికగావింపవుమానసం బౌరుల
యాలిక్ జేరసత్కీర్తి యే॥ ఏనునునీకుమేలుదలంచెదగావున నొక్కవాక్యం
బు బల్కెదనెట్లనిన ॥ సీ ॥ ధరణిజయిచటపాదముబెట్టినదిమొదల్ దుర్ని
మిత్తముల్లెల్లదోచుచుండు । నన్నంబుమొలుచునిత్యంబుమేఖాబళుల్ రుధిరంబు
గురియుదుర్వ్యథలుఘనము। పురమెల్లనుదుఃకునొప్పడు దేవలింగముల్చెరియిం
చుకన్నులజలమునించు । పచ్చనిపండ్లతో పకపకయనినవ్వు కాళికాదేవిచు
క్కలునుడుల్లు। గార్దభంబులగోవులగాంచుమరియు । మంగులనుగాచు
నెల్లెడమూషకముల। గుడ్లగూబలునక్కలుగూయుపగలు । మనపురంబునచె
లరేగిదనుజవర్య॥ వ॥ ఇదికాదుకే రాళవదనుండునుముండుండుసుకృష్ణ పీతాం బరుండును నైయొంతకుండు ద్రైత్యాలయంబులనర్ధ రాత్రంబునసంచరించుచు నివ్వి ధంబునభవన్నాశనకరంబులైనదుర్నిమిత్తంబులనేకంబులు దోచుచున్నయవి గావునజనక రాజనందనను సధనంబుగాగ జగధీశ్వరుండగురాఘవేశ్వరున కుసమర్పించి కులంబును బ్రాణంబును రక్షించుకొనుము రామచంద్రుండు నారాయణుండని యెరుంగుము విద్వేష బుద్ధిదలంపకుమెట్లంటేని॥ చ॥ అను
దినమిమ్మహాత్ముసుగుణాఢ్యువిదేహసుతామనోహరున్ । వినుతచరిత్రసజ్జ
నులు వేడుకతోడతదంఘ్రియుగ్మముల్ । ఘనమగునిబ్బవాబ్ధితుదిగాంచగగాం
క్షరొతద్విధంబునన్ । దనుజవరేణ్యరాఘవుడుతామరసాక్షుడు మానవుం
డిలన్॥ గీ॥ అట్టిరామచంద్రుడఖిలహృదాలయు । భక్తిభావనమునభజన
సేయు। నీవొనర్చినట్టినిఖిలదుష్కార్యముల్ । దొలగుభక్తివలనగలుగుశు
భము॥ అనిఇవ్విధంబుననీతివంతుండగుమాల్యవంతుండు ॥ క ॥ కులకౌశలి
హేతువులుగ। బలుకగతనదైన కాలపక్వముదెలియున్ । బలికెనుక్రియాసా

గ్రహులై బలికెద శాననుఁడు వికచపద్మదళాక్షీ॥ అది యెట్టులనిన ॥ చ ॥ కృపణుముని ప్రియుఁ డమనుజకీశకులాశ్రయు రామచంద్రుని । కృపుదారగాఁగ బల్కెదవు గన్గొననంత సమర్థుఁడేని తం । డ్రిపను పనేల వచ్చె బెదరించెద వాతని బంటుభంగి దు । ర్నిపుణ తలెంక మానుని నువృద్ధని సైచితి చంపజాలకన్॥ గీ॥ నీదు వాక్యంబు లెల్లను నేసహింప । జాలజను మింక నిలువంగ బోలదనిన జనిరయో దశకంధరుండంత సకలయాదు । ధానవర్గంబులును గొల్వ దనరుచుండె॥ వ॥ ఇట్లు సౌధాగ్రంబుననిలచి వనచర సైన్యంబు లెల్ల గనుంగొనుచు నాహవంబునకు నిజ సైన్యంబుల నాయితంబుగండ విని యోగింపుచుండె నంత నవ్విధంబంత యుఁగ

—❋ శ్రీరాముడు రావణుని కిరీటంబుల శరంబు చేబడవైచుట. ❋—

నుంగొని॥ మ॥ వరకోదండము కేలబూని సురభి వ్రాతంబు భీతిల్ల భా । స్కరవంశాగ్రణియర్థచంద్రశరము గ్రంబొప్పగా నేసెత । ద్వరకాంగేయ మహేంద్రనీలముఖ భాస్వద్భూరికోటీరమం । దరశైలాభకిరీటపంక్తి దుములై ధాత్రిస్థలిన్ గూలఁగన్ ॥ వ॥ ఇవ్విధంబున దశాననుదశకిరీటంబులు నొక్కసాయకంబున నేలబడ నేసిన నతిభయప్రదంబగు తత్క్షణంబునకు సురాసీకంబు లెల్ల విస్మయంబు నొందిరి యఖిలవానరులును నతి సంభ్రమంబున వాలంబు లెత్తుక గంతులు వైచుచు గర్జనంబుల సేయుచు రామలక్ష్మణులును తత్పాలిత బలుండగు మార్తాండనందనుండును జయంబు నొందెదరుగావు తయనుచు బలుకొందొణంగిరంత రఘునాథు శాసనంబున నాంజనేయాంగదకుముదనల జాంబవంతదధివక్త్రతారకేసరి ప్రముఖయూథాధిపతులును తక్కిన సైన్యంబులును బ్రహ్మాండకటాహంబు చిటిలిపడంబటు సింహనాదంబులు సేయుచు దండధరకింకర ప్రతిమాన దోషాచరభట సేవ్యంబగు లంకానగరంబు చతుర్ద్వారంబులు నిరోధించి శైల పాదపంబులను వజ్రాయుధతుల్యంబులగు నఖదంష్ట్రాయుధంబులను నడ్డంబైన నిశాచరవ్యూహంబుల మెండుదనపక నంతక ప్రతిమాను లైగిటణంగింపఁదొణంగి రాసమయంబున నచ్చటియాతుధానులును ప్రళయకాలబలాహకవర్గంబు భంగి భైరవారావంబులు చెలంగకు తారశూలభిండి వాలఖడ్గ ప్రముఖాయుధంబులు కరంబులం బట్టి తత్పుర ద్వారంబు వెలువడి ప్లవంగసైన్యంబులం దలపడి॥ మ ॥ గదలన్ వైచుచు భిండివాలముల దోర్గర్వంబు తూలించుచున్ । ప్రచరాఘంబుల మేనుదూరిచననుద్యత్సింహనాదంబులన్ । చప్పరై పారగ నేసియార్చుచు నవిచ్ఛిన్నోరిబుగాబోరిరుః । న్మదదోషాటభటాళి

వానరచమూమధ్యంబుసంభార్వేతి॥ ఇట్లునిశాటులువిజృంభించిన॥ గీ॥ వార
లేసినక్రూరాస్త్రవర్గమెల్ల। ఘోరశైలంబులనునొడ్డుకొనుచుఁబ్రతి । ముష్టి
ఘాతంబులెల్లనుదైత్యమూకలెల్ల । బెండుపడజేసిరక్కసుల్భీమగరిమ॥ చ॥
మరియునుఘోటకంబులను మానకఘోటకపంక్తిచేత । దుత్తమురుగవైచి
కాల్బలముతోడుత కాల్బలపంక్తిబిట్టుగా। జరచిజయైషణంబుల ప్రచండప
రాక్రమమొప్పబోరిర। త్తరుచరవీరులాసురలదాకిదుపారమహీధరాత్మజా॥
వ॥ ఇట్లునిశాచరవనచర వ్యూహంబు లన్యోన్యజయాభిలాషులై యాయు
ధంబులెల్లభగ్నంబులయినను వీరులీవకనుల్లయుద్ధంబునకుందలపడి పోరందొ
డంగిరయ్యాహవంబువైమానికసిద్ధనిచయంబులకు విస్మయావహంబై మాం
సశోణితపంక సంకులధరాతలంబైయొప్పె నాసమయంబున నారాయణస్వ
రూపుండగురఘునాయకువిమలవీక్షణంబునది విజాంశసంభవులుగావున వా
నరసైన్యంబులెల్ల నమృతంబుద్రావెడుభంగి మహాసత్త్వసంపన్నులై విక్ర
మించిరియాతుధానులుజనకజాహరణపాశ బద్ధుండగురావణుచేతపరిపా
లితులుగావునదైన్యంబునొందివిగత సత్త్వులైవ్రగ్గందొణంగిరిటు నిముసమా
త్రంబునచతుర్థాంశంబగు రాక్షససైన్యంబెల్లనశియించె నాసమయంబున॥
చ॥ తనబలముక్కడంగుటయు తద్దయువానరసేనలుబ్బుటల్లు। గనుగొనిమేఘ
నాదుడురు కార్ముకమెక్కిడియాకసంబునన్ । తనకజుడిచ్చినట్టి వరదర్ప
ముచేతనదృశ్యదేహుడై । దనుమగజొచ్చివానరులతోయజపత్రవిశాలలో
చనా॥ వ॥ఇట్లుధారాధరమండలమధ్యవర్తియై బ్రహ్మాస్త్రప్రముఖదివ్యా
స్త్రంబులునిగుడించున ప్రతిహతప్రతాపంబునజరియించుమేఘనాదుంగనుం
గొనికొంతసైచియుంతయుం బోవకసైన్యంబులదైన్యంబునొందింపం దొడం
గెనాసమయంబున ॥ చ ॥ వినుతమహాస్త్రకోవిదుడువీరశిఖామణిరాఘవుం
డుత।ద్వనచరసైన్యముల్పడుట వాసిదలంగుటజూచితమ్మునిన్ । గనుగొనిల
క్ష్మణాయదియె కార్ముకమిప్పుడుదెమ్ముదానవుం । దునిమిమదీయసైన్య
ములుదోగినభీతినణంచిద్రోచెదన్॥ క ॥ అనియుర్విధమునబలికెడు । మను
జోత్తమువాక్యమపుడుమదిదెలసిభయం । బునవారిలంకిజొచ్చెను । దనూ
జాధముడదియుగాకతరమేనిలువన్॥ గీ ॥ అంతతనసైన్యమంతయునణగుటకు
ను। చింతనొందుచునారాజశేఖరుండు ।పవనసందనుగాంచి యోభద్రమూ
ర్తి। నీకతగునాదుకార్యంబునిర్వహింప॥ ఉ॥ కావునదుగ్ధసాగరముఖంబున
ద్రోణగిరీంద్రమందుసం । జీవికలుండుగాన కపిశేఖరతద్గిరిదెచ్చి వేగసం

జీవితులఁ జేయొనర్చు మన సేనలనెదగు కీర్తిఁ శాశ్వతం । బై వెలయుందివాకర
సుధాకరులుండెడునంతకాలముఁ॥ క॥ అని యిటు బలికిన వాయుజు । డనఘ భ
వత్కార్యమునకు నాదటగలదే। యని పాదములకు వందన । మొనరించి ఖగేం
ద్రుభంగి నురుతరజవియై॥ వ॥ విహాయసమార్గంబున కెగసి రెండవ పవమాను
చందంబున మహావేగియై యపారంబగు పారావారంబు దాటి నిఖిల మహీధర
ననంబులం గనుంగొనుచు మహోత్తుంగంబగు ద్రోణాచలంబు గనుంగొని
యౌషధుగానంగకున్న మహామహితుల్యంబగు తనదు వాలంబునం జుట్టి శిరం
బున నిడుకొని॥ గీ॥ మరలి యతివేగమున వచ్చి గిరిచరాళి । నెల్ల బ్రతికించి త
ద్భూధరేంద్రమపుడు । తొంటిచందంబునను వైచి తో నవచ్చె । వాయునంద
నుఁడటువంటివారు గలరె॥ గీ॥ అంత తొంటిభంగి నగచరానీకము । జెలగి గర్జ
నములు సేయ నవియు। విని దశాననుండు విస్మయస్వాంతుడై । యిట్టులనుచు బలి
కె బిట్టుదూలి॥ సీ॥ బలుశత్రువుడు నాకు బ్రాప్తమయ్యెను రాముడ దేవసమి
తుండగుచు నేడు। సతని ద్రుంపగ నెసడఖిల బాంధవులును ప్రియకాంతులగు
వారునయముతోడ । నిటుగాక నిలుచు నేడెవడు మచ్చాసనంబును దాటి
ప్రాణభీతిని దలంకి । వానికండలు గోసి వైతు పత్తులకంచు బలుక దానవులెల్ల
భయమునొంది । యితని చేత నువ్వృతి బొంద దేమి ఫలము । గలదటంచును
సంగర కౌతుకమున। ధరణి పడకంగ దుర్నిమిత్తములు గాంచి । సరకుగొనక తా
ను వెడలిరి చంద్రవదన॥

——* అతికాయప్రముఖులయుద్ధము. *——

వ॥ ఇవ్విధంబున నికుంభ దేవాంతక నరాంతక ప్రహస్త మహోదర మ
హాపార్శ్వాతికాయప్రముఖ దోషాచర వీరులు శతసహస్రసంఖ్యలు గల సై
న్యంబులు తమ్ము బలసి కొలువ ధరాధరసన్నిభంబులగు రథంబుల నెక్కి వివి
ధాయుధంబులను కరంబులం బట్టి ఘనాఘనాంతరాళంబుల దర సింహనాదంబు
లు సేయుచు ప్లవంగ సైన్యంబులం దలపడి ముసలండిభిండివాల పరశు పట్టిస ఖడ్గ
ప్రాసాది ముఖ్యసాధనంబులు పయింబరపిరంత వారును వికృతవియక విశా
లంబులగు సాలంబుల మనఖదంష్ట్రాయుద్ధంబులను బొడిచియు నడచియు నిముస
మాత్రంబున నిశాచర మండలంబంతయు జెండుపడం జేసిరందు॥ క॥ కొందరు
రాఘవుచేతను। కొందరు లక్ష్మణుని చేత కొందరు నలుచే । కొందరు భానజు
చేతను। గొందిరి దానవులు జముని సేకఁగఖిచ్చు॥ ఆసమయంబున॥ గీ॥ తనదు

బాంధవులని బుద్ధిదలపబోక । దనుమదోడగె విభీషణుండను మహోగ్ర
తరగదాహస్తుడగుచు నద్దనుజభటుల । సహహసద్భక్తియువ నిట్టులమరవలె
దె॥ వ॥ ఇవ్విధంబునతక్కినిశాటసైన్యంబులనెల్లను నాంజనేయాంగద ప్రము
ఖబలీముఖసత్తములునుక్కడంచిరిట్లు॥ వ॥ వనచరులెల్లనురాఘవు। ఘనబల
మునవెలసిరెలమిగావునలేకున్నను దేవతాళికైనను । బనితాయిటువంటిబల
లములవలసినగలదే॥ గీ॥ సర్వమయుడునయ్యు సర్వేశ్వరుడునయ్యు । ధాతయ
య్యుజనవిడంబనార్థఙ్ఞ। మమరనిట్లుసచ్చిదానందుడయ్యును । కదనమనుచు
మాయనాదనె తరుణి॥ వ॥ అనుచునవ్వలివృత్తాంతంబు భవానీసతింగనుంగొ
నియభవుండిట్లనియెనంతలంకానగరంబున రావణుండు॥ చ॥ కదనతలంబునం
దునతికాయముఖాత్మజమూసమూహము। ల్బదుగురునీల్గుటల్దెలిసిబల్వగురో
షచుశోకముకా మదిఁ । గుదులుకొనంగనేనచని గూల్చెదనంచటమేఘనాదు
తో। పదిలముపట్టణంబనుచు బల్కి మహోజ్జ్వలభూషణాంగుడై ॥ గీ ॥ సక
లశస్త్రాస్త్రకలితమౌస్యందనంబు । పటుజవంబుననెక్కి విస్ఫుటము లగుచు।
దశకిరీటంబులువెలుంగ దాశరథుల । నడతుననితత్పురిద్వార మపుడువెడలి॥
వ॥ ఇవ్విధంబునరథారూఢుండయి యిరువదెరంగులనిశాటభటులు జయజయ
ధ్వానంబులు సేయనిరువది కరంబులనుశరాసనంబులుధరియించి విహాయస
మార్గంబంతయుశరలాఘవంబున గాఢాంధకారంబుగావించుచు చనిచని
శాఖామృగసయిన్యంబునంజొచ్చి విజృంభించి యెదురులేనిపరాక్రమంబున॥ సీ॥
ఆశీవిషోగ్రతుల్యంబులౌశరముల త్తరుచరావళిమీద బరపిపరపి । తనతేరిక
డ్డమైజనుదెంచుసుగ్రీవపవనజాదులనెల్లబారదరమి । పటురయంబునరాగ ప్ల
వగసేనామధ్యము ననుండియవ్విభీషణుడు క్రోధ । రక్తాంతనేత్రుడై రాక్ష
సాధనువచ్చి తేయటంచును పండ్లుగిటుకొనుచు । బలుగదాదండమెత్తుకప్ర
ళయకాల। శూలిపోలికజను దేరజూచియద్ద । శాస్యుడిప్పాపకముఁజక్క
డతుననుచు। మయుడొసంగినశక్తిసమంత్రకముగ॥ గీ॥ దిగిచియేసెనదియుదీ
ప్తానలాభమై। భీరమగుచునవ్విభీషణునిని । జంపనేగుదేవశరణాగతత్రా
ణ। పరుడులక్ష్మణుండుపరగనదియు॥ వ ॥ గనుంగొనియాతనికిభయంబొసం
గితిమింకపరసాధనంబువధియింపంజూచుచునికిసద్ధర్ములకుకర్జంబుగాదు
గావునదీనిందప్పించెదననుచుశరాసనంబు కేలనందికొనిరయంబున॥ గీ॥ జనివి
భీషణుముందరశైలమొక్క । యనగనిలిచెనులక్ష్మణుండంతనద్దియు। శక్తి
యణగకపటుతరశక్తితోడ । దాకెసౌలక్ష్మణునియురస్థలముచెలియ॥ తాకి

యు॥ మాయచేతభూమిమండలంబునబుట్టి। శత్రులకునుమూలశక్తియతడు।
శ్రీనివాసుమొదటశేషాంశయటువంటి । మహితునేమిసేయుమయ్యెశక్తి॥
వ॥ అయినను జగద్విడంబనంబుగ జరియించుమహానుభావుండుగావున మను
ష్యభావంబు నంగీకరించినిశ్చేష్టితుండైధరాతలంబునంబడియె నంతదశాన
నుండునురదంబుడిగ్గనురికి యతిరయంబునంబరతెంచికైలాసకుధరోత్తార
ణంబులగు తనవింశతిబాహువులనమ్మహామహుదేహంబు నొక్కింతయైనను
గదల్పనోపకవెల్లనయినమొగంబునదిక్కులు నిరీక్షించుచునుండెనిట్లుగాదేని॥
క॥ పరమేశ్వరులోకాశ్రయు।వరదుజగత్స్రష్టవిష్ణు జగదీశువిదా । ట్పురు
షుసుమిత్రాసుతుభా।సురదేహంబెత్తరక్కసునకుదరంబే॥ వ॥ అంతతద్వి
ధంబంతయునెరింగిదూరంబుననుండిపవమాననందనుండురోషదందహ్యమా
నమానసుండైయతిరయంబునంబరతెంచివజ్రాయుధోపమానంబగు తనదుబ
లుపిడికిటంబొడిచెనావేటునకురావణుండురుధిరంబుగ్రక్కుచు గిరగిరందిరిగి
చేష్టలుదక్కజదికిలంబడి మెల్లనరదంబుజేరెనంత॥ క॥మనుజానిక్రియదనజాని
శ । క్తినిధరపడియున్నమహాతుధీరుసుమిత్రా ।తనయునిమారుతతనయుడు।
గొనిచనివెనుకరయుగముల గొనిచనుసరియై॥ ఆసమయంబున॥ గీ॥తనకున
తేనికిగలుగు మిత్రత్వమునను।నతనిభక్తికి గురుతరుండయ్యెనట్టి । వెడల
ఘుత్వమునొందె రామానుజుండు । తరుణిపుణ్యులుభక్తవత్సలులుగారె॥
గీ॥అంతనాశక్తినారాయణాంశజుండు । పుణ్యతముడీతడనిశంబుపొగడదగి
న। వాడటంచునుసౌమిత్రివదిలిచనియె । పజ్జీకంధరురథముపయికటురయ
మున॥ అంతరావణాసురుండురుపణించినకోపంబున॥

—* రావణాసురుడుశ్రీరామునెదుర్కొనుట. *—

క॥ కాండాసనధరుడైబ్రహ్మాండంబులుతల్లడిల్లవార్చుచునమ్మా । ర్తాం
డకులాగ్రణిపయివర।పాండురహయకలితరథముబరపెమ్మగాతీ॥ వ॥ఇట్లుత
నపైకిబరతెంచు దశాననుగనుంగొనిరాఘవుండునుమహాబల సంపన్నుండగు
వాయునందనస్కంధారోహణంబు చేసిబలువింటవారియెక్కించిగుణంబు
మెరయించుచునన్నిశాచరుండగ్గరిమేఘగంభీరభాషణంబులనిట్లనియె॥ చ॥ ద
నుజసమస్తభూతసమదర్శనునాయెడతప్పొనర్చితి। వనిశముబోవనేతునె
నిరాగులపాలికిబుత్తుగాకస। య్యనిలుమంచుబల్కత్రిదశారియుకోపసమ
గ్రుడైవహిం । చినపవమాననందనునిశీర్షముఘోరశిలీముఖావళిన్ ॥గీ॥ జె

గమపరభక్తధారలుబిట్టుగరియ। నేయదొడగెనుయయ్యాంజనేయుడపుడు।
తనశరీరంబుమాతాండుననుకరింప। కణగియార్వంగదొడగె రాక్షసులుగ
లగ॥వ॥ఇట్లురుధిరధారాసంసిక్తశరీరుండయ్యునుచలియింపకనిలుచుపవమా
నవందను శౌర్యసౌశీల్యంబులకువిస్మయంబునొంది రావణుండింత యొవరిం
చెదువాడేయనుచతద్రదాభిముఖుండై ॥ సీ ॥ కోపంబుననుభుజా టోపం
బుదిలకింపజయశీలమగువిపటశరముదిగిచి । యొకబాణమునసూతునొకటత
చ్ఛత్రంబు డొకటకోదండంబు నొకటరధము । నొకటకేతువుమరియునొ
క్కటశస్త్రాస్త్రసమితియొక్కటరథాశ్వములనిట్లు। భంగంబులైభూమిభా
గమందునగూలనేసియారాజలోకేశ్వరుండు । మరియుతద్వక్షమతిఘోరశ
రపరంప । రములునొవ్వంగనేయబెగ్గిలుచుకింత। చేతులెల్లనుసూతగాజేసి
విండ్లు।విడచిమూర్ఛిల్లెదోషాటవిభుడు జెలియ॥ ఆసమయంబున ॥ గీ ॥ ధ
ర్మమార్గముననుదనరుపుణ్యుడుగాన।చంపకనుతదివ్యశాతకుంభ। పద్మరా
గరత్నభాస్వత్కిరీటాళి । తుమురులగుచుధరణిదొరలనడచె॥ ఇట్లువిగతవి
క్రముంచేసియంతకరుణించి మారుతింగనుంగొని॥గీ॥ పవనతనయపీనుబవరం
బుననుడస్సె।సొరగెగానలంకజొరగనిమ్ము। సేదదేరునింకనాదుకాముకశ
క్తిగాంచుమెల్లిగల్గుకలహముననను॥ వ॥ పలికెనంతదశాననుండునుకనువిచ్చి
తనకైనయవమానంబునకుంగుందుచువిగతదర్పుండై బ్రతుకుగంటినింకనితో
నిముందరనిలువంబోలదనుచుసారథ్యంబగు నరదంబుతోలుకొనుచు లంకాభి
ముఖుండైచనియెనంత రాఘవుండును॥క॥ఘనచరమూర్ఛారతుడై । దనరె
డుతనదైవముద్ధుతమ్మునిగనిహా। యనుజాననువిడనాడుచు । జనియెదవేతు
చ్ఛుడగునిశాచరుశక్తిన్॥ అనిమరియుచింతాభరంబున॥ ఉ॥ తమ్ముడయివ్వి
దేశమునదానవు చేతనునిట్టిదుర్దశల్ । గ్రమ్మెడునంచు వ్రాసెనొకొకట్టక
డైనవిధాతయింకమీ।యమ్మదియ్యసూనుడుగుణాఢ్యుడు లక్ష్మణుడేడట
న్ననేనెంమెయిబొందుదుంజయనదృష్టవిహీనులకేలగల్గెడున్॥ ఉ॥ఆలినిగోలు
పోయిసుగుణాకరుతంమునిబాలియింకనా ।కేలనొకండనైబ్రతుకుటీశ్వరహా
యనిధారుణిస్థలిన్ । వ్రాలెసుషేణుడంతరఘువల్లభధాతువు మేయిబ్రా
ణముల్।తాలిమితోడజేకురుముదంబగుమీకిటచింతయేటికిన్ ॥ గీ ॥ అనుచు
సేదదేర్చియవరతొల్లిటియుపా। యంబ బల్కెనమ్మహామహుండు ।పవనత
నయుగాంచిభవ్యసికయచెల్లు।గాకనోరులుదలపగలరెవదిసి॥ క ॥ కావున
ననురక్షింపుము। పావనిమనుమనబలంబుబ్రతికింపవేసి । వావిధమునననిష

లుకగ। దేవరసత్కృపయటంచు దృఢతరమతినై ॥ గీ ॥ తత్పదాంభోజము
లకు వందనమొనర్చి। గగనపథవర్తియగుచు వేగమున జలధి । దాటిపనుచుం
డెవంత నేతద్విధంబు। వినిదశాస్యుండు చింతించె పిమ్మనప్పుడు ॥ వ ॥ అస్త
శానసమయంబున సత్పథగామియగు కాలనేమిగృహంబునకుం జనవారిర్ఘ్య
పాద్యాదివిధులం బూజించి ముకుళితకరకమలుండై దేవా యేనొనరింపం. ఎల
యు కార్యంబెయ్యది యానతియ్యుండనిన నతిసంక్షుభితుండై రావణుండిట్లని
యె॥ గీ॥ కాలవశతచేత కష్టమొకటియును నాకు। ప్రాప్తమయ్యె నేటి బవసమున
ను। మయసిశక్తిచేత మహాలక్ష్మణుడు గూల। నతని బ్రతుకనేయనిలసుతుడు॥
దివ్యౌషధంబులు దేరద్రోణాచలాభిముఖుండై। క ॥ జనుమన్నవాడు గావు
న । ననుబ్రోచెదవేని వానిననుమనతమువై । జనకుండజేయుమాయల। ముని
రూపముబన్ని మైనముదమునసేవ్రుశ్॥

—* కాలనేమి రావణునకు హితోక్తులు చెప్పుట. *—

వ॥ అని యిట్లు పలుకు దశాననువాక్యంబులకు కాలనేమి యిట్లనియె॥ సీ॥
వినునిశాచరనాథ ఘనతత్త్వకలితంబు మద్వాక్యమొకటి నెమ్మది వహింపు।
ప్రాణభీతిని నీకు బలుక నేక్రియ నన్ను మృగరూపమునను మారీచుడెట్టు। లావొ
నో మును నాకు నిర్విధంబున నేను కలిగ నిశ్చయమింకకణగి పుత్ర । మిత్రా
దుల్లను జంపి శాత్రవుల్పైల రేగ బ్రతికియుండిననేమి ఫలము నీకు। దనరు భోగం
బుల్లను జడాత్మకములైన । దేహమును గాన రఘునాథు దేవి నొసగి । సకల
రాజ్యంబును విభీషణునకిచ్చి । బుద్ధితో మతనడవి కరుగుము యిపుడు॥ వ॥ ఇ
వ్విధంబున కలితవిజ్ఞానుండవై యతిరమ్యంబును మునిగణాశ్రయంబును నగువ
నంబునకరిగి యరుణోదయావసరంబున విమలసలిలంబుల కృతస్నానుండవై
సంధ్యాదిక్రియలు నిర్వర్తించి యొక్కయేకాంతప్రదేశమునందు సుఖాసన
పరిగ్రహుండవై బహిర్విషయంబులవలన సాంగత్యంబు దిగనాడి తత్ప్రవృత్తు
లగునక్షగణంబులనెల్ల మెల్లమెల్లన ప్రత్యాహారంబు గావించి ప్రకృతివల
నభిన్నుండగు నాత్మను విచారింపవలయు మరియు దేహబుద్ధీంద్రియాదులవలన
నాబ్రహ్మస్తంబపర్యంతంబును చరాచరాత్మకంబై గనుపించు జగంబంతయు
ప్రకృతియనియు మాయయనియు గీర్తితంబగునదియు జగద్వ్యాప్తంబువలనన
గు సర్గస్థితివినాశంబులకు లోహితశ్వేతకృష్ణాదిరూపంబుల ప్రజల సృజించు
చుండునది [illegible] కామక్రోధాదిపరిగ్రహయు [illegible] గుణంబులవలననె [illegible]

రుండగునాత్మనుభ్రమనొందించుచుండునిదియకాదుకర్తృత్వభోక్తృత్వా
దిస్వగుణంబులెల్లనునీశ్వరుండగునాత్మయందు నారోపించివివశత్వంబు నొం
దించియాద్వైతుంగలసి క్రీడించుచుండునాత్మయునతిశుద్ధుండయ్యునుతద్గుణసాం
గత్యంబువలనమోహితుండైతనదుయాత్మనుమరచిబహిః పదార్థంబులెల్ల
నుగనుంగొనుచుండుమరియునేసమయంబుననైనను విజ్ఞానవంతుండగు సద్గు
రువువలనసలక్షణంబుగా గనుపదేశంబునొందినివృత్తబహిర్దృష్టయై స్వకీ
య్యంబగునాత్మను స్ఫుటంబుగగనుంగొనునాసమయంబునయే దేహప్రాకృ
తగుణంబులవలనవిడువంబడిజీవన్ముక్తుండగుసంశయంబులేదుగావుననని శాచ
రవల్లభానీవునునియతేంద్రియుండవైప్రకృతివికారంబులవలన భిన్నుండగునా
త్మనెఱుంగునీశ్వరునారాధింపుమెట్లనిన॥ సీ॥ శ్రీమించునాత్మియయ్యాప్పద్మక
ర్ణికాగ్రమునందుకనకపీఠమునవివిధ । రత్నప్రభాభాసురంబైనమృదుతలం
బునజానకీయుక్తువనజనేత్రు । మాణిక్యకుండలు మాతాడకులవర్యునజు
మహాబాహువీరాసనాఢ్యు । విద్యున్నిభాంబరువిజ్ఞానముద్రాభి శోభితునతి
శాంతుసుందరాంగు। నమరవినుతాంఘ్రియుగళు కళ్యాణచరితు । కలిత
కోదండనమితభాస్కరభాఘు । సకలహృస్థితుశ్రీరామచంద్రవిష్ణు । భజన
మొనరింపగలుగుతత్పదవినీకు॥ వ॥ఇవ్విధంబున పరమభక్తియుక్తుండవై యితే
రచింతలుమానియామ్మహానుభావువిమల చారిత్రంబులననుదినంబును వినుచు
తచ్చేవాపరతంత్రుండవై యుంటివేని తూలానలవ్యాయంబుననేకజన్మార్జి
తంబులగుమహాపాతకంబులైననుతత్క్షణంబయి నశియించు నిదినిజంబుమరి
యును॥ ఉ॥ భజనమొనర్పుభక్తజనభావితుపద్మపలాశనేత్రుభూ। భుజకులర
త్నముక్కనకభూషణ భూషితుసేవ్యమానసూ । ర్యజహనుమద్విభీషణసీ
జానుజుఘూరిశరాసురాఘవున్ । సుజనులభంగిబొమ్ముమదిజాడకుమింకో
కటింకరావణా॥ వ॥ఇది కాలనేమివచనంబనితదనంతరకథనంబు తుషారాచ
లనందనితోడ మహాదేవుండిట్లనియె నిట్లనామయుండునుపురాణ పురుషుం
డునుపరిపూర్ణుండునునొక్కరుండునువగు రఘునాయకుచరణ కమలంబులా
శ్రయింపుమనుచు నమృతతుల్యంబులుగాగ కాలనేమిపలుకు వాక్యంబులకు
నాజ్యసంయుక్తంబగు హుతాశను చందంబున సాగ్రహుండై కరవాలంబు
చేతనంకించి యోరిదుర్మదా మచ్ఛాసనపరాఙ్ముఖుండవగు నిన్నునిప్పుడ బరి
మార్చెదననుచుమీరంబుడిగ్గనురికినకాలనేమియు భయసంత్రస్తుండై దేవాభ
వచ్ఛాసనంబుకొలందియ మొనరించెదననుచు నిజాలయంబువెలువడె॥ చ॥సీ

నీహిమాచలముఖాంధనపుష్పఫలలతాఢ్యానుపమంబగు తపోవనమొనర్చి। శి
ష్యగణముతోడ జెలగి తన్మార్గావరోధియై యుండె మారుతియునంత। జను
దెంచి విస్మయంబున యేను మునుగనుంగొనన ట్టివనముగన్నుపియుతంబు। మా
ర్గంబు దప్పెనో మతిభ్రమించెనో యైనసిమ్మునీంద్రునిచేత నెరిగి జలము । గ్రోలి
చనువాడ నాద్రోణశైలమునకు। ననుచు ఖర్జూర కదళి కాపనసస్సాల । మహీజ
రణీరుహోపేతముగ వెలుంగు । నవ్వనంబటు జొచ్చి వాతాత్మజుండు॥ వ॥
ఇవ్విధంబున సకలమృగపక్షిగణవైరభావనిర్జితంబై యోజన విస్తీర్ణంబు
గనొప్పు నవ్వనంబు జొచ్చి యచ్చట నింద్రయోగంబు నాశ్రయించి శివపూజాత
త్పరుండగు కాలనేమియను మహాసురుం గనుంగొని మునీశ్వరుండను తలంపున॥

—* మునిరూపము దాల్చిన కాలనేమిని హనుమంతుడు జూచుట. *—

గీ॥ వందనమొనర్చి యోభగవత్స్వరూప । యేను హనుమంతుడను రాఘ
వేంద్రు దూత। నమ్మహామహుడను పదుగ్ధాంబురాశి । కరిగి ద్రోణాద్రి దో
తెంచు నాసతోడ॥ జనుదెంచితి నిప్పుడు॥ ఉ॥ ఆకలిబాధ సేయును గుణాకర
యొక్క జలప్రదేశముల్ । నాకెరుగింపు తృప్తిగ వనంబును గ్రోలియు దేవ్చభో
ద్యన్నం। చాకవివర్యుడిట్లనవ నాటమదీయకమండలోదకం । శ్రీకరఫలీఫలోదు
లును నింపుగ గ్రోలి విసింపు మిచ్చటన్॥ ఏనును॥ క॥ ఎరుగుదు జరిగిన యవి మరి। జ
రిగెడునవి నాదుతపముసామర్థ్యమునన్ । తరుచరలక్ష్మణులటలే। చిరిరాఘ
వువిమలదృష్టిచేత ననుఖులై॥ క॥ అనిపలికిన మారుతియపు । డనియెన్ముని
నాథతృష్ణయతిశయమటుగా। వునునొక్క కొలను జూపుము । చనవలయూన
టున్నవాడ సమ్మతితోడన్॥ వ॥ మాయావికల్పితుండగు తనశిష్యుం గనుంగొని
బాలకా యివ్వానరునకు గాధసలిలంబగు నొక్క కాసారంబు గనుపింపుమ
నుచు పావనిం గనుంగొని॥ గీ॥ కనులు మూసి జలముకడు పునిండగ గ్రోలిరమ్ము
మఖిలయాధమ్ములెల్ల । గానుపించునట్లు కడు వేడ్కనొకమంత్ర । మిత్తు
నినకపికులేశ్వరుండ॥ వ॥ వెడలి తన్మాయాశిష్యుండు గనుపరచిన కాసార
ప్రాంత్యంబునకు॥ క॥ చనముసు ముని పలికిన తెర। గునగనుగవ మూసి జలము
గ్రోలగనతనిన్ । గనుగొని పటురోషంబున। ఘనదుర్భర మకర మొకటి గ్రసి
యించెనప్డు॥ ఇట్లు గ్రసియించిన॥ ఉ॥ మారుతపుత్రుడమ్మకరి మర్మములెల్ల
నుజించి మేనువిస్తారమొనర్చి కంఠమెడదన్నగనూపిరియాడకన్ దదా । కార
ముభాసి యొక్కసురకన్నియ యైపవమానపుత్రుని: స్సారచరిత్రసిద్ధగుప్తిసాన

మునన్ మునినాథుశాపమున్॥ గీ॥ దాసితోఁటిరూపు బడయంగఁ గంటినా। పే
రు ధాన్యమాలి ధీరవర్య। నీదుస్పర్శనమున నిర్ధూతపాపనై । జనెదనిప్పు
డు బ్రహ్మసదనమునకు ॥ వ ॥ దేవా యియ్యాశ్రమంబున న్నవాఁడు రావణ
ప్రేరితుండగు కాలనేమి యను నిశాచరుండు నీకు విఘ్నంబు సేయం జనుదెంచి
మునిరూపధరుండై యుండెఁ గావున శీఘ్రంబ యువానిం జక్కాడి క్షీర సాగరం
బునకుం జనుమనుచు తిరోహితయయ్యెనంత పవమాననందనుండును॥ గీ॥ మరలి
దొంటి యాశ్రమమునకే తెంచిన । కాలనేమి యతని గాంచి పలికె । గొనుము
మంత్రమిపుడు గురుదక్షిణయొసంగు । మనిన తలయ యేటి కాలసంబు ॥ వ ॥ అ
నిపలికిన మారుతాత్మజుండును బలువిడెం బరతెంచి మహాహితుల్యంబగు భుజా
దండంబు సాచి॥ క ॥ గొనుమిదె గురుదక్షిణయో । దనుజాధమ యనుచు నైగ
సి తద్వక్షము ము । ష్టిని బొడువ వాఁడు జగ్గిలి । మునిరూపము వదలి ఘోరముగ
రక్కసుఁడై॥ ఉ॥ మాయలు బన్ని పైనడువ మారుతి యున్ బల మెక్కనమ్మహా।
మాయ పదూతగా నక్షణమాత్రముచేతనె వానిమాయలున్। మాయగఁజే
సి చంపి గిరిమంబుగ ద్రోణమహాద్రికేగెనా । గాయుతసత్త్వుఁడై వడివిహా
యసవీథి హిమాద్రినందనా॥ వ॥ ఇవ్విధంబున పవమాననందనుండు నిఖిలకానన
ధరాధరంబులు గనుంగొనుచు చని చని ద్రోణాచలంబు గాంచి యందుజులు
వాందు దివ్యౌషధంబులెల్లను నదృశ్యంబులైన నతికోపంబున నమ్మహాచలంబు
వాలంబునం జుట్టి శిరంబునందిడుకొని మహావేగియై రఘునాయకుసమీపంబున
కుం జనుదెంచి నమస్కరించి యిట్లనియె॥ ఉ॥ ద్రోణధరాధరంబిదియ తోడు
కవచ్చితి రాఘవేంద్ర క । ల్యాణము గల్గు కార్యము విలంబము సేయకు డింక
న్నని తీక్ష్ణ పరాక్రముండు రఘుశేఖరుఁడవ్విధి జేయ బంప । సప్రాణుఁడు నిద్ర
మేల్కనిన భంగిని లక్ష్మణుఁ డాక్షణంబునన్॥ గి ॥ లేచి ధనువందియో రజనీచరా
ధ । మాద శానన నిలుపోకు మదమణంతు । నిదియ యని పల్కు లక్ష్మణు ముద
ముతోడ । గాంచి రఘునాయకుడు కౌగలించి యపుడు ॥ శిరంబు మూర్కొని
వాయునందనునకిట్లనియె ॥ చ ॥ అనిలజ నీదు దార్ఢ్యమున నామయవర్జితు
ప్రాణయుక్తు । లక్ష్మణుఁ బొడఁగాంచఁ గంటి మదిగ్ధ్వాన మా రఘువంశ మెల్లనీ।
ఘనభుజశక్తి మై బ్రతికెఁ గావున నీ ఋణమింక దీపఁ నే । ర్తునె వవామెంచితి
వుమము బ్రోచితివంచు యశంబు భూస్థలిన్ ॥గీ॥ అనుచు పలికె నంత నఖిల శైల
చరాళి । గంధమారి తుంటికం బెబగుల । బలముతోడ వృక్షపర్వతపాషా
ణ । హస్తులగుచు నిలిచిరని కిమరలి ॥వ॥ ఇట్లు విభీషణాలోచనంబున నఖిల వా

నరసైన్యంబును సమరోన్ముఖంబై యుండె నంతనక్కడ రావణాసురుండును॥

—*రావణాసురుడు కుంభకర్ణునకు నిద్రలేపనాలోచించుట.*—

క॥ హరిచేమదగజమును ఖగ । వరుచే భుజగంబుమాడ్కి—వడి రాఘవుచే । భూరసాయకాళిచే జ । ర్ఝరితాంగుండగుచు జనినిశాచరపతులక్ । వ॥ తగు వారల రావించి సభాభవనంబునం గూర్చుండి చింతాక్రాంతుండై యిట్లనియె॥ సీ॥ వినుడి దానవులార మనుజుచే మృతిగల్గునని పల్కె—మునసిద్ధాసనుండు నాడు వంశంబున సనాతనుండును పరమాత్మయునగు విష్ణుడవతరించి । దునియము నిన్నా నెనట్లయనరణ్యుడనువాడు చనియె నంతటు దివంబునకు వారి । వాక్యంబు కతన తద్వాను దేవుడమేయుడాదినారాయణుండర్క—వంశ । మునను శ్రీరాఘవాఖ్యచే జననమంది । వచ్చె నను ద్రుంప కష్టంబు వచ్చె నాకు ।కుంభకర్ణుండు నిద్ర మేల్కనడు దీని । కేమి సేయుదునింక మీ చేది తెరువు॥ వ॥ అయినను ముందరి కార్యంబు విచారింపవలయు గావున॥ గీ॥ మీరలని వేగ మేలుకొల్పుడట్లు న్న । జనియనేకదనుజసముదయములు । బొబ్బలిడగ గొంత ప్రొద్దు లేవక లేచి నీళ్లి మాంసములను నైది భుజించి॥ వ॥ తన్ను మేల్కొల్పిన కార్యంబు సేసి నిద్రానుండింత బేలయగునేయనుచు దలంచుచు సభాభవనంబునకరిగి జనం బెంచిపుచట సింహాసనస్థుండగు తనయన్నం గనుంగొని నమస్కరించి తగిన పీఠంబునం గూర్చుండె నాసమయంబున పంక్తికంధరుండిట్లనియె॥ చ॥ కనుగొను కుంభకర్ణ మృతికాలము నాకు తటస్థమయ్యెనె । ట్లనిన ప్లవంగసైన్యములు నాదుకవార్నిధి దానేడుబై । కొనియ రఘూత్తముండతని ఘోరశరాళి నేక రక్కసుల్ । మనిగిరి వాని మార్కొను సమర్థులు లేరు జగత్రయంబునక్॥ ఇదియ కాదు విచారించిన॥ గీ॥ మేటిదనుజవరులు గిటణంగిరిమున । సైన్యమున నువాది సయిన్యమునను । వెదకనొక్క ప్లవగవీరుడైన జావ । డహహ దైవ బలమునగు నెదలప॥ వ॥ ఇట్లు గావున మదర్థంబై దాశరధుల సయిన్యంబులందలపడి భుజపాండిత్యము నెరపు ముకీర్తి వడయుమనిన కుంభకర్ణుండిందరికి పెలియునట్లు గంభీరంబుగ నిట్లనియె॥ క॥ నారాయణుడా రఘుకుల । వీరాగ్రణి యోగమాయ పృథ్వీసుతయ । వ్వీరుడు ధరణీభారము । దీరుప జనియించెనననె తెలియగనితోక్॥ మరియును॥ క॥ దనుజేంద్ర తొల్లి యాలో । చన చేసెడు సమయమునను సయిపదు రఘురా । మునితోడ వైరమని చెప్పనె సీపిటు వినక చేటుపాటు దెలియకక్॥ గీ॥ తెచ్చుకొంటివి వైరంబు దీర్పవగదు। ...దియు కాదొకప్పట్లా

తమేనువింటి। మునువిశాలపురంబునందునను మేను।నిలువనడు రేయియందు
మానికులవరుఁడు॥ వ॥ నారదుండరుగుదెంచి మేనుసునమస్కరించిమహాత్మా
యెటబో యెదరనిననమ్మునీంద్రుండిట్లనియె॥క॥విను దేవతలరహస్యం। బునబు
ట్టినమాటమీమభుజబలమునపీ। డనజెందిహరికిమొరయిడ। వనజాక్షుండుమి
మ్ముదునుమవసుధాస్థలిపై॥ క॥ జనియించెదననియభయం। బనిమిషులకొ
సంగెసత్యమాతనిపలుకెం। దును గానసేమదశరథ। తనయుండై రాముడ
నగధరణిజనించెన్॥క॥అనిపలికితిరోహితుడ। య్యెను నారదమౌని మేనున
